ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 63 పేజీలు : 10+4 వెల : 6.50

హైకోర్టు తొలి సిజె జస్టిస్ రాధాకృష్ణన్ కన్నుమూత 3లో
ఫిన్లాండ్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన 5లో

# ఇడి దూకుడు

## లీకేజి స్కాంలో సిట్ అరెస్టు చేసిన నిందితులను కస్టడీలోకి తీసుకునే చాన్స్

## షమీం వ్యవహారంపై ఆరా



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్‌స్కాంపై ఇక కేంద్రదర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణ మొదలుకానుందని సమాచారం. ఈ కేసులో మనీలాండరింగ్‌కోణం ఉందని వార్తలు రావడం, ఇదే అంశమై పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేయడం తెలిసిందే. వీటన్నింటి నేపథ్యంలో ఈడీ అధికారులు ఈసిఐఆర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టు) నమోదు చేసినట్లుగా తెలిసింది. దీ ని ఆధారంగా ఈడీ అధికారులు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై విచారణ జరపనున్నారని సమాచారం. గత నెల 12వ తేదీన వెలుగుచూసిన ఈ స్కాంలో మొదట ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం మాత్రమే వెలుగు చూడగా ఆ తరువాత గ్రూప్ వన్ ప్రిలిమ్స్ కూడా లీకైనట్లు తేలింది. దీని తరువాత మరో 13 పరీక్షల ప్రశ్నా పత్రాలు వెలుగు చూసినట్లు వెల్లడయ్యింది. ఈ స్కాంకు సంబంధించి టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్, బోర్డు సభ్యుడు లింగారెడ్డి పిఎ రమేష్‌తో పాటు సెక్షన్ ఆఫీసర్ షమీం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మాజీ ఉద్యోగి సురేష్‌లతో పాటు బయటి వ్యక్తులు మరో తొమ్మిది మందిని అరెస్టు చేశారు. ఈ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నా పత్రం లీకేజిలో ఎలాంటి డబ్బులు చేతులు మారలేదని సిట్ అధికారులు తేల్చగా ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజిలో 40 లక్షల రూపాయల వరకు చేతులు మారాయని తేల్చారు. ఇందులో అధికారికంగా వెలుగు చూసింది 20 లక్షల రూపాయలుగా తేలింది. ఇందులో ప్రవీణ్ పది లక్షల రూపాయలు తీసుకోగా మిగతా డబ్బులను రేణుక ఆమె భర్త డాక్యా నాయక్‌లు తీసుకున్నట్లు తేలింది. దీంతో పాటు ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించిన ≫2

## చైర్మన్‌ను ప్రశ్నించిన సిట్

### ఆ కంప్యూటర్లను ఇతరులు ఎలా ఆపరేట్ చేశారంటూ ప్రశ్నల వర్షం

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో సిట్ అధికారుల విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు నేరగాళ్ల అరెస్టు వారి వాంగ్మూలం తీసుకున్న సిట్ అధికారులు ≫2

## 15న కోర్టుకు సిట్ నివేదిక

### నేటి నుంచి ముగ్గురు నిందితుల విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మూడవ దఫాగా అరెస్టయిన ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను మూడు రోజుల పాటు సిట్ కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. వీరిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న సిట్ అదికారులు కోరడం తెలిసిందే. దీనిపై శనివారం నాడు వాదనలు ముగియడం విదితమే. దీనిపై నాంపల్లి కోర్టు సిట్ అధికారులు కోరినట్లుగా వారంరోజులు కాకుండా మూడు రోజులు మాత్రమే కస్టడీకి ఇచ్చింది. మంగళవారం నుంచి గురువారం వరకు వీరిని కస్టడీలోకి తీసుకునేందుకు కోర్టు అనుమతించింది. ప్రస్తుతం ఈ ముగ్గురు చంచల్‌గూడ జైల్లో వున్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం వ్యవహారంలో వీరి పాత్ర వెలుగు చూడగా ఆ లస్యంగా వీరిని అరెస్టు చేశారు. వీరిని కస్టడీలోకి తీసుకోవడంతో ఈ స్కాంలో అరెస్టయిన ≫2



## పరువునష్టం కేసు:

# రాహుల్‌కు బెయిలు

### జైలుశిక్ష తీర్పుపై 13న విచారణ

**సూరత్, ఏప్రిల్ 3:** క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బెయిల్ లభించింది. సోమవారం గుజరాత్‌లోని సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు ఈ నెల 13వరకూ బెయిల్ మంజూరు చేసింది. అయితే, కిందికోర్టు తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టే విధించాలని రాహుల్ చేసిన అభ్యర్థనపై ఇప్పుడే తీర్పు చెప్పలేమని తెలిపింది. దానిపై ఏప్రిల్ 13న విచారిస్తామని పేర్కొంది. తనకు బెయిల్ మంజూరైన నేపథ్యంలో రాహుల్ ట్వీట్ చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని ≫2

## లైంగిక వేధింపుల కేసు:

## కళాక్షేత్ర ఫౌండేషన్ ప్రొఫెసర్ అరెస్టు

**చెన్నై, ఏప్రిల్ 3:** లైంగిక వేధింపుల కేసులో కళాక్షేత్ర ఫౌండేషన్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హరిపద్మన్‌ను చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు హరిపద్మన్ కళాక్షేత్ర ఫౌండేషన్‌కు చెందిన రుక్మిణిదేవి కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. 2015 నుంచి 2019 వరకు కళాశాల లో విద్యార్థినియైన ఓ మహిళ(పూర్వ విద్యార్థిని) ఫిర్యాదు మేరకు ఆయణ్ని అరెస్ట్ చేశారు. మరో ముగ్గురిపైనా ఇతర విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. మొత్తం నలుగురిని ఉద్యోగాలనుంచి తొలగించాలన్న డిమాండ్‌తో కొన్ని రోజులుగా విద్యార్థినులు ఆందోళన చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌తోపాటు మహిళా కమిషన్‌కు లేఖలు రాశారు. నలుగురు నిందితులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, అసభ్య పదజాలంతో దూషిస్తున్నారి విద్యార్థినులు ఆరోపిస్తున్నారు.

మూడున్నర దశాబ్దాలనాటి ఊచకోత కేసు కొట్టివేత 5లో



హైదరాబాద్‌లో సోమవారం ఎస్ఎస్‌సి బోర్డు వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినాయకులు

# టెన్త్ పేపరూ బయటకే!

### ప్రశ్నపత్రం లీక్‌పై విభిన్న ప్రకటనలు.. పోలీసు కేసు నమోదు

### పరీక్ష ప్రారంభం తర్వాత పేపరు బయటికొచ్చిందంటున్న అధికారులు

### నలుగురిపై సస్పెన్షన్ వేటు.. యథావిధిగా పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ.. సంగారెడ్డి జిల్లాల్లో ప్రశ్నాపత్రం బయటికొచ్చింది. ఈ ఘటనపై విచారణ జరిపిన సంగారెడ్డి జిల్లాకలెక్టర్ నలుగురిపై సస్పెన్షన్ వేటువేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన మినహా ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు అధికారులు ≫7

## 7 నిమిషాల్లోనే 'లీక్'

### సోషల్ మీడియాలో హల్‌చల్

### పాఠశాల ఉపాధ్యాయుడి నిర్వాకం

**తాండూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో 'పది' తీవ్ర కలకలంరేపింది. సోమవారంప్రారంభమైన పదవ తరగతి పరీక్షలో మొదటి రోజు నిర్వహించిన తెలుగు ప్రశ్నాపత్రం ≫7



'లీక్' టీచర్ బందెప్ప

## కూల్‌రూఫ్ ఉంటేనే.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్

### తెలంగాణలో కొత్త నిబంధన.. ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్3:** వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం ఇళ్లు,వాణిజ్య భవనాలు, కార్యాలయాలపై తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన' తెలంగాణ కూల్ రూఫ్ విధానం 2023-28'ను మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కూల్‌రూఫ్ పాలసీ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే కార్యక్రమమన్నారు. విధానాలు రూపొందించటం,చట్టాలు చేయడం చాలా సులువని... కానీ వాటి అమలు కష్టమని అభిప్రాయపడ్డారు. ' కూల్ రూఫ్ వల్ల మీటర్‌కు రూ.300 మాత్రమే ఖర్చు అవుతుంది. కరెంట్ బిల్లులు తగ్గే అవకాశం ఉన్నందున పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుంది. కూల్‌రూఫ్ కోసం ముందుకొచ్చేవారికి శిక్షణ అందిస్తాం. కూల్‌రూఫ్ టాప్ ముందు.. తన ఇంటికే చేయించినట్లు మంత్రి వెల్లడించారు. రూఫ్‌తోపాటు గోడలకు కూడా పెయింట్ వేస్తే... ఇంకా చల్లగా ఉంటుందని అన్నారు. దీనిని తప్పనిసరి చేస్తున్నామని... కూల్‌రూఫ్ ఉంటేనే ఆక్యూపెన్సీ సర్టిఫికేట్ ఇస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటుగా మున్సిపాలిటీలలో దీన్ని అమలు చేయాలని తెలిపారు. భవన నిర్మాణదారులకు వీటిపై అవగాహన కల్పించాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తే 100 శాతం అమలవుతుందన్నారు. త్వరలో' మన నగరం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని తెలిపారు. దీనిలో భాగంగా భవన నిర్మాణ వ్యర్థాలను సేకరించి కూల్‌రూఫ్‌కు ఉపయోగిస్తామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 100 చ.కి.మీ. మేర,రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతంలో 300 చ.కి.మీ. విస్తీర్ణంలో కూల్‌రూఫ్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. ≫2



సోమవారం మీడియాతో మంత్రి కెటిఆర్



సోమవారం న్యూఢిల్లీలో సిబిఐ డైమండ్ జూబ్లి వేడుకల్లో ప్రధాని మోడీ


# న్యాయానికి సిబిఐ బ్రాండ్ అంబాసిడర్

### ఎంతటివారినైనా సరే! అవినీతిలో ఉపేక్షించవద్దు

### ఫోరెన్సిక్ సైన్స్‌ను బాగా ఉపయోగించుకోవాలి

### సిబిఐ డైమండ్ జూబ్లి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ న్యాయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అందుకే న్యాయం కోసం ప్రతిఒక్కరూ సిబిఐ విచారణ కావాలని డిమాండ్ చేస్తుంటారని వ్యాఖ్యానించారు. ఈ సంస్థ సామాన్య ప్రజకు నమ్మకాన్నిచ్చిందని చెప్పారు. సోమవారం ఢిల్లీలో సిబిఐ డైమండ్ జూబ్లీ వేడుకల ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.' ఏదైనా కేసు పరిష్కారం కాకపోతే, దానిని సిబిఐకి అప్పగించాలనే డిమాండ్ ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. సమర్థవంతమైన సంస్థలు లేకుండా అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడం సాధ్యం కాదు. అవినీతి అనేది ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థకు అతిపెద్ద అవరోధంగా మారింది. ఈ అవినీతి నుంచి భారత్‌ను విముక్తి చేయడం ఈ సంస్థ ముందున్న అతిపెద్ద బాధ్యత. 10యేళ్ల క్రితం అవినీతికి పాల్పడేందుకు పోటీ ఉండేది. ఆ సమయంలో పెద్ద పెద్ద కుంభకోణాలు జరిగాయి. అయితే వ్యవస్థలు వారికి అనుకూలంగా ఉండడంతో నిందితులు భయపడేవారు కాదు. మాప్రభుత్వం నల్లధనం, బినామీ ఆస్తులపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. దీంతోపాటు అవినీతికి దారితీసే పరిస్థితులపై పోరాడుతోంది. మీరు శక్తిమంతమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ విషయం నాకు తెలుసు. వారు ఏళ్ల తరబడి వ్యవస్థలో ఉన్నారు. ఇప్పటికీ వారు కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారు. కానీ మీరు మీ పనిపై మాత్రమే దృష్టిపెట్టండి. అవినీతిపరుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దు' అంటూ ప్రధాని అధికారులకు సూచించారు. దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం తమ సొంత అవసరాలకు వాడుకుంటోందని, ప్రభుత్వ విధానాలను విమర్శిస్తోన్న ప్రతిపక్ష నేతలపై ఈడీ, సిబిఐ, ఐటి సంస్థల నుంచి నోటీసులు వస్తున్నాయని విపక్ష నేతలంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విమర్శలపై మోడీనుంచి అంతేస్థాయిలో కౌంటర్ వచ్చిన సంగతి విదితమే. అవినీతికి వ్యతిరేకంగా గతంలో ఎవ్వరూ చేయనిరీతిలో తమ ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తుండడంతో విపక్షాలన్నీ ఏకతాటిపైకి వస్తున్నాయన్నారు. తప్పుడు అభియోగాలు తమను అడ్డుకోలేవన్నీ, అవినీతిపరులపై చర్యల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ శక్తి కూడా అవినీతిని అడ్డుకోలేదని దేశంలో ప్రస్తుతం అదే వ్యవస్థ నడుస్తోందని ప్రధాని పేర్కొన్నారు. సిబిఐ అధికారులు అవినీతిపై ఎలాంటి వెనుకంజవేయకుండా చర్యలుచేపట్టాలని దర్యాప్తులో కూకటివేళ్లతో అవినీతిని పెకలించాలని ఆయన కోరారు. ≫2



ఒక్కరోజులో 11 మంది మృతి

### మరింత పెరిగిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** భారత్ కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3641 కొత్తకేసులు నమోదయ్యాయి. దీనితోక్రియాశీల కేసుల సంఖ్య భారత్‌లో 20,219కి పెరిగిందని ఆరోగ్యశాఖప్రకటించింది. అలాగే కొత్తగా గడచిన ఒక్కరోజులో 11 మందిచనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 5,30,892కి పెరిగింది. గత 24 గంటల్లో 1800 మంది బాధితులు కోలుకున్నారని ≫2

## 'పోలవరం'ముంపుపై తక్షణమే సర్వే

### ఎపి సర్కార్, ప్రాజెక్టు అథారిటీకి సిడబ్ల్యుసి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్3:** పోలవరం ప్రాజెక్టు ముంపుపై తక్షణమే సర్వే చేపట్టాలని ప్రాజెక్టు అథారిటీ, ఏపీ ప్రభుత్వానికి కేంద్ర జలసంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ తెలిపింది. తెలంగాణ ఒత్తిడి నేపథ్యంలో ముంపుపై అధ్యయనం కోసం నియమిత కాలపరిమితిని విధించినట్లు పేర్కొంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముంపు,ఇతర అనేక సాంకేతిక అంశాలపై సిడబ్ల్యూసీ ఢిల్లీలో సమావేశం నిర్వహించింది. పోలవరంపై సోమవారం కేంద్ర జల సంఘం నిర్వహించింది. చైర్మన్ కుష్వీందర్ వోరా అధ్యక్షతన ఢిల్లీలో భేటీ అయ్యారు.తెలంగాణ నుంచి ఈఎన్సీ నాగేంద్రరావు, కొత్తగూడెం సీఈ శ్రీనివాస్‌రెడ్డి, సిఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, అంతర్ రాష్ట్ర బోర్డు గోదావరి డైరెక్టర్ సుబ్రమ్మణ్యం ప్రసాద్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి, పోలవరం సీఈ సుధాకర్‌బాబు, ఒడిశా నుంచి ఈఎన్సీ అశుతోష్‌దాస్, చత్తీస్‌గఢ్ సీఈ నగరియా, సిడబ్ల్యూసీ,పిపిఎ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ తరపున ఇంజనీర్లు మరోమారు వాదనలు బలంగా వినిపించారు. పోలవరం ప్రాజెక్టు ముంపుపై సర్వే నిర్వహణను ఏపీ తాత్సారం చేస్తుండడాన్ని తీవ్రంగా నిరసించిన తెలంగాణ... సీడబ్ల్యూసీ గతంలో ఆదేశాలు జారీ చేసినా ఆంధ్రప్రదేశ్ అసంబద్ధ వాదనలతో సర్వేకు ముందుకు రాలేదని తప్పుపట్టింది. పోలవరం ఎఫ్ఆర్ఎల్ నీటిని నిల్వ చేసినప్పుడు... తెలంగాణ భూభాగంలో ఏర్పడుతున్న ముంపును గుర్తించాలని పేర్కొంది.



## స్వమిత్ర పథకం అమలు చేయండి

### సిఎం కెసిఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తిధృవీకరణ పత్రాలను అందించే స్వమిత్ర పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని సిఎం కెసిఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. గ్రామీణ భారతదేశంలో ప్రజలకు వారి గృహాలకు సంబంధించిన ఆస్తి ధృవీకరణ పత్రాలను అందించి, తద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ ≫2

# పోడు రైతులకు హక్కు పత్రాలివ్వాలి

### బిఆర్ఎస్ విధానాలను ఎండగట్టిన సిఎల్పీనేత భట్టి

### సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ

### 19వ రోజుకు చేరిన పాదయాత్ర



చెన్నూరు నియోజకవర్గం పోలంపల్లి గ్రామంలో సోమవారం లేఖను విడుదల చేస్తున్న భట్టి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం పోలంపల్లి గ్రామంలో సిఎల్పీ ఏత భట్టి విక్రమార్క సోమవారం రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ప్రజా సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు. ఆదివాసులు, గిరిజనులు అధికంగా నివసించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు, ఖమ్మం, వరంగల్, నల్గొండ తదితర జిల్లాలో కూడా పోడు భూముల సమస్యతో గిరిజనులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పీపుల్స్ పాదయాత్రలో అనేక మంది గిరిజనులు వచ్చి పోడుభూముల సమస్యను తన వద్ద ≫2




సోమవారం న్యూఢిల్లీలో సిబిఐ డైమండ్ జూబ్లీ వేడుకల్లో అధికారులకు జ్ఞాపికను అందజేస్తున్న ప్రధాని మోడీ

# సిబిఐ బ్రాండ్ అంబాసిడర్

≫ సిబిఐ వజ్రోత్సవాల్లో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ అవినీతిశక్తులు దర్యాప్తుసంస్థలపై అవాస్తవాలుప్రచారం చేయవచ్చని, మీరుమాత్రం దర్యాప్తుపైనే ఫోకస్‌పెట్టాలని ఆయన సూచించారు. అవినీతి వ్యక్తి ఎవ్వరైనా సరే ఉపేక్షించకూడదన్నారు. ఈదేశం, ఈ చట్టం, రాజ్యాంగం సైతం మీకు అండగా ఉంటుందని మోడీ భరోసా ఇచ్చారు. అవినీతిని వెలికి తీసుకురావడంలో దర్యాప్తుసంస్థల బహుళ విచారణ కూడా ఎంతోమేలుచేస్తుందని, పరస్పర సహకారం నమ్మకంతో ఈ దర్యాప్తులుకొనసాగాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలోజరుగుతున్ననేరాలు, అవినీతిపై అధ్యయనం జరగాలని, ఫోరెన్సిక్‌సైన్స్ ప్రయోజనాలను దర్యాప్తుల్లో వినియోగించుకోవాలని సిబిఐకి ప్రధానిమోడీ సూచించారు. సైబర్‌నేరాల నివారణలో సృజనాత్మకతను పెంచుకోవాలనిసూచించారు. ఇందుకోసం సాంకేతికత మెండుగా ఉన్న యవకులు, యువపారిశ్రామికవేత్తలను కలుపుకోవాలని, సిబిఐలో సాంకేతికత మెండుగా ఉన్న యువకులను కూడా చేర్చుకోవాలనిసూచించారు. నిర్దేశిత కాలమానం ప్రకారం దర్యాప్తులుపూర్తిచేయాలని, అవినీతి అనేది సాధారణమైన నేరం కాదని, నిరుపేదల హక్కులను హరించివేస్తుందని, ఇతర నేరాలన్నింటికంటేఅవినీతి అతిపెద్దప్రమాదకరమైన నేరమని, న్యాయం, ప్రజాస్వామ్య వ్యవస్థకు అతిపెద్ద అడ్డంకిగా నిలుస్తుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధానిమోడీ షిల్లాంగ్, పూనె, నాగ్‌పూర్‌లలో నిర్మించిన కొత్త సిబిఐ కాంప్లెక్స్‌లను వర్చువల్‌గాప్రారంభించారు. ఇందుకు సంబంధించి ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేసారు. సిబిఐ వజ్రోత్సవాల చిహ్నంగా ఒక నాణెం కూడా విడుదలయింది.

# కూల్‌రూఫ్ ఉంటేనే.. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్

≫ చలువ పైకప్పులను ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించడం ద్వారా ఉష్ణోగ్రతలు తగ్గించడం,నగరాల వారీగా ఈ విధానాన్ని అమలు చేసేందుకు వీలుగా ఏజెన్సీలతో సమన్వయం,వీటి కోసం పనిచేసే సిబ్బందికి నైపుణ్య శిక్షణ వంటివి కొత్త విధానంలో ఉండనున్నాయి. కూల్‌రూఫ్ విధానం ఐదేళ్ల పాటు అమల్లో ఉండనుంది. ఇప్పుడున్న ఇళ్లతో పాటు కొత్త ఇండ్లకు కూల్‌రూఫ్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కూల్‌రూఫ్ విధానం అంటే...**

కూల్‌రూఫ్ విధానంలో నిర్మించే పై కప్పు వల్ల గది ఉష్ణోగ్రతలు బాగా తగ్గుతాయి. ఆధునిక సాంకేతికతతో పైకప్పులకు ఉపయోగించే సామాగ్రిలో కొన్ని మార్పులు చేయడం, ప్రత్యేక రసాయనాల వినియోగంతో 5 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత తగ్గుతుందని అంచనా. దీనివల్ల సూర్యకిరాణాలు తిరిగి వాతావరణంలోకే పరావర్తనం చెందడం ద్వారా ఇంటి లోపలకు వేడి రావడం తగ్గుతుంది.

ఇప్పటికే నిర్మించిన భవనాలపై కూల్‌రూఫ్ ఏర్పాటుకు పలు పద్ధతులు ఉన్నాయి. శ్లాబ్‌పైన కూల్ పెయింట్ వేయడం, వినైల్ షీట్లను పరచడం, టైల్స్ వేసుకోవడం,భవనాల పైన మొక్కల పెంపకం, సౌర విద్యుత్ పలకాల ఏర్పాటు వంటి చర్యలతో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.

# స్వమిత్ర పథకం అమలు చేయండి

≫ 24, 2021 సర్వే ఆఫ్ విజిలెన్ ఆబాదీ, మ్యాపింగ్ విత్ ఇంప్రొవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ పథకాన్ని ప్రధాన్ని నరేంద్రమోడి ప్రారంభించారన్నారు. ఈపథకాన్ని అధికారికంగా ప్రారంభించటానికి ముందే హర్యానా, కర్నాటక, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో పైలెట్ ప్రాజెక్టు కింద విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద పొందిన ఆస్తి ధృవీకరణ ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడానికి, ఇతరప్రయోజనాలను పొందడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా రూపొందించిన లాండ్ రికార్డులు గ్రామీణాభివృద్ధి ప్రణాళికకు కూడా ఉపయోగపడతాయన్నారు. ఈ పథకానికి సంబంధించిన కేంద్రపంచాయతీరాజ్, మంత్రిత్వశాఖ జాతీయ స్థాయిలో నోడల్ ఏజెన్సీగా ఉండగా, ఆయా రాష్ట్రాల పంచాయతీరాజ్ శాఖ సహకారంతో రెవెన్యూశాఖ రాష్ట్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీలుగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించిన సాంకేతిక సహకారాన్ని సర్వే ఆఫ్ ఇండియా అందిస్తోందన్నారు. డ్రోన్ టెక్నాలజీ వాడటం ద్వారా ఆయా ఆస్తులకు సంబంధించి సర్వే నిర్వహించి, నిర్దిష్టమైన మ్యాపులను రూపొందించడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేసినట్లైయితే రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ ఇళ్లకు సంబంధించిన ఆస్తి దృవీకరణ పత్రాలు లభించి, వారికి ఒక ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించినట్లవుతుందన్నారు. అంతేకాకుండా ఈ పథకం అమలులో వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంలోని వ్యవసాయ భూములు సర్వేకు కూడా ఉపయోగించుకోవచ్చునన్నారు. తద్వారా లాండ్ రికార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ధరణిపోర్టల్ ఎదురవుతున్న సమస్యల మూలంగా లక్షలాది మంది తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి బయటకు రావచ్చునన్నారు.

ఈ విషయంలో మీరు ప్రత్యేకమైన చొరవ చూపించి గ్రామీన ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చే గృహాలకు సంబంధించి స్వమిత్ర పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేయాలని కోరారు.

# రైతులకు హక్కు పత్రాలివ్వాలి

≫ ప్రస్తావించారనీ అన్నారు. "2014లో మీరు అధికారవర్గాలు చేపట్టిన తరువాత మీరు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు పలుమార్లు చేసిన ప్రకటనలతో పోడు హక్కు పత్రాలు అందుతాయని వేలాది మంది గిరిజనులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మీరు, మీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి. పాదయాత్రలో గిరిజన రైతులు అడుగడుగున ఈ సమస్యను నా దృష్టికి తెచ్చారు. రెవెన్యూ అటవీ శాఖల మధ్య సమన్వయంతో పాటు ప్రభుత్వం వైఖరి చూస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వఒ లబ్దిదారులకు హక్కు పత్రాలు అందజేయడంపై కప్పదాటు వైఖరి అవలంభిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ సమస్యపై గతంలో అమాయక గిరిజన రైతులు, ప్రభుత్వాధికారుల మధ్య పలుమార్లు ఘర్షణలు జరిగినా రైతుల ప్రభుత్వమని చెప్పుకునే మీరు క్షేత్రాస్థాయిలో పరిస్థితులను పట్టించుకోకుండా గిరిజనులను వంచించడమే. పోడు భూముల సమస్యను 2014, 2018 అసెంబ్లి ఎన్నికల్లో, నాగర్జున సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో అస్త్రంగా వాడుకున్న మీరు తర్వాత ఈ సమస్య పరిష్కారాన్ని విస్మరించడాన్ని గిరిజనులు క్షమించరు."పీపుల్స్ మార్చ్" నా పాదయాత్ర సందర్భంగా ప్రజల ప్రధాన సమస్యగా ఉన్న పోడుభూముల సమస్య పరిష్కారానికి వివిధ సందర్భాల్లో మీరు గుర్తుచేయదలచుకున్నాను" అన్నారు. 2018 ఎన్నికల మేనిఫేస్టోలో గిరిజన రైతులకు పోడు హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇచ్చిన మీరు 8 సంవత్సరాలు కావోస్తున్నా ఒక్క గిరిజన రైతుకు కూడా పత్రాలు అందించకపోవడం గిరిజనుల సంక్షేమం పట్ల మీ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుంది. 2019 మార్చిలో జరిగిన అసెంబ్లి సమావేశాల్లో పోడు రైతులకు హక్కు పత్రాలిస్తామని సభాముఖాంగా ప్రకటించి మంత్రులతో, అధికారులతో పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దీనికి పొడగింపుగా అటవీ భూములలో మీరే స్వయంగా కుర్చీ వేసుకొని కూర్చొని రైతులకు హక్కు పట్టాలిస్తానని సిఎం హోదాలో 2019 జూలై 19న అసెంబ్లిలో హామీ ఇచ్చారు. ఆచరణలో ఆ హామీలన్ని గాలిలో కలిసిపోయాయి. పోడభూముల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ చైర్మన్‌గా అటవీ, రెవెన్యూ శాఖ మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఉత్సవ విగ్రహంగా మిగిలిపోయాయి. పోడు భూములకు పట్టాలకు సంబంధించి ప్రభుత్వం ఎప్పుడు వాస్తవ లెక్కలు బహిర్గతం చెయ్యకుండా రహస్యంగా ఉంచుతుందనీ అన్నారు. మాకు అందిన సమచారం మేరకు కొన్ని వాస్తవాలను మీ ముందు ఉంచుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 8 నుండి డిసెంబర్ 8 వరకు పోడు భూముల పట్టాల పంపిణికి దరఖాస్తులు స్వీకరించగా, రాష్ట్ర వ్యాప్తంగా 4.14 లక్షల మంది నుండి 12.46 లక్షల ఎకరాలకు దరఖాస్తులు రాగా, గత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లి సమావేశాల్లో 11.50 లక్షల ఎకరాలకే పోడు పట్టాలిస్తామని మీరు స్వయంగా ప్రకటించారు. అదీ కూడా కార్యచరణ దాల్చలేదు. మరోవైపు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు మొదటి దశలో భాగంగా 1,55,393 మందికి అందిస్తామని ఈ నెల 9న మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రకటించగావాటికి సంబంధించిన హక్కుపత్రాలను ముద్రించినట్లు అధికారులు సిఎం తెలిపినట్లు వార్తలొస్తున్నాయి. 4లక్షలమందికిపైగా గిరిజనరైతులు పట్టాల కోసం ఎదురుచూస్తుంటే 1.5లక్షల మందికే పట్టాలివ్వాలని ప్రభ్తువ నిర్ణయించడం గిరిజనులను నిట్టనిలువునా మోసగించడమే ప్రభుత్వం తీసుకున్న గిరిజన వ్యతిరేక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని భట్టి తెలిపారు. పోడుభూముల సమస్యలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున విజప్తి చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయని పక్షంలో కాంగ్రెస్ పార్టీయే శ్వేతపత్రం విడుదల చేసుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఒక్కరోజులో 11 మంది మృతి

≫ తేలింది. దీనితో రికవరీ అయిన బాధితుల సంఖ్య 4.41 కోట్లుగా ఉంది. మరణాల రేటు కూడా 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 6.12శాతానికి పెరిగింది. వారం ప్రాతిపదికన చూస్తే 2.45శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ వివరాలప్రకారం ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా టీకాలువేసనట్లు తేలింది. 95.21కోట్లు రెండోడోసు, 22.86 కోట్లు ముందస్తు జాగ్రత్తలుగా కరోనా టీకాలువేసినట్లు మంత్రిత్వశాఖ వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.18 కోట్లకుపైగా కరోనా పరీక్షలునిర్వహించారు. గత 24 గంటల్లోనే 59,512 మందికి వైరస్ గుర్తింపుపరీక్షలునిర్వహించినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. దేశరాజధాని ఢిల్లీలో 429 కొత్తకేసులు వచ్చాయి. ఒకరు చనిపోయినట్లు ఆరోగ్యశాఖ వివరించింది. ప్రస్తుతం దేశరాజధానిలో 1395 క్రియాశీలకేసులుంటే పాజిటివిటీరేటు ప్రస్తుతం 16.09శాతంగా ఉన్నట్లు అంచనా. దీనితో ఢిల్లీ ఆరోగ్యశాఖప్రజలను మరింతగా అప్రమత్తంచేసింది.



సోమవారం న్యూఢిల్లీలో షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సాంస్కృతిక మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# చైర్మన్‌ను ప్రశ్నించిన సిట్

≫ మలిదఫాగా కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్, బో ర్డు సభ్యుడు లింగారెడ్డిలను విచారించడం తెలిసిందే. అనితా రామచంద్రన్, లింగారెడ్డిలను శనివారం నాడు రెండేసి గంటలకు పైగా విచారించిన సిట్ అధికారులు సో మవారం నాడు కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని విచారించారు. కమిషన్ కార్యాలయంలో జనార్ధన్ రెడ్డిని విచారించిన సిట్ అధికారులు ఈ సందర్భంగా ఆయనను భిన్న అంశాలపై మూడు గంటలకు పైగా ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పరీక్షల నిర్వహణ, ప్రశ్నా పత్రాల తయారీ, వీటిని రహస్యంగా వుంచడం వంటి అంశాలు ఇతరులకు తెలిసే అవకాశం ఎలా వీలుకలిగిందని సిట్ అధికారులు ఆయన ను ప్రశ్నించినట్లు సమాచారం. ముఖ్యంగా పరీక్షలకు సంబంధించిన అన్ని ప్రశ్నా పత్రాలకు చైర్మన్ స్వయంగా కస్టడీయన్‌గా వుండాల్సి వుండగా తాజాగా వెలుగుచూసిన స్కాంలో ఇందుకు విరుద్ధంగా జరగడం వెనుక గల కారణాలు ఏమి టనే దానిపైనా సిట్ అధికారులు జనార్ధన్ రెడ్డిని ప్రశ్నించారని సమాచారం. ప్రశ్నా పత్రాలు భద్రపరిచే కంప్యూటర్ చైర్మన్ ఆధీనంలో వుండాల్సి వుండడంతో పాటు ఐ పి అడ్రస్, పాస్ వర్డ్ సైతం చైర్మన్‌కు తప్పితే ఇతరులకు తెలిసే అవ కాశం ఎలా కలిగిందని సిట్ అధికారులు ప్రశ్నించారని సమాచారం. బోర్డు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను బోర్డులో ఓ ఉద్యోగి అయిన శంకర లక్ష్మీకి ఎలా కస్టోడియన్ బాధ్యతలు ఇచ్చారని సిట్ అధికారులు జనార్ధన్ రెడ్డిని ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదే సమయంలో పాస్ వర్డ్, ఐపి అడ్రస్ ఆమెకు ఎందుకు ఇచ్చారని, దీనివల్ల ఏమైనా జరగకూడనిది జరిగితే...? దానికి బాధ్యత ఎవరు వహిస్తారని జనార్ధన్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. ప్రశ్నా పత్రాలు భద్రపరి చిన కంప్యూటర్‌ను ఇతరులు యాక్సిస్ చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారు...? ఏమై నా చర్యలు తీసుకుని వుంటే...? అవి ఎలా విఫలం అయ్యాయి...? అనే అంశంపైనా ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. ఈ కేసులో అసలు నిందితులైన ప్రవీణ్, రాజశేఖర్‌ల వ్యవహారశైలి పై ఏనాడు అనుమానం రా లేదా...? అని కూడా జనార్ధన్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. కాగా సిట్ అధికారుల ప్రశ్నలకు బోర్డు చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఆచీతూచీ సమాధానాలు ఇచ్చారని తెలిసింది. పేపర్ లీక్ వ్యవహారంలో నమ్మిన వారే మోసం చేశారని, ఎంతో నమ్మకంగా వున్న ఉద్యోగులే ఇలా చేస్తారని తాను ఊహించలేక పోయానని ఆ యన చెప్పినట్లు సమాచారం.

# ఇడి దూకుడు

≫ రేణుక, డాక్యా నాయక్‌లు ఏ ఈ పరీక్ష ప్రశ్నా పత్రం ప్రవీణ్ నుంచి పది లక్షల రూపాయలకు తీసుకుని దానిని 12 మందికి 30 లక్షల రూపాయలకు విక్రయించినట్లుగా తేలింది. అయితే రేణుక, డాక్యా నాయక్‌లు సొంతంగా తమకు తెలిసిన వారిరి ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం అమ్మిన ఉదంతంలో డబ్బులు బ్యాంకులో దాచగా వాటిని జప్తు చేశారు. మొత్తం మీద ఈ స్కాంలో బోర్డు వైఫల్యాలు వెలుగు చూడడంతో పాటు అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు తేలింది. ఇదే సమయంలో భద్రతపరంగా అనేక వైఫల్యాలు వున్నట్లు తేలింది. వీటన్నింటిపై సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు ఈ స్కాంపై ఈడీ విచారణ చేబట్టాలని కాంగ్రెస్ మొదటి నుంచి కోరుతోంది. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈ విషయమై ఏకంగా ఈడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. తమ ఫిర్యాదుపై ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించి కేసు కూడా నమోదు చేశారని ఆయన మీడియాకు తెలిపారు. అయితే దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు చెబుతున్నారు. అయితే ఈ కేసుకు సంబం ధించి ఈడీ అధికారులు ఈసిఐఆర్ నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈడీ అధికారులు గోప్యంగా వుంచారని సమాచారం. అయితే దీనిపై పోలీసు అ ధికారులకు ఈడీ అధికారులు సమాచారం అందించారని కూడా తెలిసింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంకు సంబంధించిన వివరాలు కోరినట్లుగా తెలిసింది. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్‌ను కూడా ఈడీ అధికారులు తీసుకున్నారని తెలిసింది. ఈ కేసులో కీలక నిందితులుగా వున్న ప్రవీణ్, రాజ శేఖర్, రేణుక, డాక్యా నాయక్‌ల బ్యాంకు లావాదేవీలను ఈడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కమిషన్‌లో సెక్షన్ అధికారిగా వుండి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి 120పైగా మార్కులు సాధించిన షమీం వ్యవహారంపైనా ఈడీ ఆరా తీసిందని సమాచారం. ఇదే సమయంలో ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులను కూడా ఈడీ విచారించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మొత్తం మీద టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం లో ఈడీ కూడా రంగంలో దిగడంతో ఈ కేసు విచారణ మరిన్ని మలుపులు తిరిగే అవకాశాలున్నాయి.

## వారం - వర్జ్యం

4-4-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి ఉ.07-36; పుబ్బ ఉ.09-21
వర్జ్యం సా.05-04 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఆత్మీయులను కలుసుకుంటారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య విజయం లభిస్తుంది.

**తుల:** అధికారులతో మాట్లాడేటప్పుడు ఓర్పు అవసరం. వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించడంలో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** స్త్రీల వల్ల ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాహుల్‌కు బెయిలు

≫ కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటమిది. ఈ పోరాటంలో సత్యమే నా ఆయుధం. సత్యమే నాకు అండ అని రాహుల్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇంటిపేరును కించపరిచేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ ఇటీవల సూరత్‌లోని ట్రయల్ కోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ సూరత్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో అప్పీల్ చేశారు. తనకు ట్రయల్ కోర్టు జైలుశిక్ష విధించడాన్ని సవాల్ చేశారు. ఈ కేసులో తనను దోషిగా తేల్చడంపై స్టే విధించాలని, జైలుశిక్షను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. అయితే, శిక్షను రద్దు చేయడంపై అవతలి పక్షం వాదన వినాల్సి ఉన్నదని సెషన్స్ కోర్టు తెలిపింది. రాహుల్‌పై కేసుకు సంబంధించి ప్రతివాదులు ఏప్రిల్ 10లోగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది. భారీ భద్రత నడుమ రాహుల్ కోర్టుకు హాజరయ్యారు. రాహుల్ వెంట కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, సోదరి ప్రియాంకాగాంధీ సూరత్ వెళ్లారు. కర్నాటకలోని కోలార్‌లో 2019 ఏప్రిల్ 13న ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ ట్రయల్ కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. మోడీ ఇంటిపేరు ఉన్నవారంతా దొంగలే అంటూ రాహుల్ మోడీ కులాన్ని అవమానించారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్‌కు ట్రయల్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించడంతో, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ రద్దు చేసింది. రాహుల్ ఈ వ్యాఖ్యల్ని ప్రధాని మోడీని ఉద్దేశించి చేశారు. అందువల్ల ప్రధానే దీనిపై కోర్టును ఆశ్రయించి ఉండాల్సిందని రాహుల్ తరపు న్యాయవాది వాదించారు. వాస్తవానికి మోడీ పేరుతో కులం ఏమీ లేనందున ఈ కేసు చెల్లదని న్యాయవాది తన వాదన వినిపించారు. కోర్టులో అప్పీల్ చేసే సమయంలో రాహుల్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడాన్ని బిజెపి తప్పు పట్టింది. రాహుల్ తన కుటుంబం, పార్టీ నేతలతో కలిసి డ్రామా ఆడుతున్నారని విమర్శించింది.

## 15న కోర్టుకు సిట్ నివేదిక

≫ 15 మందిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించినట్లవుతుంది. మరోవైపు ఈ స్కాంకు సంబంధించిన విచారణను త్వరలో ఓ కొలిక్కి తేవాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణలో ఇప్పటి వరకు వె లుగుచూసిన వివరాలను ఏప్రిల్ 15వ తేదీన కోర్టుకు సమర్పించాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఎంత మందిని అరెస్టు చేసింది....? ఎంత మం దిని విచారించింది...? ఇందులో వెలుగుచూసిన వివరాలు ఏమిటనే దానిపై సిట్ అధికారులు కోర్టుకు వివరాలు అందించనున్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:03/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 524632
2nd Prize Rs.7000/- 85214
3rd Prize Rs.3500/-
03957 11385 12575 15232 15886
20912 55005 55874 76843 92585
4th Prize Rs.200/-
0164 1108 2303 2717 2750 2934 3482
3570 8876 9857
5th Prize Rs.100/-
0553 1431 2694 2987 4016 4712 5473
6200 6705 6857
6th Prize Rs.50/-
0021 1837 3195 4761 6269 7453 8853
0157 1862 3209 4892 6365 7532 8983
0546 2043 3232 5024 6419 7622 9028
0854 2288 3234 5047 6437 7632 9128
0873 2304 3241 5113 6479 7684 9213
0935 2319 3247 5115 6667 7764 9339
1024 2326 3516 5230 6683 7806 9506
1171 2478 3898 5238 6760 7830 9593
1186 2539 4078 5254 6933 7859 9818
1222 2548 4157 5317 6972 8302 9867
1244 2572 4262 5358 6974 8329
1253 2702 4383 5466 7242 8401
1288 2918 4404 5583 7322 8770
1306 2982 4514 6015 7446 8832
1400 3036 4544 6177 7452 8841

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 177529
2nd Prize Rs.7000/- 08529
3rd Prize Rs.3500/-
14649 19458 21552 22295 30271
50276 62651 71812 76612 93817
4th Prize Rs.200/-
1021 1643 3548 5060 5913 7251 7393
8234 8512 9576
5th Prize Rs.100/-
0269 0977 1063 1114 3699 5694 6078
7846 8167 8742
6th Prize Rs.50/-
0061 1805 4139 5305 6906 8198 9205
0077 1999 4267 5351 6916 8207 9228
0325 2040 4390 5450 6993 8290 9388
0336 2570 4464 5541 7262 8368 9415
0428 2571 4483 5632 7429 8521 9527
0580 2612 4518 5668 7482 8606 9624
0684 2687 4546 5713 7495 8665 9644
0688 2869 4576 5765 7509 8735 9723
0704 2992 4584 5776 7596 8861 9775
0978 3016 4631 6162 7608 9010 9981
1027 3476 4771 6259 7645 9015
1229 3546 4786 6373 7650 9017
1435 3931 4828 6445 7817 9023
1566 3993 5043 6679 7927 9082
1608 4070 5173 6742 7993 9201

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:03/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 182485
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
01467 26418 31624 31885 36355
68796 75984 76754 89325 92308
4th Prize Rs.200/-
0007 0487 2529 4880 5230 6726 7311
8913 9009 9054
5th Prize Rs.100/-
1043 1504 3414 3952 4382 5783 7196
7408 8194 8831
6th Prize Rs.50/-
0029 1360 3231 4599 5628 7453 9174
0180 1372 3514 4621 5999 7476 9230
0268 1738 3579 4692 6021 7605 9266
0317 1951 3599 4708 6099 7607 9446
0354 2184 3632 4845 6241 7805 9481
0424 2287 3646 4915 6404 8002 9509
0483 2358 3648 4984 6406 8161 9636
0522 2566 3685 5003 6562 8206 9700
0566 2629 3772 5077 6719 8316 9739
0579 2657 3812 5352 7010 8427 9960
0597 2714 3901 5378 7118 8571
0657 2783 3987 5408 7134 8593
0678 2970 4247 5428 7241 8720
0872 3008 4500 5469 7266 9078
1076 3124 4547 5552 7370 9089

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 532968
2nd Prize Rs.7000/- 49878
3rd Prize Rs.3500/-
09974 15682 17998 19933 35201
48603 52890 54786 57637 93290
4th Prize Rs.200/-
1009 1446 1765 3642 5268 5945 6385
7847 8158 9524
5th Prize Rs.100/-
0392 0517 0913 2312 2843 4737 6057
6872 8727 8857
6th Prize Rs.50/-
0062 1237 2724 4019 6038 7758 9185
0239 1314 2972 4210 6130 8035 9210
0248 1461 3076 4323 6284 8057 9240
0310 1794 3272 4525 6629 8161 9448
0317 1912 3374 4692 6710 8202 9509
0587 1944 3495 4929 6782 8240 9652
0764 2093 3560 5032 6802 8290 9769
0876 2103 3651 5104 6820 8382 9860
0899 2125 3761 5107 6896 8587 9875
0970 2267 3762 5429 6956 8640 9882
0977 2341 3830 5532 7116 8720
1054 2423 3856 5584 7421 8899
1062 2522 3866 5703 7439 8936
1121 2542 3951 5846 7494 8978
1230 2614 4009 6019 7556 9098

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:03/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 669147
2nd Prize Rs.7000/- 61386
3rd Prize Rs.3500/-
11128 14366 28323 60569 71518
72211 84288 92720 93856 94934
4th Prize Rs.200/-
0591 1675 3758 4117 5873 6286 8051
8555 9351 9405
5th Prize Rs.100/-
0228 0626 1254 2937 3145 4805 5391
6121 6134 8938
6th Prize Rs.50/-
0099 1727 3548 4852 6792 8291 9021
0405 1809 3587 5161 6927 8301 9024
0541 2065 3660 5357 7171 8303 9042
0549 2160 3775 5379 7263 8407 9377
0748 2167 3806 5590 7333 8487 9434
0959 2204 3858 5614 7534 8569 9605
1008 2435 3893 5651 7588 8663 9833
1135 2627 3966 5710 7690 8757 9910
1220 2743 4192 6078 7986 8815 9929
1263 2748 4399 6102 8172 8839 9992
1299 2853 4436 6219 8219 8867
1331 2884 4580 6254 8232 8882
1434 2895 4699 6579 8253 8944
1631 2956 4796 6648 8287 8975
1637 3075 4803 6697 8288 9010

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 928973
2nd Prize Rs.7000/- 29302
3rd Prize Rs.3500/-
08363 20482 29397 42146 46073
53549 53764 65332 67519 79034
4th Prize Rs.200/-
1099 1852 2738 2762 3234 3358 6884
7709 9606 9728
5th Prize Rs.100/-
0245 0738 0816 2421 3437 4365 4519
5423 5743 6927
6th Prize Rs.50/-
0180 1853 3561 4904 6477 7482 8802
0208 2055 3853 5010 6513 7704 8956
0300 2157 3960 5378 6520 7722 9212
0350 2210 3963 5406 6546 7807 9311
0446 2213 3987 5418 6549 7909 9391
0552 2416 4017 5513 6589 7957 9492
0588 2481 4142 5518 6696 7963 9499
0641 2557 4180 5695 6738 8158 9544
0961 2760 4232 5739 6794 8297 9708
0982 2981 4398 5843 6971 8334 9981
1050 3198 4457 5910 7010 8457
1254 3233 4557 6158 7094 8515
1396 3257 4633 6242 7109 8610
1535 3370 4761 6262 7250 8677
1595 3405 4809 6433 7311 8696

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:03/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 236945
2nd Prize Rs.7000/- 36532
3rd Prize Rs.3500/-
11382 17165 19271 42558 46885
61144 69830 94768 96404 99170
4th Prize Rs.200/-
0606 0825 1851 2260 3144 5784 5981
9020 9674 9919
5th Prize Rs.100/-
0828 1839 3320 3419 4559 6585 7840
8676 9035 9572
6th Prize Rs.50/-
0053 1221 3307 4640 5993 7310 8596
0103 1389 3346 4727 6103 7362 8625
0206 1450 3362 4813 6173 7432 9003
0250 1524 3470 4957 6238 7439 9077
0348 1776 3496 5122 6254 7503 9083
0392 1936 3599 5296 6316 7597 9189
0588 1983 3620 5485 6463 7644 9758
0632 2125 3896 5627 6504 7645 9809
0674 2209 3961 5668 6563 7661 9874
0830 2761 4153 5723 6614 7965 9925
0883 2916 4158 5777 6652 8103
0890 2933 4182 5911 6850 8178
0932 3096 4327 5918 7062 8352
1012 3171 4388 5942 7090 8473
1170 3225 4472 5982 7106 8517

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 442387
2nd Prize Rs.7000/- 58383
3rd Prize Rs.3500/-
01485 11146 19766 34704 48485
71590 81389 85075 85139 99283
4th Prize Rs.200/-
0344 2717 2860 3381 4826 5932 7080
7102 8321 9869
5th Prize Rs.100/-
0436 1286 3205 3950 4754 4783 5033
5204 5874 9518
6th Prize Rs.50/-
0222 2127 3270 4546 7003 8236 9455
0654 2188 3286 5142 7227 8285 9528
0682 2347 3303 5602 7321 8472 9549
0811 2361 3392 5677 7419 8478 9559
0939 2422 3431 5706 7447 8626 9579
0969 2554 3559 5812 7530 8769 9627
1090 2631 3694 6058 7539 8949 9679
1347 2678 3739 6189 7698 9089 9683
1469 2753 3784 6602 7699 9117 9698
1537 2760 3936 6650 7920 9130 9806
1578 2984 4067 6734 7949 9135
1713 3006 4277 6794 8030 9183
1743 3041 4434 6865 8055 9223
1817 3060 4485 6875 8065 9394
1974 3177 4523 6973 8232 9409

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:03/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 536123
2nd Prize Rs.7000/- 66742
3rd Prize Rs.3500/-
15958 19208 23957 27480 48388
48966 54670 60929 70442 85864
4th Prize Rs.200/-
0771 3751 3777 4799 6008 6058 6362
6819 7268 9235
5th Prize Rs.100/-
0325 0551 1199 2257 4814 4957 5619
7599 8381 8668
6th Prize Rs.50/-
0041 1268 2602 3903 5311 7342 9184
0194 1474 2614 3906 5569 7448 9201
0383 1539 2669 4023 5594 7667 9449
0423 1571 2703 4077 5809 7714 9555
0493 1575 2756 4294 5830 7794 9815
0494 1675 2779 4424 5882 7884 9819
0678 1679 2802 4553 5970 8067 9854
0741 1727 2827 4569 6113 8114 9888
0773 2064 2869 4642 6120 8146 9947
0827 2122 3232 4805 6192 8186 9978
0893 2345 3251 4807 6459 8198
1018 2376 3527 4813 6992 8330
1111 2394 3574 5134 7070 8846
1262 2469 3649 5164 7108 9045
1267 2475 3704 5195 7213 9048

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 334472
2nd Prize Rs.7000/- 48786
3rd Prize Rs.3500/-
06086 12027 21728 23297 26540
42268 51584 53504 88377 94508
4th Prize Rs.200/-
0232 3513 3590 4853 6390 7584 7585
8650 8965 9532
5th Prize Rs.100/-
2052 3353 3579 6334 6713 6920 7614
8792 9165 9588
6th Prize Rs.50/-
0035 1652 3423 4543 5465 7421 8868
0386 1926 3495 4591 5556 7453 9036
0396 2111 3517 4629 5598 7592 9081
0424 2453 3561 4661 6077 7795 9310
0490 2557 3704 4688 6101 7797 9325
0567 2595 3791 4825 6179 7859 9612
0690 2743 3818 4867 6562 7895 9690
0705 2818 3921 4914 6749 7974 9693
0823 2827 3992 4924 6794 8003 9833
0995 2892 4020 5068 6812 8037 9877
1015 2970 4066 5096 6930 8266
1098 2996 4119 5186 7050 8649
1168 3215 4262 5194 7334 8734
1235 3357 4396 5209 7345 8749
1258 3418 4408 5458 7355 8850

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:03/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 929969
2nd Prize Rs.7000/- 53545
3rd Prize Rs.3500/-
19573 24784 35682 47952 54920
62413 74031 84538 85634 94536
4th Prize Rs.200/-
0304 2373 3401 4257 4670 7707 8277
8792 8812 9308
5th Prize Rs.100/-
0076 1424 2985 4079 4335 4469 4755
7356 7845 9551
6th Prize Rs.50/-
0217 1665 2895 4735 6037 7974 8809
0397 1684 2917 4804 6254 8103 8953
0427 1732 3293 4897 6420 8169 9095
0439 1792 3423 4956 6532 8232 9523
0699 1836 3428 5062 6727 8259 9688
0710 2205 3439 5137 6847 8334 9695
0974 2244 3466 5141 6956 8416 9745
1156 2257 3625 5190 7019 8425 9814
1420 2319 3751 5314 7268 8473 9838
1429 2421 4026 5383 7502 8479 9959
1437 2541 4039 5387 7647 8500
1442 2572 4078 5513 7660 8541
1579 2577 4302 5800 7673 8591
1580 2631 4532 5810 7798 8627
1623 2670 4539 5900 7911 8647

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 139674
2nd Prize Rs.7000/- 96185
3rd Prize Rs.3500/-
15997 24967 34892 45834 57953
58989 64796 74584 89654 93278
4th Prize Rs.200/-
1549 1684 3300 5314 5447 7299 7499
7540 8405 8721
5th Prize Rs.100/-
1735 2093 2803 4986 5923 7400 8022
8454 9456 9522
6th Prize Rs.50/-
0072 1712 3387 5061 5933 7440 8840
0388 1740 3460 5065 5959 7486 8912
0451 1777 3499 5080 5996 7634 8957
0622 1993 3679 5174 6129 7754 9230
0655 2023 3711 5308 6184 7891 9233
0696 2239 3847 5321 6278 7899 9346
0755 2256 3893 5431 6320 7902 9366
1136 2652 3953 5485 6568 7982 9397
1225 2859 3955 5507 6610 8227 9398
1226 2987 4298 5519 6786 8232 9794
1328 3062 4507 5525 6811 8432
1348 3123 4508 5702 6844 8475
1466 3341 4546 5819 6973 8505
1477 3377 4618 5918 7162 8792
1494 3378 4735 5932 7328 8820



హనుమాన్ జయంతి ఏర్పాట్లపై కొత్వాల్ ఆనంద్ వివిధ శాఖల అధికారులు ర్యాలీ జరిగే ప్రాంతాన్ని పరిశీలన చేస్తున్న దృశ్యం.

## హనుమాన్ జయంతి ఏర్పాట్లపై కొత్వాల్ సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఈ నెల ఆరవ తేదీన జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై కొత్వాల్ ఆనంద్ సోమవారం నాడు బల్దియా, ఈఎంఆర్ఐ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బషీర్‌బాగ్‌లోని సిసిఎస్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో వి హెచ్‌పి, బజ్‌రంగదళ్ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి ఆయన కీలక సూచనలు చేశారు. ఇదే స మయంలో విహెచ్‌పి, బజ్‌రంగ్‌దళ్ నేతలలో పాటు సర్కారీ విభాగాలకు చెందిన అధికారుల సూచ నలను పరిగణలలోకి తీసుకున్నారు. గౌలిగూడలోని రాం మందిర్ నుంచి సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు 12 కిలోమీటర్ల దూరం వరకు సాగే ర్యాలీలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని పోలీసు లను ఆదేశించారు. ర్యాలీలో పాల్గొనే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సర్కారీ విభాగాలను కొత్వాల్ కోరారు. అనంతరం సర్కారీ విభాగాల అధికారులతో పాటు విహెచ్‌పి, బజ్‌రంగ్‌దళ్ నేతలలో కలిసి ర్యాలీ జరిగే మార్గాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సమావేశంలో సిటీ శాంతి భద్రతల చీఫ్ విక్రంసింగ్ మాన్, ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు, ఎస్‌బి జాయింట్ సిపి విశ్వప్రసాద్ రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లకు చెందిన డిసిపిలు, విహె చ్‌పి బజ్‌రంగ్‌దళ్ నేతలు శివరాం, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను కురుమలు సద్వినియోగం చేసుకోవాలి

- హోంమంత్రి మహమూద్‌అలీ
- ఏ కులస్తులైనా ఐకమత్యంతోనే అన్నిరంగాల్లో రాణిస్తారు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్
- తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికింది దొడ్డి కొమురయ్య : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ప్రభుత్వం మరుగునపడిపోయిన తెలంగాణ అమరవీరుల చరిత్ర బయటకు తీసుకురావడంతోపాటు వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తూ నేటి, రాబోవు తరాలకు అందిస్తుందన్న తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ పేదలు, బడుగు బలహీన సబ్బండవర్గాలు, వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సవివరంగా విశదీకరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకొని అత్యున్నతస్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వపరంగా మొదటిసారి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాట మొదటి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహ్మూద్‌అలీ సూచించారు.

తెలంగాణ రాష్ట్ర మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ఏ కులస్తులైనా సంఘటితం, ఐక్యమత్యంతో ఉంటేనే అన్నిరంగాల్లో రాణిస్తారు, ఎదుగుతారన్నారు. దొడ్డి కొమురయ్య తన, కులం కోసం కాదు సమాజం, రైతాంగం, పేదప్రజల కోసం నిజాం, రజాకార్లను, గడులను గడగడలాడించి తుపాకి కాల్పులకు ఎదురొడ్డి బలయ్యారని ఆవేదన వ్యక్తపరిచారు.

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ సాయుధ పోరాటాన్ని జీవంపోసి నాందిపలికింది దొడ్డి కొమురయ్య అని, చరిత్ర పోరాటాలు చేసింది పేద, బడుగు బలహీన బహుజన బిడ్డలేనని, వారి వీరమరణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నివర్గాల కులవృత్తుల ఉత్పత్తులు ఉచితంగా కాకుండా సరైన గిట్టుబాటు దక్కాలని, ముఖ్యంగా వెట్టి నుండి విముక్తికి అహర్నిశలు పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. సంఖ్యాబలమున్న కురుమలు సంఘటితంగా ఉంటేనే హక్కులు రక్షించబడుతాయని, చట్టసభల్లో దామాషా ప్రకారం ప్రాతినిధ్యం లభిస్తుందని సూచిస్తూ తప్పు జరిగినప్పుడు ప్రశ్నించడం అలవాటు చేసుకుంటే సాధించలేనిది ఏమీవుండని స్పష్టం చేశారు.

తెలంగాణ శాసనమండలి సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, నేటి తెలంగాణ సాయుధ పోరాట మొదటి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకల్లో యెగ్గె మల్లేశం కురుమ అధ్యక్షోపన్యాసంలో మొదటిసారిగా ప్రభుత్వపరంగా ఆయన జయంతి జరుపుకోవడం ఆనందంగా ఉందని, దొడ్డి కొమురయ్య భూస్వాములు, దొరలు, రజాకార్లకు వ్యతిరేకంగా వారి తుపాకీ గుళ్లకు అమరుడైనాడని, నాటి నుండే ఉద్యమం ఉధృతమై తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. కొమురయ్య జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం కురుమలకు కేటాయించిన స్థలంలో ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్స వానికి సిద్ధంగా ఉందని, వచ్చే విద్యాసంవత్స రంలో వెయ్యిమందికిపైగా జిల్లాల విద్యార్థులకు వసతి, పాఠశాలలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం తదితర సౌకర్యాలు కల్పిస్తామని, ఏదియేమైనా కురుమలు రాజకీయంగా సీట్లు సాధించి ఎమ్మెల్యే, ఎంపిలు ఎదిగిననాడే అభివృద్ధి దిశలో పయనిస్తారని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పంపిన సందేశాన్ని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చదివి వినిపిస్తూ తెలంగాణ స్వయంపాలన ఆకాంక్షకు ఊరిపిలూది సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య చిరస్మరణీయుడని, ఆయన అమరత్వం అందించిన చైతన్యస్ఫూర్తితో తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా జరిగి రాష్ట్రం సాకారమైందని, ఈ ఉద్యమంలో సబ్బండవర్గాలు తమవంతుగా ఉద్యమించి తమ ఆకాంక్షను బయటపెట్టడంలో ఆయన స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను తెలంగాణ నిత్యం స్మరించుకొంటూ వారి ఆశయ సాధనకు అహర్నిశలు శ్రమిస్తుందని తెలుపుతూ తెలంగాణ అమరవీరుల సంస్మరణార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అమరజ్యోతి త్వరలో ప్రారంభం కానుందని, 96వ జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్యకు ఘననివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య మనువడు చంద్రం, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, బాలరాజ్, కురుమ సంఘాల ప్రతినిధులు, పెద్దసంఖ్యలో కురుమలు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రులు శ్రీనివాసయాదవ్, మహమూద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, యెగ్గె మల్లేశం, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బుర్రావెంకటేశం, జాజులశ్రీనివాస్‌గౌడ్ తదితరులు

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## సిసోడియా, పిళ్లైల రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణ ం కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతోపాటు హైదరాబాద్‌కు చెందిన ఆడిటర్ అరుణ్ రామచంద్రపిళ్లైల రిమాండును రౌస్‌అవెన్యూ కోర్టు మరోమారు పొడిగించింది. వీరి రిమాండు సోమవారంతో ముగియడంతో సిబిఐ అధికారులు కోర్టులో హాజరుపరచగా ఈ సందర్భంగా అటు ఇడి తరపు న్యాయవాదులు, ఇటు సిసోడియా, పిళ్లై తరపు న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయి. తమ క్లయింట్లకు బెయిలు మంజూరు చేయాలని సిసోడియా, పిళ్లై తరపు న్యాయవాదులు కోర్టును కోరగా ఇందుకు సిబిఐ తరపు న్యాయవాదులు విభేదించారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తికానందున వీరికి బెయిలు ఇవ్వరాదని సిబిఐ తరపు న్యాయవాదులు కోర్టును కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత సిసోడియా, పిళ్లైలకు రెండు వారాల రిమాండును పొడిగించింది. అనంతరం ఇద్దరిని తిరిగి తీహార్ జైలుకు భద్రత మధ్య తరలించారు.

## హైకోర్టు తొలి సిజె జస్టిస్ రాధాకృష్ణన్ కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి,రిటైర్డ్ జడ్జి తొట్టాతిల్ భాస్కరన్ నాయర్ రాధా కృష్ణన్(63) సోమవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొంతకాలంగా రాధాకృష్ణన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సొంత రాష్ట్రం కేరళ హైకోర్టు జడ్జిగా(2004-17) సుదీర్ఘకాలంగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలోనే కేరళ హైకోర్టులోనే రెండు సార్లు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించిన రాధాకృష్ణన్ కేరళ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్‌గా కూడా విధులు నిర్వహించారు. తర్వాత తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు, అపై 2019 జనవరిలో తెలంగాణ హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా అప్పటి గవర్నర్ నరసింహన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా రాధాకృష్ణన్ కొన్ని నెలలు మాత్రమే కొనసాగారు. ఆయన అంతకు ముందు 2017 మార్చిలో చత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. తర్వాత పశ్చిమబెంగాల్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా కూడా పనిచేశారు.

రాధాకృష్ణన్ కేరళ రాష్ట్రంలోని కొల్లాంలో 1959 ఏప్రిల్ 29న అడ్వకేట్ దంపతులు భాస్కరన్ నాయర్, పారుకుట్టి అమ్మ దంపతులకు జన్మించారు. అక్కడే పాఠశాల విద్య పూర్తి చేసుకున్నారు. కోలార్ కేజీఎఫ్ లా కాలేజీ నుంచి లా డిగ్రీ అందుకుని... తిరువనంతపురంలో 1983లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు. రాధాకృష్ణన్ 2004 అక్టోబర్ 14న కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేరళలోని మానసిక చికిత్సాలయాల పనితీరులో జోక్యం ద్వారా ఆయన పేరు అప్పట్లో ప్రముఖంగా వినిపించింది. రాధాకృష్ణన్‌కు భార్య మీర్యాసేన్‌తో పార్వతీ నాయర్, కేశవరాజ్ నాయర్ పిల్లలు ఉన్నారు. రాధాకృష్ణన్ మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

## జార్ఖండ్‌లో మావోయిస్టులకు ఎదురుదెబ్బ

### ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి

### రెండు ఎకె-47 తుపాకీలు స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలో మావోయిస్టులకు ఎదురుదెబ్బ తగిలింది. ఛాత్ర అటవీ ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా కూబింగ్ చేపట్టిన పోలీసు బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో గౌతమ్ పాశ్వాన్ చార్లీ మృతి చెందారు. ఇరువురిపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు అక్కడి పోలీసు అధికారులు వెల్లడించారు. నందు, అమర్, గంజ్, సంజీవ్, బువియాన్‌ల తలపై రూ.5లక్షల రివార్డ్ ఉన్నట్లు తెలిపారు. కాల్పుల్లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూబింగ్ కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## 14వ తేదీన అంబేడ్కర్ విగ్రహాన్ని పెడతాం

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పంజాగుట్టలో అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టడానికి ప్రభుత్వం ఒప్పుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 14వ తేదిన అంబేడ్కర్ విగ్రహాన్ని పెడతామన్నారు. సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి సమయం ఇచ్చింది సంతోషం అన్నారు. పంజాగుట్టలో అందరి సమక్షంలో అంబేడ్కర్ విగ్రహం పెడతామన్నారు. దేవానికి మహాత్మగాంధీ స్వాతంత్ర్య తీసుకొస్తే, బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి అంబేడ్కర్, అంబేడ్కర్ రాజ్యాంగం ఆర్టికల్ మూడు లేకపోతే తెలంగాణ వచ్చేదా అన్నారు. ఎక్కడైతే అంబేడ్కర్ విగ్రహాన్ని కూల్చివేశారో అక్కడే విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్నారు.

# సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

## విద్యుత్ ఉద్యోగులకు ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తమ సమస్యలను ప్రధానంగా పిఆర్సీ, జిపిఎఫ్, ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17 నుండి విద్యుత్ శాఖలో ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విరమించుకోవాలని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే విద్యుత్ సంస్థల్లో సమ్మె చేయడంపై నిషేధం అమల్లో ఉందన్నారు. ఈ మేరకు సోమవారం ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీకి ఒక లేఖ రాశారు. ఆయా డిమాండ్లపై ఇప్పటికే విద్యుత్ సంస్థలు ఉద్యోగ సంఘాల జెఎసితో పలుమార్లు చర్చలు జరిపినట్లు తెలిపారు. డిమాండ్లను పరిష్కరించేందుకు విద్యుత్ సంస్థల యాజమాన్యాలు సిద్ధంగా ఉందని, అయితే ఇదే సమయంలో సంస్థల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ వినియోగ చార్జీల పెంపు గణనీయంగా పెరిగిందన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బెనిఫిట్లను 2014, 2018 సంవత్సరాల్లో వరుసగా 30 శాతం, 35 శాతం సర్వీస్ వెయిటేజీలను విస్తరించడంతో పాటు, ఇతర ప్రయోజనాలను కూడా కల్పించిందని తెలిపారు. 2013-14 నుండి 2022-23 వరకూ ఆర్థిక సంవత్సరాల్లో సగటు ఉద్యోగుల వ్యయంలో సగటు స్థాయి పెంపుదలను గురించి ఈ సందర్భంగా వివరించారు.

ఈ మధ్య కాలంలో ఉద్యోగి వ్యయం భారీగా పెరిగినప్పటికీ తత్ఫలితంగా ఉద్యోగులకు సగటు వ్యయం 6 శాతం మేర సమకూర్చిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనాలతో పోలిస్తే తెలంగాణ విద్యుత్ సంస్థల ఉద్యోగుల జీతాలు, ఇతర ప్రయోజనాలు అధికంగా ఉన్నాయని స్పష్టం చేశారు. మరోపక్క యాసంగి సీజన్ ప్రస్తుతం కొనసాగుతోందని, ఈ సమయంలో రాష్ట్రంలోని రైతాంగానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం అవసరమని తెలిపారు. పంట నష్టాన్ని నివారించడానికి విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వాల్సి ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని, విద్యుత్‌కు అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం వారిపై పడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు సమ్మెను విరమించాలని సూచించారు.

## పదో తరగతి తెలుగు పేపర్ లీకేజి అత్యంత దురదృష్టకరం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పదవ తరగతి తెలుగు పేపర్ లీకేజీ కావడం అత్యంత దురదృష్టకర మని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండి పడ్డారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వంలో పరీక్షల లీకేజీ సర్వసాధారణంగా మారినట్లు కనిపిస్తుందన్నారు. తెలంగాణలో పరీక్షలు వస్తే లీకేజీల జాతర నడుస్తుందన్నారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని చేతగానీ ప్రభుత్వ ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? ముఖ్యమంత్రి ఉన్నారా? అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వం చేతగానీతనం విద్యార్థులు జీవితాలకు శాపంగా మారిందన్నారు. కొన్ని కార్పోరేట్, ప్రైవేటు యాజమాన్యాలకు ప్రభుత్వం తొత్తుగా మారి, ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ లీకేజీ ప్రభుత్వం చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. టెక్నాలజీని పేపర్ లీకేజీ కోసం ఉపయోగిం చుకుంటున్నా నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పేపర్ లీకేజీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణ యాలు విద్యార్థుల జీవితాలను దెబ్బ తీస్తున్నాయి. గతంలో 11 పేపర్లుగా కొనసా గుతున్న టెన్త్ పరీ క్షల విధానాన్ని 90శాతం సిల బస్‌తో ఆరు పేపర్లకు కుదించ డం ఇప్పటికే ఒత్తిడి తీసుకుని వచ్చిం ది, ఈ లీకేజీ ఘటనతో విద్యా ర్థులో మరింత గందరగోళం నెలకొందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ కార్యాయం, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాద్
సంక్షిప్త టెండర్
నెం.HDS/GHS/2023/1016, తేది: 01.04.2023
నమోదిత, పేరొందిన, లైసెన్సు కలిగిన ఏజెన్సీల నుండి రోగులకు ఆహార సరఫరా సేవలకు సీలు టెండర్లు కోరబడుతున్నవి. నిర్దిష్ట వివరణలు, నియమ నిబంధనలను సూపరింటెండెంట్ కార్యాలయం, HDS సెక్షన్, గాంధీ ఆసుపత్రి నుండి పొందవచ్చును. టెండర్ విక్రయం : 03-04-2023 నుండి 17.04.2023 వరకు. టెక్నికల్ బిడ్ తెరువునది: 18.04.2023 మ.12.00గం. ఫైనాన్షియల్ బిడ్ తెరుచుట: 18.04.2023 మ.2.30గం.
సం/- సూపరింటెండెంట్, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాద్.
DIPR.No. 4038-DP/CL/Advt/1/2022-23 తేది: 03.04.2023


## వేలంలో ఉంచిన సింగరేణి గనులు మళ్లీ మాకే అవకాశం

### సంస్థ సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వేలంలో ఉంచిన సింగరేణికి సంబంధించిన నాలుగు గనులు కూడా తిరిగి తమకే కేటాయించే అవకాశం కన్పిస్తోందని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందుకు ఒడిశాలోని నైనీ, కొత్తగూడెం, ఇల్లందు, గోలేటి గనుల నుండి తీసే 104 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి కీలకం కానుందన్నారు. నైనీ బ్లాక్‌లో ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు, వచ్చే రెండేళ్లలో 150 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తామని చెప్పారు. కొత్తగూడెం ఓపెన్ కాస్ట్‌లో 30 లక్షల టన్నులు, ఇల్లెందు జేకే ఓసి విస్తరణ గని నుండి కనీసం 10 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలన్నారు. రానున్న మూడేళ్లలో 800 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తితో పాటు, 50 వేల కోట్ల లావాదేవీలను సాధించేందుకు వీలుంటుందని వివరించారు. కాగా మరో ఐదేళ్లలో ప్రైవేటు బొగ్గు ఉత్పత్తి సంస్థలతో ప్రభుత్వ రంగ సంస్థలకు గట్టి పోటీ తప్పదని, దీన్ని అధిక మించేందుకు ఉత్పత్తి వ్యయం తగ్గించి, ఉత్పాదకత పెంచుకోవాలన్నారు.

## ఎస్ఎస్‌సి కార్యాలయాన్ని ముట్టడించిన ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పదవి తరగతి పరీక్షా పత్రం లీకేజీపై సమగ్రమ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్‌సి కార్యాలయాన్ని ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నేతలు ముట్టడించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, బలమూరి వెంకట్‌ల నేతృత్వంలో బోర్డు కార్యాలయాన్ని ముట్టడించారు.

ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి బోర్డును ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు ఉన్న చెట్టుకు టిఆర్ఎస్ దిష్టిబొమ్మలను ఉరివేసి నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఈ విషయంలో విచారణ జరిపి దోషులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సి కార్యాలయాన్ని నేతలు ముట్టడించడంతో ఒక్క సారిగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి సంబంధించి బోర్డు, గేట్లను ధ్వంసం చేశారు. అనంతరం వారి పోలీసులు అరెస్టు చేసి ఆబిడ్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# ప్రభుత్వ బడిలో విషాదం

## కరెంటు షాక్‌తో 4వ తరగతి బాలిక మృతి

### పూడూరు మండలంలో దుర్ఘటన



**పూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మంచన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. పాఠశాల యాజమాన్యం నిర్లక్షంతో బాత్రూంకోసం వెళ్లిన విద్యార్థినికి విద్యుత్తు షాక్ తగలడంతో, చికిత్స కోసం పరిగికి తీసుకు వెళుతుండగా మర్గమధ్యలో మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చెన్‌గోముల్ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఈ సంఘటను సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పూడూరు మండలం పరిధిలోని మంచన్‌పల్లి గ్రామానికి చెందిన మంగలి నర్సింలు అనేవ్యక్తి వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. అయితే చిన్న కుమార్తె ధీక్షిత (10) స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. ఒంటిపూట బడులు ఉండడంతో రోజు మదిరిగానే సోమవారం ఉదయం ఇంట్లోచెప్పి బడికి వెళ్లింది. విశ్రాంతి (డ్రిల్)సమయంలో సుమారు 10;10గంటలకు తోటి విద్యార్థులతో కలిసి బాత్రూంకోసం వెళ్లగా, బాత్రూంకు తాళంవేసి ఉండడంతో పక్కనే ఉన్న పాఠశాల భవనాల మధ్యన ఉన్న గల్లీ (సందు)లోకి వెళ్లింది. అయితే పాఠశాలకు విద్యుత్తు సౌకర్యార్థం స్తంభం నుండి తీసుకున్న సర్వీసు వైరుకు సపోర్టుగా ఉండే జిఎ (ఇనుప)వైరు తెగి భూమిపై పడింది గమనించని ధీక్షిత ప్రమాదావషత్తు తాకడంతో విద్యుత్తు షాక్‌కొట్టింది. దీంతో ఈ విషయాన్ని గమనించిన తోటి విద్యార్థినిలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కు తెలుపగా, విద్యుత్తు షాక్‌నుండి విడిపించే ప్రయత్నం చేస్తున్న సందర్భంగా అతనుకూడా షాక్‌కు గురై స్వల్ప గాయాలు అయ్యాయి. కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న దీక్షిత (10)ని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులతో కలిసి చికిత్స నిమిత్తం పరిగి ఆసుపత్రికి తరళించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీందో పాఠశాల యాజమాన్యమే తమ బిడ్డ మృతికి కారణమని విద్యార్థిని బంధువులు ఆరోపించారు. మృతి చెందిన విద్యార్థిని తండ్రి నర్సింలు పిర్యాదు మేరకు కేసనమోదు చేసుకొని, పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్నిపోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించినట్లు చెన్‌గోముల్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

పూడూరు మండలం మంచన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన ధీక్షిత బంధులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు ఉన్నతాధికారులు పరామర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ రేణుకాదేవి, ఎంఈఓ హరిశ్చంద్ర, పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సిఐ వెంకట్రామయ్య మాట్లాడుతూ జరిగిన సంఘటపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇంచారు.

## అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఉషారాణి

### రమణకుమార్‌కు మోడల్ స్కూళ్ల అదనపు డైరెక్టర్‌గా బాధ్యతలు

### పాఠశాల విద్య శాఖలో అడిషనల్ డైరెక్టర్ల బదలీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పాఠశాల విద్య శాఖలోని అడిషనల్ డైరక్టర్లను బదలీ చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అడల్ట్ ఎడ్యుకేషన్ డైరక్టర్‌గా పనిచేస్తున్న ఎస్ విజయలక్ష్మిబాయిని బదలీ చేసి.. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డైరక్టర్ బాధ్యతలు ఇచ్చారు. మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఉషారాణికి అడల్ట్ ఎడ్యుకేషన్ డైరక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రటరీగా ఉన్న రమణ కుమార్‌కు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇక ప్రస్తుతం సెలవులో ఉండి ఎస్ఐఈటీ డైరక్టర్‌గా బాధ్యతలు చూస్తున్న ఏ కృష్ణారావుకు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన సెలవులు ముగించుకొని విధుల్లో చేరగానే ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌గా విధులను నిర్వరిస్తారని పేర్కొంటూ పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.


సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.S. లిమిటెడ్
టెండరు ప్రకటన 01/2023-24 (ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన)
TSSPDCL వారు 1) మెటీరియల్ సరఫరా, 2) సివిల్ వర్కులు, 3) Cat-IX సరఫరా యొక్క 54 KW ... TSREDCO ... 63 KVA DTR ... 1 నెం.3Ph LT CT మీటర్లు 55 KW 3) CBD ... CM ... 11 KV ... 5వ RMU, 4) ... 3Ph CT మీటర్లు 50 KW ... 11 KV 185 ... AB ... 11 KV 3x185 ... www.tssouthernpower.com ...
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, బంజారాహిల్స్ సర్కిల్
DIPR.No.14173-PP/CL/Advt/1/2022-23, తేది: 03.04.2023

వార్త

చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.

-రోష్ ఫోకాల్డ్

# అన్నదాతకు అడుగడుగునా కష్టాలే!

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా ఇతరరంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచిన పరిస్థితులు నుంచి బయటపడలేకపోతున్నాడు. గత రెండు, మూడు వారాలుగా దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లు, వ్యవసాయరంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరంతో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు. అకాలంలో కురుస్తున్న ఈ వర్షాలు, ఈదురుగాలుల హోరుకు పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడలాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వేలాది చెట్లు నేలమట్టమయ్యాయి. ఉత్తరభారతదేశంలోని కొన్ని రాష్ట్రాలతోసహా తెలుగు రాష్ట్రాలపై ప్రకృతి కన్నెర్ర చేసిందని చెప్పొచ్చు. వ్యవసాయరంగానికి జరిగిన నష్టాన్ని ఇప్పటికీ స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మార్చి నుండే వర్షాలు ఏమిటి?ఇప్పుడే కాదు జనవరి, ఫిబ్రవరిలో కురుస్తున్న వర్షాలతో కూడా పండ్ల తోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడే వర్షాలు రావడంతో చాలా వరకు రాలిపోయాయి. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడుపడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై ప్రతాపం చూపుతున్నాయి. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోనని పిస్తున్నది. రుతువులు,వాటిని బట్టి కాలాలు, వాటికనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. అటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగా చేసేవి. రైతులు తమ అనుభవాలను బట్టి ఏ పంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫాన్లు ఏర్పడడం కొత్తకాదు.వాటివల్ల భారీ వర్షాలు కురవడం, జనజీవనం అతలాకుతలం అవడం రైతులకు అనుభవమే. కానీ ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో రోహిణికార్తె ముందోవెనుకో వడగండ్ల వానలు, గాలిదుమారాలు వచ్చి పంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి, రెండు వారం లోపుగా ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖ కానీ, ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు అకాల వర్షాలు మార్చి నుండే మొదలవుతున్నాయి. అసలు సాధారణ వర్షాల రాకపోకల గురించి ఖచ్చితమైన అంచనావేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి కొద్దిరోజుల ముందు మాత్రమే హెచ్చరించగలుగుతున్నది. కానీ పంటలన్నీ పొలంలో ఉంటేరైతులు చేయగలిగిందేమీ ఉండదు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈ వర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. మరొకపక్క ఉష్ణోగ్రతలు పరాకాష్ఠకు చేరుకుంటున్న సమయంలో ఈ వర్షాలు సృష్టించిన బీభత్సానికి వేలాది ఎకరాల్లోనే పంటలు నీటి పాలైపోయాయి.ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మరో ఐదారువారాల్లో పంట చేతికి వస్తుందనుకున్న ఈదశలో పంటలు నీటిపాలుకావడంతో రైతుల వేదన వర్ణనాతీతంగా ఉన్నది. ఒక్క వరి ధాన్యమే కాదు. మొక్కజొన్న, మిర్చిలాంటి పంటలతో పాటు మామిడి తోటలకు అపారనష్టం జరిగింది. అంచనావేసేందుకు అధికారవర్గాలు రంగంలోకి దిగాయి. మరో వారం రోజులు అయితే తప్పస్పష్టమైన అంచనాలు ఉండే అవకాశాలు లేవు. అయితే తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. ఇదికొంతలో కొంత ఊరటనే చెప్పొచ్చు. ఎన్నిరాయితీలు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా దేశంలో రైతుల ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. పాలకుల వైఫల్యాలను, స్వామినాథన్ కమిషన్ ఎన్నడో ఎండగట్టింది. ఎన్నో సిఫారసులు చేసింది. అవి నేటికీ అమలు కాలేదు. అయ్యే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అరవైశాతంపైగా వ్యవసాయం పైనే ప్రజలు ఆధారపడి ఉంటే అందులో అధికశాతం పంటలు వర్షాధారంగానే పండుతున్నాయి. ఎన్నో దేశాల్లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, యంత్రాలు, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిసాగు పద్ధతులను మార్చి దిగుబడులను ఇబ్బడి ముబ్బడిగా పెంచుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో దశాబ్దాల నాటి పాత పుచ్చిపోయిన విధానాలతో కాలం గడుపుతున్నారు. దేశంలో పరిశోధన సంస్థల్లో వందలాది పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీచేయడం లేదు. అవసరం మేరకు నిధులు ఇవ్వడం లేదు. ప్రభుత్వాలకు నచ్చిన జనాకర్షణ పథకాలను మాత్రమే అమలుచేస్తూ నాణ్యమైన విత్తనాలు పంట సాగుకు ఖర్చు తగ్గించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వనంతకాలం వ్యవసాయంలో దిగుబడులు పెరిగే అవకాశమే లేదు. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను గ్రహించాలి. రైతులను ఆదుకునేందుకు నిర్మాణాత్మకమైన ఆచరణయోగ్య మైన పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయరంగంలో సమగ్ర మైన మార్పులు తీసుకురాకపోతే కష్టనష్టాలు భరించలేక రైతులు 'కాడి' కిందపెట్టే పరిస్థితులు ఇంకెంతో దూరం లేవు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

నియంతృత్వంతోసహా ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.



న్యూమాన్

# ప్రజావాక్కు

## ఆందోళనలో వ్యవసాయం

డెబ్బై శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మన రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగువిస్తీర్ణం దిగుబడులు,గణనీయంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికే పనుల్లేక, బతుకుతెరువు కోసం గ్రామాలకు గ్రామాలు వలసబాట పట్టాయి. మరోవైపు ఆశ చావక పొలాలను బీడు పెట్టడం ఇష్టం లేక సాగు చేసిన రైతులు దిగుబడులు తగ్గి, గిట్టుబాటు ధరలభించక రుణాల ఊబిలో కూరుకుపోయిబలవన్మరణాలకు పాల్పడుతున్నారు.ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడే లేడు. పరిస్థితి దయనీయంగా ఉన్నా పాలకులకు సమస్యలపై దృష్టి సారించడం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. పాలనపై, సమస్యలపై అవగాహన, బాధ్యలేని పాలకులకు తప్పుడు సమాచారం ఇస్తూ సమస్యలను మరింత జటిలం చేస్తున్నారు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

## ఇది మరీ విడ్డూరం

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నుంచి పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులు రాకపార్టీ కార్యకర్తలు గగ్గోలు పెడుతుంటే మంత్రి సురేష్ 2024లో మనమే అధికారంలోకి వస్తాం, అప్పుడు మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం అని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. పాలకుల మాటల మీద నమ్మకం లేకే ప్రతి ఒక్కరూ బిల్లుల కోసం న్యాయస్థానాల నాశ్రయించడం రివాజు అయింది. ఇప్పుడు ప్రభుత్వ పనులు చేయడానికి ఎవరూ ముందుకు రాని దుస్థితి నెలకొంది. 2024లో వచ్చే బిల్లులకు ఇప్పుడుఎవరైనా ముందుకు వచ్చిపనులు చేస్తారా? నవ్విపోదురుగాక, నాకేటిసిగ్గు అన్న చందంగా ఉంది మంత్రుల తీరు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించేషాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నా ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులోపడి వారిమీద చర్యలు తీసుకోవడంలేదు. తూనికలు, కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘా వేయాలి.కేసులు

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రాజధానిపై సమీక్షించుకోవాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైకాపా నాయకులు ఓటమిపై సమీక్షించుకుంటామని ఒకరి తర్వాత మరొకరు ప్రకటనలు ఇస్తున్నారు. అయితే సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్షించుకుంటామంటూనే మూడు రాజధానులపై వెనుక్కు తగ్గేది లేదంటున్నారు. ఇదే సందర్భంలో ఇటీవలే పార్టీలో చేరి, ఎమ్మెల్సీగా గెలుపొందిన జయమంగళ వెంకటరమణ నిన్నటి వరకు అమరావతి ఉద్యమంలోనే ఉన్నాననీ, అమరావతే రాజధానిగా జగన్‌ను ఒప్పిస్తానని చెప్పారు. ఓటమిపై సమీక్షించుకుంటామంటున్న వైకాపా నేతలు ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందనినమ్మబలికి ఇప్పుడు మాటలుమార్చడం వలన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న నిజాన్ని గుర్తెరిగి ముఖ్యమంత్రి ఒప్పిస్తే ఎంతో కొంత నష్ట నివారణకుఅవకాశంఉంటుంది.రానున్నఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

## మంత్రి వ్యాఖ్యలు సబబుకాదు!

ఆరు లక్షల కోట్లు తీసుకువచ్చి అమరావతి గోతుల్లో పోయాలా అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించడం సరికాదు. నాలుగు సంవత్సరాలుగా అక్కడ గోతుల్లో కూర్చునే పాలన చేస్తున్నారా? రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా మంత్రి ఇలా బాధ్యతారాహిత వ్యాఖ్యలు చేయడం వారికి వ్యవస్థల పట్ల ఏ మాత్రం గౌరవం లేదన్నది స్పష్టం అవుతున్నది. లక్షల కోట్లరూపాయలు అప్పు తీసుకువచ్చి ఎవరి గోతుల్లో పోశారు మంత్రిగారు చెప్పాలి?ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయానికి ఈ రకమైన పెడసరి అహంకార ధోరణే ప్రధాన కారణం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## టెకీలకు నివాస భద్రత కల్పించాలి

ఆర్థిక మాంద్యం కారణంగా విదేశాలలో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలను దేశం కూడా వదిలిపొమ్మని కంపెనీలు ఉత్తర్వులు ఇస్తున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబార కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు. రేపనే రోజు ఎలా ఉండబోతోందన్న ఆందోళన వీరిలో నెలకొంది. వీరందరి జీవిత భద్రత దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఆయా దేశాధినేతలపై ఒత్తిడి తీసుకువచ్చి భారతీయులకు జీవిత భద్రత కల్పించాలి. వీరు కట్టే పన్నులతో ప్రభుత్వ ఆదాయం విశేషంగా పెరుగుతుందని తెలిసి అమెరికా వీరికి వీసాలు ఇస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాహుల్ అనర్హత ప్రజాస్వామ్య సమ్మతమేనా?

ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు.

**తిరునావారి శేషు**

ప్రజాస్వామిక దేశాలలో ప్రజలకు వారువేసే ఓటుకి ఎన్నికల వేళ అత్యంత విలువ ఉంటుంది. అలాగే పార్లమెంట్‌కి అది రూపొందించే చట్టాలకి పార్లమెంటు సభ్యులకు అత్యంత గౌరవం ఉంటుంది. కాబట్టే ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టే సమయంలో వారిపై అనర్హత వేటు వేసే విషయంలో వ్యవస్థలు నిబంధనలకు లోబడి ఆచితూచి అడుగులు వేసిన సందర్భాలను చూశాం. కొన్ని సందర్భాల్లో పార్టీ ఫిరాయించిన పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టని ఉదంతాలను కూడా చూస్తూనే ఉన్నాం.కానీ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పరువు నష్టం కేసుకు సంబంధించిన తీర్పు వెలువడడం రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాలు శిక్షపడటంతో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం, దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. 2019 కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కోలార్ రాజకీయ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ దేశంలోని లలిత్ మోడీ, నీరవ్‌మోడీ, లాంటి ముగ్గురు దొంగలు దేశ సంపదను కొల్లగొడుతున్నారని మాట్లాడడం జరిగింది. ముగ్గురు మోడీలు దేశ సంపదను దోచుకుంటున్నారనే వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని తన ఇంటి పేరుని కులాన్ని కించపరిచే విధంగా రాహుల్‌గాంధీ మాట్లాడారనే అభియోగాలను మోపుతూ గుజరాత్ మాజీమంత్రి సూరత్ బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ సూరత్ కోర్టులో 2019లో పరువు నష్టం దావా వేయడం జరిగింది. నాలుగు సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత సూరత్ కోర్టు చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ తీర్పునిస్తూ ఈ కేసులో రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల శిక్షతోపాటు 15వేల రూపాయల జరిమానాన్ని కూడా విధించడం జరిగింది. మార్చి 23నాడు వచ్చిన తీర్పు నేపథ్యంలో మార్చి 24 నాడు లోక్‌సభ సెక్రటరీ 1051 ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 8ని అనుసరించి వయనాడ్ లోక్‌సభ సభ్యుడైన రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లుగా రాబోయే ఎనిమిది సంవత్సరాలలో ఏ ఎన్నికలలో పోటీ చేయరాదు అనే ప్రకటనను విడుదల చేశారు. 1951 ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారంగా చట్టసభలకి ప్రాతినిధ్యం వహించే ఏ సభ్యుడికైనా రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు శిక్షపడితే వారిపై అనర్హత వేటుపడటంతోపాటు చట్టసభలో తమకున్న సభ్యత్వం రద్దు అయిపోతుంది. భారతదేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన గాంధీ కుటుంబం నుండి ఇందిరాగాంధీ రాహుల్ గాంధీల లోక్‌సభ సభ్యత్వాలు రద్దు కావడం, వారిపై అనర్హత వేటుపడటం యాదృచ్ఛికంగానే కనపడుతుంది. 1971లో 5వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ



352 లోక్‌సభ స్థానాలు గెలిచి ఘనవిజయం సాధించింది. కానీ రాయబరేలి లోక్‌సభ స్థానం నుండి ఇందిరా గాంధీపై పోటీ చేసి లక్ష ఓట్లకుపైగా తేడాతో ఓడిపోయిన సంయుక్త సోషలిస్టు పార్టీ (రామ మనోహర్ లోహియా) అభ్యర్థి రాజ్ నారాయణ ఎన్నికలలో ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడటం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం ఓటర్లను ప్రలోభ పెట్టడం ద్వారా గెలుపొందారు. కాబట్టి ఆమె ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ కేసును విచారించిన జస్టిస్ జగన్మోహన్‌సిన్హా 1975లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు తనపై వేసిన అనర్హత వేటు అనంతరం దేశంలో ఎమర్జెన్సీ విధింపునకు పరిస్థితులు దారితీశాయి. ప్రస్తుతం భారతదేశ రాజకీయాలలో పార్టీల మధ్య నాయకుల మధ్య అంశాల ప్రాతిపదికపైన సమస్యలను ఎత్తిచూపే విమర్శలు జరగడం లేదు. నాయకులు వ్యక్తిగత దూషణలు విమర్శలకే పరిమితం అవుతున్నారు. కులం, మతం, వర్గం ప్రాతిపదికగా సమాజాన్ని చీల్చి ఓట్లు పొందే రాజకీయ వ్యూహాలు రూపొందించుకుంటున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో మోడీలపై చేసిన వ్యాఖ్యలు కులం, వర్గపరంగా ఉద్దేశపూర్వకంగా చేశారా లేదా రాజకీయ విమర్శగానే చూడాలా అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు తీర్పుని తప్పుపట్టలేం. కానీ కోర్టు తీర్పు మాత్రమే ఇవ్వలేదు. ఆ తీర్పుకి వ్యతిరేకంగా హైకోర్టులకు వెళ్లే అవకాశాన్ని కూడా రాహుల్ గాంధీకి కోర్టు ఇచ్చింది.అంతేకాదు రాహుల్‌కి విధించిన శిక్ష అమలులోకి రాలేదు. అరెస్టు కాలేదు. అయినా రాహుల్ గాంధీపై ఆగమేఘాలపై అనర్హత వేటు ఎందుకు వేశారనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. అదానీ విషయంలో సమాధానం చెప్పలేని స్థితిలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడంలో తాత్సారం చేస్తున్న వేళ బ్రిటన్ పార్లమెంట్‌లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో భారత ప్రజాస్వామ్యంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో మాట్లాడనివ్వకుండా అడ్డుపడటం రెండవ జోడోయాత్రకి సమాయత్తమవుతున్న తరుణంలో కోర్టు తీర్పుని అడ్డంపెట్టుకొని హడావిడిగా రాహుల్ గాంధీపైన అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యం హర్షించదగకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు. ●

# ఇండో,చైనాల మధ్య అమెరికా దౌత్యం ఫలిస్తుందా?


**డాక్టర్ ఆసయ్య, ఐఐఎస్**

ఇండియా,చైనాలు సరిహద్దుల సమస్య మీద యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి. ఈ రెండు దేశాలు ఆసియా ఖండం మీద ఆధిపత్యానికి పోటీ పడుతున్నాయి. చైనా ఐక్యరాజ్య సమితిలో రెండో అగ్రరాజ్య హోదాకు ప్రయత్నం చేస్తుంది. అందుకు ఇండియా అడ్డుపడుతుందని అనుమానిస్తుంది. ఎందువలనంటే అమెరికాకి ఆసియా ఖండంలో ఆధిపత్యం నెలకొల్పేందుకు సహాయపడుతుందని,రాబోయేరోజుల్లో ప్రపంచ వ్యవహారాలన్నీ ఆసియాఖండ దేశాలే నిర్ణయిస్తాయని హెన్స్ మార్గెండో అప్పట్లో చెప్పారు. ఆ రీతిలో ఆసియా ఖండ ఆధిపత్యం కొరకు చైనా, అమెరికాలు పోటీపడుతున్నాయి. చైనా తన ఆధిపత్యాన్ని తైవాన్, హాంకాంగ్, ఇండోపసిఫిక్ దేశాల మీద నెలకొల్పుకునేందుకు ప్రయత్నాన్ని జపాన్, ఆస్ట్రేలియా, అమెరికాలతోపాటు ఇండియాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇండియా ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కొరకు చేసే ప్రయత్నంలో అమెరికా, రష్యా, బ్రిటన్ ఫ్రాన్సులు అంగీకరించితే చైనా అందుకు విముఖతను తెలుపుతూ తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తుంది. ఈ మధ్య ఉక్రెయిన్‌పై రష్యాదాడులు, యుద్ధం గత 13 నెలలుగా కొనసాగుతుంది. దానితో పశ్చిమ తూర్పుదేశాలు అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇండియా ఉక్రెయిన్‌పై రష్యాయుద్ధంలో తటస్థ వైఖరి అవలంబిస్తున్నదనే పేరుతో రష్యా నుండి ఆయిల్, ఇతర ఉత్పత్తులను విస్తారంగా దిగుమతి చేసుకొంటుంది. దీనితో అమెరికా, ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలను రష్యా పట్ల అమలు చేస్తుంటే ఇండియా మాత్రం పాటించడం లేదు. అమెరికా ఇండియాను రక్షించేందుకు చైనాను అదుపులో ఉంచేందుకు క్వాడ్ దేశాల ఒప్పందాన్ని కుదుర్చి ఇండో, పసిఫిక్ ప్రాంతాన్ని అమెరికా కాపాడుతుంది. ఇండియా మాత్రం అమెరికాకు పూర్తిగా సహకరించకుండా మధ్యయమార్గాన్ని అవలంబిస్తూ ఇండియా రెండు పడవలపై స్వారీ చేసినట్లు అటు అమెరికా, ఇటు రష్యాల మధ్య లౌక్యంగా వ్యవహరిస్తుంది. ఇది అటు అమెరికాకు సంతృప్తిగా చేయడం లేదు. ఇటు పూర్తిగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఖండించడం లేదు. అమెరికా మాత్రం రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఇండియాతో వ్యాపార, వాణిజ్యం ఎగుమతులు, దిగుమతుల ద్వారానే రష్యా ఆర్థికంగా నిలదొక్కగలుగుతుందని అంటుంది. ఇండియాతోపాటు చైనా రష్యాకు యుద్ధానికి కావలసిన న్యూక్లియర్ ఆయుధాలు, డ్రోన్లు సరఫరా చేస్తుందని అమెరికా ఆరోపిస్తుంది. చైనా ఎగుమతులు ఐరోపా దేశాలకు నిలిచిపోయి వ్యాపారం నష్టపోతుంది. మరోవైపు అమెరికాను ఎదుర్కొని చైనా తన ఆధిపత్యాన్ని నిరూపించుకొనేందుకు ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో చైనా ఇండియాను నిలకడగా ఉండి తను అమెరికా కు మద్దతునీయకుండా ఇండియా సరిహద్దులలో అలజడులు సృష్టించుతూ ఇండియాను ఆర్థికంగా ఎదగకుండా చేస్తుంది. చైనా ఇండియాను కబళించేందుకు 1962లో ప్రయత్నించి విఫలమయింది. తరచూ ఇండియా సరిహద్దులలో అలజడి సృష్టించుతూ స్ట్రాటజిక్ ప్రాంతాలను ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తూనే ఉంది. ఇండియా చుట్టూ దేశాలన్నింటిని తన ఆధీనంలో పెట్టుకొంది.అంతేగాక చైనా ఉగ్రవాదులకు ఆర్థికంగా, ఆయుధాల సహాయాన్ని అందించుతూ ఇండియా సరిహద్దులలోఆజాద్ కాశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని ఇండియాకు వ్యతిరేకంగా ప్రోత్సహిస్తుంది. కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీయాలనే లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో తూర్పున ఉన్న భూభాగాన్ని చైనా మాదేనని సైనిక దాడులను చేసింది. కాని ఇండియా వాటిని తిప్పికొట్టింది. అప్పటి నుండిచైనా ఇండియాను ఊపిరాడకుండా చేస్తూ తను ఆర్థికంగా పటిష్టంకాకుండా చూస్తుంది. ఇండియా, చైనా వ్యాపార ఎగుమతులు 2020 నుండి పడిపోయాయి.ఇండియా చైనా యాప్‌లను నిషేధించింది. చైనా ఎపిడమిక్ సృష్టించగా కరోనా-19ని చాకచక్యంగా భారత్ ఎదుర్కొంది.చైనా ఇండియా పాలకులతో అధికార పార్టీతో తగిన సంబంధాలు ఉండటం వలన ఇండియా చైనాను పూర్తిగా వదలి అమెరికాను సమర్థించడంలేదు.ఒకవేళ చైనా ఇండియాపై యుద్ధానికి దిగితే భారత్ సహాయంగా ఉండేది అమెరికానే కదా! ●

# నిరుద్యోగులకు న్యాయం చేయండి..

**కొర్ర ఈశ్వర్‌లాల్**

తెలంగాణ వస్తే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలను నాలెడ్జ్ హబ్‌గా చేస్తామన్నారు, అన్ని యూనివర్సిటీలకు వేలు, వందల కోట్ల నిధులను సమకూరుస్తామన్న మాటలు ఏమైనాయి. యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ కాక, విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో మిలటరీ తరహాలో భోజనం, దేశంలోనే ఉన్నత విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామనే మాటలు నీటి మీద రాతలేనా?కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నవనిర్మాణంలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలి. కేవలం రాజకీయ నాయకులతోనే మార్పు సాధ్యంకాదు. ఏ ప్రాంతం, ఏ దేశ అభివృద్ధి, ఉన్నత ప్రమాణాలతో, గౌరవంగా జీవించాలంటే మూలం అక్కడి విద్యా వసతులు, ప్రమాణాలపైనే ఆధారపడి భవిష్యత్ అభివృద్ధి, ప్రగతి నిర్మాణం అవుతుంది అనేది పచ్చి నిజం.వెళ్లగొట్టబడి, విడిపోయిన ఆంధ్రరాష్ట్రంలో గ్రూప్ 1,2,3,4, రెండు,మూడుసార్లు, డిఎస్సీ మూడుసార్లు, నాలుగు లక్షల మంది గ్రామ వలంటీర్స్, గ్రామ సచివాలయ పేరిట 1,50,000 మంది పంచాయతీ సెక్రెటరీ, ఇతర ఉద్యోగాల భర్తీతోపాటు జె.ఎల్.,డి.ఎల్ లెక్చరర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేకుండా సవ్యంగా సకాలంలో ఉద్యోగాల భర్తీ జరిగి ఉద్యోగాలు పొంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగలు జరుపుకుంటే దేశంలో ఏ నిరుద్యోగికి రాని,లేని కష్టాలు ఎవరు అనుభవించని బాధలు ఇక్కడ ఉన్నాయి. అప్పు చేసి మరి పప్పు కూడు తింటున్న చందంగా, దినదిన గండంగా ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో అన్ని రకాల పరీక్షలు, నిరీక్షణలతో తెలంగాణ నిరుద్యోగులు నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారు. తెలంగాణలో నిరుద్యోగులు కడుపు మాడ్చుకొని, ఎక్కడ ఉపఎన్నికలు జరిగితే మొదటి వరుసలో ఉంటూ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి పోరాడి, లాఠీల దెబ్బలు, తూటాలు, కేసులు, టియర్ గ్యాస్ బాధలు, గాయాలు, రక్తపు చుక్కల ధారలు, పారించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను చాటి త్యాగాలకు ప్రతిరూపంగా నిలిచిన విద్యార్థి నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారి మానసికంగా, శారీరకంగా, మనోవేదన, తీవ్ర ఆవేదన, సంఘర్షణకుగురై నమ్మిన నాయకులు మాకు ఏదో చేస్తారని తలచి నిస్వార్థంగా ఉద్యమాలు, పోరాటాలు చేసిన నిరుద్యోగులను నట్టేట ముంచి,ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో త్యాగాల తెలంగాణలో నిరుద్యోగుల బాధలు వర్ణనాతీతం. 15సంవత్సరాల నుండి కష్టాలు, నష్టాలు, కన్నీళ్లు, చావులు, త్యాగాలు మాత్రమే నిరుద్యోగులకు మిగిలి రాజకీయ నాయకుల ఆస్తులు అంతస్తులు పెంచుకుంటూ సకల భోగాలు, దేశంలోనే అత్యధికంగా జీతాలు పొందుతున్న ప్రజా ప్రతినిధులు దర్జాగా, ఆనందంగా, సుఖసంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడుపుతూ ఉంటే ఆస్తులు, పాస్తులు లేని రోజు కూలీనాలి చేసుకుని పస్తులతో బతికే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల విద్యార్థులు, నిరుద్యోగుల కుటుంబాలు హారిగోస ఎవరికి కనపడదు, వినపడదు. కనిపించినా కూడా ఓట్లు వేసేటప్పుడు మరీ మరీ గుర్తుతెచ్చుకొని ప్రలోభాలు పెట్టి గద్దెనెక్కడం,ఆతర్వాత మాత్రం నడిసముద్రంలో వదిలేసిన నావలా ఉంది పరిస్థితి. నిరుద్యోగుల జీవితాలకు గ్యారెంటీ లేకుండాపోయింది. ఇది న్యాయమా, ధర్మమా ఆలోచించండి. ప్రభుత్వం నమ్మి తాళాలు ఇచ్చిన టియస్‌పియస్సీ బోర్డు ఛైర్మన్, సభ్యులు, కార్యదర్శి, అధికారులు 30లక్షల నిరుద్యోగుల నమ్మకాన్ని నాశనం చేశారు. దండుపాళ్యం బ్యాచ్‌ల పేపర్లు అమ్ముకొని నిరుద్యోగులను



నట్టేటా ముంచారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నా పిల్లికి బిచ్చమేసినట్లుగా 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తాం, భర్తీ చేస్తామంటే పంటికింద బాధను దిగమింగి ఏజ్‌బార్ అవుతున్న నిరుద్యోగులు నమ్మకంతో చదువు మొదలెడితే ప్రభుత్వం నియమించి వాళ్ల సంతలో కూరగాయల అమ్మకం కన్న హీనంగా తెలంగాణ నిరుద్యోగుల నమ్మకానికి వెన్నుపోటు పొడవడం కాదా. ఇంకా ఎంతమంది బలిదానాలు కావాలి. తెలంగాణ నిరుద్యోగ బాధలు చూసి రాక్షసుల మనసు కరిగి మానవత్వంతో న్యాయం చేసే వారేమో. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు ఇవన్నీ మరిచిపోయినట్టు ఉన్నారు. ఆంధ్ర పాలకులే నయానో, భయానో ఉద్యోగాలు భర్తీచేసేవారు. స్వరాష్ట్రంలో నిరుద్యోగులు ఎవర్ని అడగాలో ఎక్కడ పోయి తమ గోడును చెప్పుకోవాలో అర్థంకాని వింత పరిస్థితి. తెలంగాణ వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయని, భర్తీ చేసుకుందామని నమ్మబలికి ఉద్యమం పతాక స్థాయిలో ఉన్నప్పుడు నోటిఫికేషన్లు ఇస్తామంటే నోటిఫికేషన్లను ఆపారు.రాష్ట్రంలో విలువలతో జీవించే విద్యావంతులు,ప్రొఫెసర్లు, నిజాయితీకి మారుపేరుగా నిలిచే వ్యక్తులు ఉన్నారు. వారితో కొత్త బోర్డును ఏర్పాటుచేసి మొదటగా నిరుద్యోగులకు నమ్మకం,భరోసా కల్పించాలి. నిరుద్యోగులకు ధైర్యం, భరోసా కల్పించే చర్యలు చేపట్టాలి. కానీ నిరుద్యోగుల ఆగ్రహానికి లోనుకాకండి.ఐదు రూపాయల భోజనం తింటూ, ఇరుకు గదుల్లో ఉంటూ, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ, పండగలు, పెళ్లిళ్లు చేసుకోకుండా ఎనిమిది సంవత్సరాలుగా వెయ్యికళ్లతో ఉద్యోగం కోసం లక్షలు పోసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలోఉంటూ ఎచ్చిపచ్చిగా ఉండే భోజనాన్ని తింటూ, అరగక అర్ధాకలితో పస్తులు ఉండి కంటినిండా నిద్ర కరవై, ఈ కష్టాలు కొన్ని రోజులే అని బాధలను దిగమింగి రాత్రనకా, పగలనకా కష్టపడుతూ సమస్యల సుడిగుండాన్ని అధిగమిస్తూ, ధైర్యంతో చదువుతూ ఎన్నో త్యాగాలుచేసి నేడు 80వేల ఉద్యోగాలలో ఏదో ఉద్యోగం సాధిస్తామనే నమ్మకంతో హైదరాబాద్ వచ్చిన నిరుద్యోగులకు అన్యాయం చేయకండి. నిరుద్యోగుల కడుపు కొట్టకండి. మళ్లీ కష్టాల పాలు చేయకండి. నిరుద్యోగుల తల్లిదండ్రుల నమ్మకాన్ని, గౌరవాన్ని, వారిని పోషించే ఆర్థిక శక్తిని, ఊరిలో గౌరవంగా జీవించే అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికే అలసిపోయారు,వారి సహనాన్ని పరీక్షించకండి.అలుసుగా తీసుకోకండి. నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ సక్రమంగా, పారదర్శకతతో నిర్వహించే వరకు ఉద్యమాలు, పోరాటాలు ఆపరు. ఉద్యమాలు చేయడం తెలంగాణ బిడ్డలకు కొత్తకాదు. దొంగలు అని తేలిన బోర్డుతో పరీక్షలు నిర్వహించే కన్నాబహిరంగ వేలం పాట వేసి అన్నిరకాల పేపర్లను ఉద్యోగాలను అమ్మేయడం ఉత్తమం. టియస్‌పియస్సీ కార్యాలయాన్ని డబ్బున్నవారికి, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ అభ్యర్థులు ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న వారికి అగ్రవర్ణాల నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలుఇచ్చే అడ్డాగా మార్చండి. తమ మీద పూర్తి నమ్మకంతో, నిజాయితీగా, విలువలకు కట్టుబడి, ధర్మబద్ధంగా, న్యాయంగా తనకు వచ్చే ఉద్యోగం చాలని, అడ్డదారులు తొక్కకుండా ఉన్నత శక్తిసామర్థ్యాలు, ఉన్నత విద్యార్హతలు కలిగి ప్రజాసేవ, రాష్ట్ర,దేశ సేవ చేయాలనుకునే వారిని పక్కన పడేయడం ఈ రాష్ట్ర నవనిర్మాణానికి,అభివృద్ధికి ఆటంకం అనే విషయం అర్థంకావడం లేదు. మంచివాళ్లని, ప్రగతిని ప్రోత్సహించండి. పారదర్శకతతో పాలించండి. దొంగలు ఎప్పుడూ దొంగదారులని, అడ్డదారులను వెతుకుంటూ అన్యాయాలకు పాల్పడుతూ అక్రమార్గంలో వక్రబుద్ధితో డబ్బు సంపాదనే యావగా జీవిస్తారనేది సత్యం. పరీక్షల నిర్వహణ ఆలస్యానికి,రిజిస్టర్ అయిన 30 లక్షల మంది నిరుద్యోగులందరికీ లక్షరూపాయల చొప్పున మొత్తం 30 వేల లక్షల కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. 2023 డిసెంబరు 31వరకు ఖాళీలుగా ఏర్పడే అన్నిరకాల పోస్టులను, ఇప్పటికే ఇచ్చిన, ఇవ్వబోయే నోటిఫికేషన్‌లతో కలిపి రీ నోటిఫికేషన్ ఇచ్చి అన్నీరకాల ఉద్యోగాలు భర్తీచేసి నిరుద్యోగులకున్యాయం చేయాలి. ఎన్నికల హామీ అయినా 3016 నిరుద్యోగుల భృతి తక్షణమే అమలు చేసి 2019 జనవరి నుండి బకాయిపడ్డ ప్రతి రూపాయి ప్రభుత్వం నిరుద్యోగులకు చెల్లించాలి. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు నిరుద్యోగ బంధుపథకం ప్రారంభించి స్వయం ఉపాధికి 20 లక్షల ఆర్థిక సహాయం అందించాలి. రాష్ట్రంలో నిర్వహించే ప్రతి పరీక్ష ఫలితాలను అభ్యర్థుల పేర్లు, మార్కులతో సహా వెబ్‌సైట్‌లో పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో పదివేల మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలను, కంపెనీలు స్థాపించాలి. ●

# మూడున్నర దశాబ్దాల కిందటి ఊచకోత కేసు కొట్టివేత

## మీరట్‌జిల్లా మాల్యానా ఘర్షణల కేసులో 39మంది విడుదల



**మీరట్(యుపి), ఏప్రిల్ 3:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లా మాల్యానాలో 36 యేళ్లకిందట 72 మంది ముస్లింల ఊచకోత కేసులో మొత్తం 39 మంది నిందితులను స్థానిక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 900 విచారణలు జరిపిన న్యాయస్థానం నిందితులే హత్యకుపాల్పడినట్లు సరైన ఆధారాలు ప్రాసిక్యూషన్ అందించలేదని పేర్కొంటూ తీర్పుచెప్పింది. మీరట్ అదనపు జిల్లా కౌన్సెల్ సచిన్‌మోహన్ మాట్లాడుతూ 39మంది నిందితులకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ అవసరమైన సాక్ష్యాలు అందించలేక పోయినందున వారందరినీ అదనపు జిల్లా న్యాయమూర్తి లఖ్వీందర్‌సింగ్ సూద్ నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలిపారు. 36 యేళ్లకిందటికేసులో మొత్తం 93 మంది నిందితుల్లో 23మంది చనిపోయారు. మరో 31 మందిని ఇప్పటివరకూ గుర్తించ లేకపోయారు. మీరట్‌జిల్లా మాల్యానాలో 1987 మే 23న మారణహోమం జరిగింది. ప్రొవిన్షియల్ సాయుధ కాన్‌స్టబులరీ భారీ బృందంతోపాటు వందలాదిమంది స్థానికులు తుపాకులు, కత్తులతో మాల్యానాలోకి ప్రవేశించారు. లోపల ఉన్నవారు ఎవరూ బయటకు పోకుండా ఆప్రాంతంలోని మొత్తం ఐదు ఎంట్రీపాయింట్లను బ్లాక్‌చేసి ఊచకోతకు తెగబడ్డారు. ఈ ఘటనలో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రత్యక్ష సాక్షులప్రకారం మరణం అన్ని వైపులా ఉప్పెనలా తరుముకొచ్చింది. పిల్లలు, మహిళలతో సహా ఎవరినీ విడిచిపెట్టలేదు. కాలిపోతున్న ఓచిన్నారిని రిక్షా మీద విసిరివేయగా తన ఇద్దరుపిల్లల్ని పట్టుకుని ఉన్న యువతి కాలిపోయిన మృతదేహం ఓ ఇంటిలో గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన 11 మందిని కాల్చి బావిలో పడేసినట్లు తెలిపారు. ఈ తీర్పుపై బాధితుల తరపున న్యాయవాది అల్లాద్దీన్‌సిద్దికీ విచారం వ్యక్తం చేసారు. విచారణలు కొనసాగుతున్న తరుణంలో ఇది ఆకస్మిక నిర్ణయం. 34 పోస్టుమార్టమ్‌లపై విచారణ జరగలేదు. నిందితుడిని క్రిమినల్‌ప్రొసీజర్‌కోడ్ 313 కింద విచారించలేదని మేం హైకోర్టులో అప్పీలు చేస్తామని తెలిపారు. అదనపు జిల్లా న్యాయవాది ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. నిందితులను నిర్దోషులుగా విడుదలచేయడానికి అనేకకారణాలుంటాయని, మొదట పోలీసులు నిందితుల గుర్తింపుపరేడ్‌నిర్వహించలేదని, రెండోదిపోలీసులు ఓటరుజాబితానుంచి యాధృచ్ఛికంగా 93పేర్లను ఉంచారని ఆరోపించారు. మారణహోమానికి ముందే చనిపోయినవారు ఇందులో ఉన్నారని, తర్వాత ఆప్రదేశంలో ఎలాంటి ఆయుధాలులేవన్నారు. అటుకోర్టు తీర్పు తమను షాక్‌కు గురి చేసిందని బాధితులు వాపోయారు. 1987లో జరిగిన ఊచకోతలో మొత్తం 39 మంది నిందితులను నిర్దోషులుగాప్రకటిస్తూ మీరట్‌లోని స్థానికకోర్టు ఇచ్చిన తీర్పును మాల్యానా నివాసితులు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించారు. ఈ తీర్పు విన్న తర్వాత రాత్రంతా నిద్రపట్టలేదని, పోరాటం సాగించాలనే సంకల్పం విఛ్ఛిన్నచేసిందని, యాకూబ్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కేసులో ఆయన కూడా ఒక పిటిషనర్‌గా ఉన్నాడు. మాల్యానా మారణకాండ జరగడానికి కొన్ని వారాలముందునుంచీ ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితులున్నాయని స్థానికులు చెప్పారు. 1987 ఏప్రిల్ 14వ తేదీ స్థానిక నౌచండి జాతర సందర్భంగా బాణాసంచాకాల్చడంలో డ్యూటీలో ఉన్న ఒక పోలీసు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు ముస్లింలు మరణించారు. మీరట్‌లోని హాషింపురా క్రాసింగ్ సమీపంలో జరిగిన మరో సంఘటన ఆగ్నికి ఆజ్యంపోసింది. ఒక మతపరమైన కార్యక్రమంలో సినిమాపాటలు ప్లేచేయడంపై హిందూ ముస్లింల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం ఘర్షణకు దారితీసి చివరకు దహనం, దోపిడీ, అల్లర్లకు కారణమైంది.

## మతఘర్షణలపై మోడీ, షా మౌనమెందుకు?

### కపిల్ సిబల్ సూటి ప్రశ్న



**పాట్నా, ఏప్రిల్ 3:** శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో పశ్చిమబెంగాల్, బీహార్‌లో తాజాగా చోటు చేసుకున్న ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. వీటిని పూర్తి స్థాయిలో నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దీనిపై కేంద్రం కూడా మౌనం వహిస్తోందని సోమవారం రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ఆరోపించారు. ఈ వ్యవ హారంపై ప్రధాని మోడీ, అమిత్ షాపై ఆయన విమర్శలు గుప్పించారు. పశ్చి మబెంగాల్, బీహార్‌లో మత ఘర్షణలపై ప్రధాని మోడీ మౌనంగా ఉండిపోవడాన్ని ఎంపీ కపిల్ సిబల్ ఆక్షేపించారు. ఈ ఘర్షణలు 2024 సార్వత్రిక ఎన్నికలకు కారణం కాకూడదన్నారు. హింస, దహనాలు, విద్వేష బీజాలు, రాజకీయ నాయ కులకు, రాజకీయ సిద్ధాంతాలకు మాత్రమే మేలు చేకూరుస్తాయని కపిల్ సిబల్ దేశ ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ద్వేషానికి సామాన్యుడు బలి అవుతా డన్నారు. రెండు రాష్ట్రాల్లో హింసపై ఇప్పటికైనా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడాలని, హింసను అరికట్టాలని కపిల్ సిబల్ కోరారు. ఈ హింసపై వారిద్దరూ మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. వారిద్దరూ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధమైన పాలన సాగనివ్వాలని కోరారు. బీహార్‌లో మత ఘర్షణల ఘటనలపై హోంమంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారని, పరిస్థితిని సమీక్షించేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో మాట్లాడారని కానీ, దీనిపై ఆందోళనవ్యక్తం చేస్తే సరిపోదని కపిల్ సిబల్ అన్నారు. రామనవమి ఉత్సవాల సందర్భంగా బీహార్‌లోని ససారంచ బీహార్ షరీఫ్ పట్ట ణాల్లో మతపరమైన హింస చెలరేగింది. ససారం, బీహార్ షరీఫ్‌లలో జరిగిన మత ఘర్షణలకు సంబంధించి పోలీసులు 45 మందిని అరెస్టు చేశారు.

## ప్రపంచదేశాల్లో 68.40 కోట్ల మందికి వైరస్

### 68.32 లక్షలమందిని కబళించిన కరోనా

**జెనీవా, ఏప్రిల్ 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ ఏదో ఒకచోట వైరస్ ఉనికిని చాటుకుంటున్నది. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.41 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటివరకూ 68.32 లక్షలమందిచనిపోయినట్లు తేలింది. మరో 39,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమందిచనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.22 లక్షలమంది చనిపోయారు. మరో 7148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,71,363 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 2,58,663 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,449 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికికరోనాసోకి వారిలో 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,656 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

# ఫిన్నిష్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన

## కన్సర్వేటివ్ పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణ కూటమి

**హెల్సింకి, ఏప్రిల్ 3:** ఫిన్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాన మంత్రి సన్నా మారిన్‌ను ప్రజలు సాగనంపారు. పోటా పోటీగా జరిగిన ఎన్నికల్లో కన్సర్వేటివ్‌లు గెలిచినట్లు ప్రకటించారు. మొదటి మూడు స్థానాల్లో ఉన్న పార్టీలు 20శాతం ఓట్లు సాధించారు. ఒకేపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పరిస్థితి ఇపుడు లేదు. దీనితో ఫిన్‌ల్యాండ్‌లోకూడా సంకీర్ణ కూటమి తప్పదన్న అంచనాలు వెలువడ్డాయి. సన్నామారిన్ సోషల్ డెమొక్రటిక్‌పార్టీ మూడోస్థానంలో నిలిచింది. మళ్లీ ఎన్నికవడం దాదాపుగా లేనట్లేనని తెలుస్తోంది. నేషనల్ కోయెలిషన్ పార్టీ (ఎన్‌సిపి) ఆదివారం తాము విజయం సాధించామని, 20.8శాతం ఓట్లు వచ్చినట్లుప్రకటించింది. ఆ తర్వాత మరో పార్టీ ఫిన్నిస్‌కు 20.1శాతం ఓట్లు పోల్‌కాగా సోషల్‌డెమొక్రాట్స్ 19.9శాతం ఓట్లు సాధించారు. మూడు పార్టీలకు 20శాతానికి మించి ఓట్లు రాకపోవడంతో ఏపార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేపరిస్థితిలేదు. 2400 మంది అభ్యర్థులు మొత్తం 22 పార్టీలనుంచి పోటీచేసారు. నార్డిక్ దేశానికి చెందిన పార్లమెంటులో ఉన్న 200 స్థానాలకు ఈసారి పోటాపోటీ ఎన్నికలుజరిగాయి. ఇపుడు నేషనల్ కోయెలిషన్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుదిశగా పావులు దుపుతోంది. పార్టీ నాయకుడు పిట్టెరీ ఓర్పో తాము విజయం సాధించామని, ఇతరుల మద్దతుతో తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామన్నారు. ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆదిశగా మద్దతు కూడగట్టడంలో ఆమెకీలకంగా వ్యవహరించిన సన్నామారిన్ 37 ఏళ్లకే ఫిన్లాండ్ ప్రధానమంత్రి అయ్యారు. ఆదేశ అధ్యక్షుడు సౌలీ నీనిస్టోతోపాటు నాటోలోచేరేందుకు కీలకపాత్రపోషించారు. ఇపుడు ఎన్నికైన ఎన్‌సిపినేత 53 ఏళ్ల ఓర్పో ఫిన్‌ల్యాండ్‌కు మాజీ ఆర్థికమంత్రిగా కూడాపనిచేసారు. ఇపుడు ఆయనే కొత్తప్రధాని అవుతారన్న అంచనాలున్నాయి. తన హయాంలో ఉక్రెయిన్‌కు తమ సంపూర్ణ మద్దతును అలాగే కొనసాగిస్తామని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించబోమని ఉక్రెయిన్‌కు చివరివరకూ మద్దతుగా నిలుస్తామని ఓర్పో ప్రకటించారు. రష్యాసేనలు ఉక్రెయిన్ నుంచి వెంటనే తరలివెళ్లిపోవాలని లేనిపక్షంలో రష్యాకు మరింత నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా నాటోలో చేరేందుకు ఎదురయిన అన్ని అడ్డంకులను అధిగమించిన ఫిన్‌ల్యాండ్‌కు నాటోలో చేరేందుకు టర్కీ, హంగరీ దేశాలు రెండూ కూడా సంతకాలుచేసాయి. ఫిన్‌ల్యాండ్‌పార్లమెంటు ఎడుస్కుంట'లో 48 స్థానాలు గెలుచుకన్న ఎన్‌సిపితర్వాత ఫిన్నిస్‌పార్టీయాంటి యూరోపియన్ యూనియన్ అజెండాతోను, వలసలకు వ్యతిరేక నినాదంతోను ఏర్పాటయిన ఈ పార్టీకి 46 స్థానాలు గెలుచుకుంది. ఇక సన్నా మారిన్ సోషల్ డెమొక్రాట్లు 43 స్థానాలు గెలుచుకున్నారు. దీనితో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అనివార్యం అవుతున్నట్లు ఎన్సీపీ నేత ఓర్పో తెలిపారు.



## సిరియా విమానాన్ని కూల్చేసిన ఇజ్రాయెల్



**జెరూసలేమ్, ఏప్రిల్ 3:** ఇజ్రాయెల్, సిరియా మధ్య ఇటీవల తీవ్ర ఉద్రిక్తతలు నెల కొన్నాయి. సిరియాకు చెందిన ఓ విమానం ఇజ్రాయోల్ గగనతలంలో తిరుగు తుండగా, సైన్యం దాన్ని కూల్చివేసినట్లు ప్రకటించింది. అయితే ఈ విమానంతో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ పేర్కొంది. కొన్నేళ్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య వైరం నడుస్తోంది. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని సిరియా కేంద్రంగా ఇరాన్ తమ కార్యకలాపాలు కొనసాగిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో గత కొన్నేళ్లుగా సిరియాపై ఇజ్రాయెల్ వరుస దాడులు నిర్వహిస్తోంది. మార్చిలోనే ఆరు సార్లు దాడుల చేసినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది. హోమ్స్ ప్రావిన్స్‌లోని అవుట్‌పోస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని మధ్యప్రాంతంలోని వైమానిక స్థావరాలపై దాడులు జరిపినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ రెండు దేశాల మధ్య జరిగిన కాల్పులపై సిరియా నివేదిక తయారు చేసింది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌లో ఒక అధికారిని ఇజ్రాయెల్ సైన్యం చంపేసిందని పేర్కొంది. ఇది నిజం కాదంటూ ఇజ్రాయెల్ మిలటరీ కొట్టిపారేసింది.

## దేశంలో ఏడు ఐఐటిలు, 22 ఎన్ఐటిలో చైర్మన్ పోస్టులు ఖాళీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** దేశంలోని ఏడు ఐఐటిలు, 22 ఎన్ఐటిల్లో చైర్మన్‌పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యామంత్రిత్వశాఖప్రకటించింది. ఐఐటిలు, ఎన్ఐటిలలో చైర్‌పర్సన్ల పదవులు గౌరవహోదాగానే ఉంటాయి. ఈ చైర్‌పర్సన్లు సంబంధిత సంస్థల్లో బోర్డ్‌ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తుంటారు. ఈ సంస్థల డైరెక్టర్లు ప్రిన్సిపల్ అకడిమిక్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా ఉంటారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ ఖాళీల విషయాన్ని లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలిపారు. చైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల పదవులు ఏడు ఐఐటిల్లోనే ఖాళీలున్నాయని, అదేవిధంగా 22 ఎన్ఐటిల్లో కూడా చైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్ గవర్నర్ల పదవులు ఖాళీగా ఉన్నాయన్నారు. వాస్తవానికి ఎన్ఐటి డైరెక్టర్ సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తారు. ఈ నియామకాలు జరిగేంతవరకూ ఆయనే పర్యవేక్షణాధికారిగా ఉంటారని మంత్రి వివరించారు. 11 ఐఐటిల్లో వివిధ రంగాలకు చెందిన సభ్యుల పదవులు ఖాళీగా ఉంటే 30 ఎన్ఐటిల్లో ఇద్దరు బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల నామినిలు ఖాళీగా ఉన్నాయి. మరో 14 ఎన్ఐటిల్లో నామినేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సంబంధిత రాష్ట్రాలనుంచి ఆమోదం రాలేదని మంత్రి వివరించారు. ఇదొక నిరంతరప్రక్రియ అని చట్టంలోని వివిధ అంశాలప్రాతిపదికగా వీటిని భర్తీచేయడం జరుగుతుందని, ఖాళీ పదవులకు నామినేషన్లు మంత్రిత్వశాఖపరిధిలో ఉంటుందని, ఇప్పటికే వీటిని పరిశీలన చేస్తున్నట్లు మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెల్లడించారు.

## నిరసనలతో ఉభయసభలు వాయిదా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** రాజ్యసభలో మరోసారి ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై విపక్షాలు దుమారం రేపాయి. అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు జాయింట్ పార్లమెంటరీ పార్టీ కమిటీతో దర్యాప్తుచేయించాలని, ఆదాని గ్రూప్ లోపాలను వెలికితీయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపిలు నల్లదుస్తుల్లో సభకు హాజరుకాగా టిఎంసి సభ్యులు నల్లటి ఫేస్‌మాస్క్‌లు ధరించి సభకు హాజరయ్యారు. వారితోపాటు ఇతర విపక్ష ఎంపిలు చైర్మన్ జగదీప్‌ధంకర్ సభలో ప్రవేశపెట్టిన పత్రాలను చదువుతుండగానే లేచి నిలబడి నిరసన నినాదాలుచేయడంప్రారంభించారు. చేసేదిలేక సభా చైర్మన్‌సభనను మధ్యాహ్నం వరకూ వాయిదా వేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని అనర్హుడిగా ప్రకటించడంపై నిరసన వ్యక్తంచేస్తూ ఎంపిలు నల్లదుస్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి వచ్చినట్లు తెలిపారు. మోడీ ఆదాని భాయీభాయీ అని వారునినాదాలుచేసారు. జెపిసిని వెంటనే నియమించి హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని వారుపట్టు బట్టారు. లోక్‌సభకూడా మధ్యాహ్నం రెండు గంటల వరకూ వాయిదా పడింది. ప్రస్తుత ఎంపి గిరిష్‌బాపట్, మాజీ ఎంపి ఇన్నోసెంట్‌ల మృతి పట్ల సభ సంతాపం ప్రకటించిన తర్వాత సభను వాయిదా వేసారు. పూణె సిట్టింగ్ ఎంపి బాపట్ కాగా ఇన్నోసెంట్ మాజీ ఎంపి చాలకుడి నియోజకవర్గంనుంచి స్వతంత్ర ఎంపిగా గెలిచారు.

# మెట్లబావి ఘటనతో అక్రమ నిర్మాణాలపై దృష్టి



**ఇండోర్, ఏప్రిల్ 3:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుక పెను విషాదాన్ని మిగిల్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. దుర్ఘటన జరిగిన ఆలయంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు ఐదుకుపైగా బుల్డోజర్లను పురమాయించింది. ఈ తొలగింపు ప్రక్రియ సరిగా సాగుతుందా? లేదా? పరిశీలించేందుకు భారీగా మున్సిపల్, పోలీసు అధికారులు సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్నారు. ఇండోర్‌లోని బేలేశ్వర్ మహదేవ్ ఝూలేలాల్ ఆలయంలో గత గురువారం శ్రీరామనవమి వేడుకల్లో ఈ ప్రమాదం చేటు చేసుకున్న విషయం విదితమే. పటేల్ నగర్ ప్రాంతంలో ఉన్న ఈ పురాతన ఆలయంలో రామనవమి ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో రద్దీ పెరిగింది. స్థలాభావం కారణంగా వేడుకలను చూసేందుకు కొందరు భక్తులు ఆలయ ప్రాంగణలో ఉన్న మెట్లబావి కప్పుపై కూర్చున్నారు. దీంతో బావి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయి 50 మందికిపైగా బావిలో పడిపోయారు. 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆలయంలో ఉన్న పురాతన మెట్లబావిని దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం మూసేశారు. అయితే జాగ్రత్తలు తీసుకోకుండా కేవలం పైన శ్లాబుతో ఫ్లోరింగ్‌చేసి, ఆలయాన్ని నిర్మించారు. ఈ విషయం తెలియక చాలా మంది బావి ఉన్న ప్రాంతంలో కూర్చునేసరికి బరువు మోయలేన ఈ దుర్ఘటన చోటు చేసుకుందని స్థానిక అధికారులు వెల్లడించారు. బావి లోతు దాదాపు 50 అడుగులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మెట్లబావి పైకప్పు అక్రమమని గత యేడాది మున్సిపల్ అధికారులు గుర్తించారు. దానిని తొలగించేందుకు యత్నించగా, ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని ఆలయ ట్రస్టు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అధికారులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రస్తుత ఘటనతో ఆలయంలో ఉన్న మరిన్ని అక్రమ నిర్మాణాలపై దృష్టిపెట్టారు. ఈ చర్యలను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ మేజిస్ట్రేట్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా పేలుడు సామాగ్రి

**జమ్ము, ఏప్రిల్ 3:** జమ్ముపోలీసులు పాక్‌వైపునుంచి వచ్చిన డ్రోన్ జారవిడిచిన మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా సెక్టార్‌లో ఒక అనుమానిత ప్యాకెట్‌నను డ్రోన్ కిందకు జారవిడవడం గమనించిన గస్తీ బృందం వెంటనే ఆప్రాంతానికి చేరుకుని స్వాధీనంచేసుకున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలుచేసారు. మూడు పిస్తోళ్లు, నాలుగు గ్రేనేడ్లు, ఆరు మ్యాగజైన్లు 48 రౌండ్ల బుల్లెట్లను రికవర్ చేసుకున్నట్లు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించినట్లు సాంబా ఎస్ఎస్‌పి బేనామ్ తోష్ తెలిపారు. రఖ్ బరోతియా ప్రాంతంలోని రైల్వేలైన్‌వద్ద సోమవారం ఉదయం ఈ ప్యాకెట్‌ను గుర్తించారు. మూడు చైనా తయారీ పిస్తోళ్లు, గ్రేనేడ్లున్నట్లు ఎస్ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి సురీందర్‌చౌదరి మాట్లాడుతూ సమాచారం అందుకోగానే తాము వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని, బాంబు డిస్పోజల్‌స్కావడ్; ఎఫ్ఎస్ఎల్ బృందాలను కూడా వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అధునాతన పేలుడుసామగ్రితో ఉందని ముందు అనుమానించామని, ఆ తర్వాత వాటిని నిర్వీర్యంచేసే స్క్వాడ్ తెరిచిచూస్తే మూడు ఇవిలభించినట్లు తెలిపారు. సరిహద్దువెంబడి ఈ ప్యాకెట్‌ను ఒక డ్రోన్ జారవిడిచినట్లు అనుమానిస్తున్నామన్నారు. బాక్సుతోపాటు 50 మీటర్ల ప్లాస్టిక్ తాడు కూడా ఉంది. దీన్నిబట్టిచూస్తే గగనతలంనుంచే డ్రాప్‌చేసారని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 3637, మృతి ఏడుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,26,246

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3637 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,26,246కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,75,135 మంది కోలుకోగా 20,219 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,892కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,45,342కి చేరగా, 79,93,410 మంది వరకు కోలుకున్నారు. 1,48,444మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,38,565కి చేరింది. అందులో 67,61,300మంది కోలుకున్నారు. 71,629 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,77,920కి చేరింది. అందులో 40,36,185 మంది కోలుకున్నారు. 40,325 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,118కి చేరింది. అందులో 35,58,159 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# పాక్‌లో 1965 తర్వాత రికార్డుస్థాయి ద్రవ్యోల్బణం

## 35.4 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 3:** పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మునుపెన్నడూ లేనంతగా క్షీణించింది. ఈ యేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 35.4శాతానికి చేరింది. 1965 తర్వాత ఈ స్థాయి పెరుగుదల ఇదే తొలిసారి అన్నది గమనార్హం. దీంతో, ఆ దేశంలో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయని పాక్‌కు చెందిన బిజినెస్ రికార్డర్ పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీ పొందడం కోసం పాక్ ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే లక్ష్యంతో ప్రజలపై పన్నుల భారం మోపింది. దాంతో, ద్రవ్యోల్బణం భగ్గుమంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరిగే ప్రమాదమున్నదని పాక్‌కు చెందిన రీసెర్చ్ సంస్థ ఆరిఫ్ అబీబ్ లిమిటెడ్ వెల్లడించింది. పాక్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలను అంగీకరించింది. పాక్ ఆర్థిక యేడాదిలో జూన్ నుంచి జనవరి వరకు రిటైల్ ద్రవ్యోల్బణం 20 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో 31.6 శాతం, మార్చిలో 35.4 శాతం నమోదైంది. గతేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 12.7 శాతమే అన్నది గమనార్హం. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో పాక్‌లోని సామాన్య ప్రజలు నిత్యావసరాల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

### 20కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య

### ప్రమాదంలో 20 వేల ఉద్యోగాలు




రంజాన్ నెలలో చేపట్టిన ఆహార పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పాక్‌లో ఇప్పటి వరకు 20మంది చనిపోయారు. 20వేలమంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ఆ దేశంలోని దాదాపు 30 సెల్‌ఫోన్ అసెంబ్లింగ్ ప్లాంట్లు మూత పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. మూతపడినవాటిలో మూడు అంతర్జాతీయ కంపెనీలు కూడా ఉన్నాయి. డాలర్ల కొరత వల్ల ఈ కంపెనీలకు అవసరమైన పరికరాల దిగుమతి సాధ్యం కావడంలేదు. పెరుగుతున్న ధరలకు నిరసనగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి అక్కడి వాణిజ్య సంఘాలు సిద్ధమవుతున్నాయి.

రంజాన్ తర్వాత ఆందోళన చేపడ్తామని మర్కజీ తంజీమ్ తజ్రాన్ అధ్యక్షుడు మహ్మద్ కష్ఫీచౌదరీ తెలిపారు. ఈలోగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చమురు ధరల తగ్గింపు ప్రతిఫలాలను ప్రజలకు చేరనీయలేదని ఆయన ఆరోపించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం..

## అప్పుడే పుట్టిన శిశువును చంపిన కుక్క!



**బెంగళూరు, ఏప్రిల్ 3:** వీధి కుక్కల దాడులు ఆగడం లేదు. నిత్యం ఏదో ఒక చోట ప్రజలపై దాడులు చూస్తూనే ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఓ బాలుడిని కుక్కలు దాడి చేసి చంపాయి. ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో కూడా ఓ బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. తాజాగా అప్పుడే పుట్టిన శిశువును కరిచి చంపిన ఘటన దేశంలో సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన కర్ణాటక శివ మొగ్గ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డులో జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ఓ వీధి కుక్క అప్పుడు పెట్టిన శిశువును నోట కరుచుకుని తీసుకెళ్తోంది. కుక్క శిశువుతో ప్రసూతి వార్డు చుట్టూ తిరగడాన్ని చూసిన సెక్యూ రిటీ సిబ్బంది వెంటనే కుక్కను తరిమికొట్టారు. శిశువును ఆస్పత్రి లోపలికి తీసు కెళ్లారు. కానీ శిశువు అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటన ఆస్పత్రిలో కలకలం సృష్టించింది. అయితే చనిపోయిన శిశువునే కుక్క నోట కరుచుకుని వెళ్లిందా..లేక కుక్కనే చంపిందా అనేది విచారణ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీ సులు వెంటనే కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించారు. శిశువును పోస్టు మార్టంకు తరలించారు. పోస్టుమార్టం తర్వాతే శిశువు మృతికి గల కారణాలు తెలిసే అవకాశంఉంది. అయితే శిశువుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది. శిశువు తల్లిదండ్రులు ఎవరు అనేది కూడా తెలియరాలేదు. పోలీసులు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణుల రికార్డులను పరిశీలిస్తున్నారు.



దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఐపిఎస్ అధికారులు

## డిజిపి కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు డిజిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్‌తో పాటు పర్సనల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి, హైదరాబాద్ రేంజి ఐజి షానవాజ్ ఖాసీం, డిఐజి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొని కొమరయ్య చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఇదే సందర్భంగా డిజిపి కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఆయనకు నివాళులు అర్పించారు.

# తెలంగాణ స్వయంపాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన దొడ్డి కొమరయ్య

## ప్రతిష్ఠాత్మక అమరజ్యోతి త్వరలో ప్రారంభం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలను ఊపిరిలూదిన సాయుధ పోరాటకాలపు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి త్యాగాలను స్మరించుకున్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వం అందించిన చైతన్యస్ఫూర్తి, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని సిఎం అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పార్లమెంటరీ పంథాలో సాగిన శాంతియుత పోరాటంలో, సబ్బండ వర్గాలు తమ వంతుగా ఉద్యమించాయని, తమ ఆకాంక్షలను చాటడంలో దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం అన్నారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నదని సిఎం తెలిపారు. బీసీ కుల వృత్తులను పరిరక్షిస్తూ వారిని ప్రగతి పథంలో నడిపేందుకు, వారికి అన్నివిధాలా సాయం అందిస్తున్నదన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయన్నారు. కులవృత్తిదారులైన గొల్ల, కుర్మల అభివృద్ధి కోసం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం, వారి ఆర్థిక స్వావలంబనకు దోహదం చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధిక భాగం లబ్ధిదారులు బీసీ బిడ్డలే కావడం గొప్ప విషయమని సిఎం అన్నారు. ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు, ఆసరా ఫించన్లు, రైతుబంధు సహా అనేక పథకాలు బీసీల ఆత్మగౌరవాన్ని ఆర్థిక గౌరవాన్ని పెంపొందించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో తెలంగాణలో నేడు బీసీల స్థితిగతులు గుణాత్మకంగా పురోగమించాయని, వారి ప్రగతి సామాజిక ప్రగతికి బాటలు వేసిందన్నారు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థకే వెన్నుదన్నునందించే రీతిలో తెలంగాణ సబ్బండ కులాలు ముందంజలో ఉన్నాయన్నారు. నాటి సాయుధ పోరాట కాలం నుంచి నేటి మలి దశ తెలంగాణ ఉద్యమకాలం దాకా దొడ్డి కొమరయ్య వంటి తెలంగాణ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్నామని సిఎం అన్నారు. అమరుల సంస్మరణార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న.... అమర జ్యోతి... త్వరలో ప్రారంభం కానున్నదని సిఎం అన్నారు. దొడ్డి కొమ రయ్య త్యాగానికి గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ వారికి ఘన నివాళులర్పిస్తున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు.

## పోలీస్ అవతారమెత్తిన తహసీల్ బాస్!

### తీగలకుంటపల్లిలో పంచాయితీలో తమ్ముడిపై దాడిచేసిన ఆర్ఐ యాదగిరి

**హుస్నాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణ తహసీల్ ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూఇన్స్‌పెక్టర్ లింగంపల్లి యాదగిరి తన తమ్ముడు నాగరాజుపై దాడి జరిపి తీవ్ర గాయాలపాలు చేసిన సంఘటన సోమవారం రోజున చోటుచేసుంది. ఇదిలా ఉండగా అసలు పోలీస్‌లు తమ పద్ధతి మార్చుకుని ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో అడుగులు వేస్తుంటే సదరు తహసీల్ అధికారి తన ఇంటిపంచాయితీ అయిన చింతచెట్టు పంచాయితీకి ఆవేశానికి పోయి తన తమ్ముడిపైనే దాడి చేయడంపై కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రజినీకాంత్‌రెడ్డి సమక్షంలోనే చితకబాదిన సంఘటన చోటుచేసుకోవడంపై గ్రామంలో తీవ్రంగా చీత్కరించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఐ యాదగిరిపై నర్సింహులు భార్య ఉమ కోహెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కోహెడ ఎస్ఐ గడ్డం నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జరిగిన గొడవలో నరసింహులుపై తన అన్న లింగారెడ్డితో పాటు తన కుమారుడు సురేందర్‌లు ఇద్దరు కలసి దాడి చేసి చంపుతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని వారి నుండి తమకు ప్రాణ భయం ఉందని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భూదాన్ భూములను హెచ్ఎండిఎ అమ్ముకుంటోంది

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూదాన్ భూములను హెచ్ఎండిఏ అమ్ముకుంటుందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు కోదండరెడ్డి మండిపడ్డారు. సోమవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం రైతుల సమస్యలపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ భూ పోరాటాలకు తెలంగాణ పెట్టింది పేరని, ఊరుగొప్ప పేరు దిబ్బలా ఉంది ధరని పరిస్థితి అన్నారు. ధరని సమస్యలపై వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ధరణి సమస్యలపై చీఫ్ సెక్రటరీ, సిఎం కెసిఆర్‌కు పలు సార్లు సమస్యను తీసుకుని వెళ్లామన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదని, అందుకే హెచ్ఆర్‌సికి ఫిర్యాదు చేసామన్నారు. జాతీయ హెచ్ఆర్‌సికి కూడా ఫిర్యాదు చేసాం అన్నారు. కాంగ్రెస్ భూములను పంచిపెడితే భూదాన్ భూములను సైతం హెచ్ఎండిఏ అమ్ముకుంటుందన్నారు. మాజీ ఎంపి పొన్నాంం ప్రభాకర్ మాట్లాడుతూ ధరణితో ఇబ్బంది పడుతున్న వారంతా బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేలనాలలో నిలదీయాలి. కాంగ్రెస్ అధికారంలో రాగానే ధరణి రద్దు చేస్తాం అన్నారు. రైతులను ప్రభుత్వ ఆఫీసులు చుట్టూ తిప్పుకోవడం మానవ హక్కుల ఉల్లంఘనే అన్నారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి అన్నారు. నిజమైన హక్కు దారులలో చాలా మందికి ధరణిలో లబ్ది జరగలేదన్నారు. సమస్య ఉందని తెలిసి మరి ప్రభుత్వ అలసత్వం వహిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పడుతున్న ఇబ్బందులను వివరాలతో సహా హెచ్ఆర్‌సి ఇచ్చామని, ధరణి సమస్యలపై బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలలో రైతులు నిలదీయాలని అన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, బోర్డు సభ్యులను బర్తరఫ్ చేయాలి

- బిఎస్‌పి రాష్ట్ర చీఫ్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ ఘటనపై సోమవారం కేయూ ప్రధాన గ్రంథాలయం ఎదురుగా బహుజన స్టూడెంట్ ఫెడరేసన్ ఆధ్వర్యంలో కేయూ ఇన్‌చార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి నిరుద్యోగుల భరోసా సభకు ముఖ్య అతిథిగా బీఎస్‌పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల కాలంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో కేసీఆర్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల పాలైన విద్యార్థి నాయకులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేసి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని అలాగే సభ్యులను తొలగించాలని వారుడిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై ఈడీ లేదా సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థి నిరుద్యోగులు అమ్మనాన్నలకు దూరంగా లైబ్రరీలో కుర్చీకే పరిమితమై ఎన్నిసమస్యలు ఉన్నా ఉద్యోగ సాధనే లక్ష్యంగా పెట్టుకుని కఠోర దీక్షలో నిమగ్నమై ఉండి చదువుతుంటే అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రశ్నపత్రాలను అమ్ముకోవడంలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. కుమార్తెకు ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ఈడీ నోటీసులు ఇచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ పేపర్ లీకేజీ ఘటనపై ఇప్పటివరకు స్పందించకపోవడం వెనుకాల ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. వెంటనే మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపకుండా యూనివర్శిటీలకు తగినన్ని నిధులు కేటాయించకుండా తన మిత్రులకు ప్రైవేటు యూనివర్శిటీలను కట్టబెట్టి విద్యను వ్యాపారం చేసి పేదప్రజల చదువుకు దూరం అయ్యేలా చేస్తున్నారని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రశ్నించిన విద్యార్థులపై తప్పుడు



కేసులు నమోదు చేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధిచెప్పాలని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని వారు ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కేయూ జాక్‌చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, నాయకులు గుగులోతు రాజునాయక్, విజయ్‌కన్నా, నరసింహారావు, మందా నరేష్, కాదపాక రాజేందర్, ఒంటేరు చక్రి, బొల్లెమధుకర్, కళ్లెపెల్లి ప్రశాంత్, బొట్ల తేజ, అరేగంటినాగరాజు, రమేష్, కాశీనాథ్, బీఎస్‌పీ పార్టీ నాయకులు వెంకటేశ్, రవికుమార్, శ్యాం, రాజు, సారయ్య, భిక్షపతి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్ నుండి పారిపోయిన వ్యక్తి అరెస్ట్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 3:** పర్కాల సబ్‌జైల్ నుండి సోమవారం ఉదయం పారిపోయిన ఖైదీని తిరిగి సాయంకాలం వరకు అరెస్ట్ చేసినట్లు సబ్‌జైల్ అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ సోమవారం ఉదయం తోటి ఖైధీలతో పాటు ఉదయాన్నే క్లీనింగ్ పనులు నిర్వహిస్తూ సెక్యూరిటి కల్లుగప్పి పారిపోయాడని వెంటనే అప్రమత్తమై ఎనిమిది బృందాలుగా ఏర్పడి అన్ని ప్రధాన హదారుల్లో చెకింగ్‌లు నిర్వహించి అదుపులోరి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మహ్మద్ గౌస్ పాషా ఏటూర్‌రాగారం పోలీస్ స్టేషన్‌లో ఫోక్స్ చట్టం కేసులో శిక్ష అరుభవిస్తున్నాడని అన్నారు.

## గానసభ అభివృద్ధిలో కళావేంకటదీక్షితులు కీలక పాత్ర

### పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త



తాళ్లపల్లి చక్రపాణిని సత్కరిస్తున్న కొల్లేటి దామోదర్‌గుప్త, జనార్దనమూర్తి పురాణపండ శ్రీనివాస్, పొత్తూరి సుబ్బారావు తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** సాంస్కృతిక, సాహిత్య సౌందర్యాన్ని తరాలు గుర్తు పెట్టుకునేలా విలువలతో త్యాగరాయ గానసభను కళాత్మకంగా నడిపించిన ధన్యజీవి కళా వేంకట దీక్షితులు అని తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. సోమ వారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా వేంకట దీక్షితులు కళావవేదికలో గాన సభ పూర్వ అధ్యక్షుడు, స్వర్గీయ కళావేంకట దీక్షితులు జయంతి సందర్భంగా ప్రస్తుత గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాళ్ళపల్లి చక్రపాణికి పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంజుల కోనేరు ఆధ్వర్యంలో మంజుల కోనేరు శిష్యుల రిషిక, గ్రీష్మ, ఐశ్వర్య, అర్జిత, సహస్ర తదితరులు త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. పురస్కారాన్ని ప్రదానం చేసిన అనంతరం కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ త్యాగరాయ గానసభ అభివృద్ధిలో కళాదీక్షితులు కీలకపాత్ర పోషించారని అన్నారు. గానసభ జంటనగరాలలోనే సాంస్కృతిక కేంద్రం అని, అట్టి సభను ప్రస్తుత అధ్యక్షుడు జనార్దనమూర్తి ఉచితంగా కళాప్రదర్శనలు, గ్రంథావిష్కరణలకు మూడు ఆడిటోరియంలను ఇవ్వడం సహృదయతకు నిదర్శనమన్నారు. కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ తన జీవన సర్వస్వాన్ని ఆత్మ సమర్పణ భావంతో గానసభకు కళల వైభవానికి కృషి చేసిన కళాదీక్షితులు అభినందనీయులు అని అన్నారు. విశిష్ట అతిథులుగా పురాణపండ శ్రీనివాస్, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, గానసభ పాలకమండలి సభ్యులు సిహెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంగా జమునా తెహజీబ్ మహబూబ్‌నగర్

- బిఆర్ఎస్ సెక్యులర్ ప్రభుత్వం
- మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా మహెమూద్ అలీ, ఉపాధ్య క్షులుగా సయ్యద్ మోషిన్, ఖాజా పాషా సెక్రటరీగా మక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్‌తోపాటు మరో 9 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మైనార్టీల కోసం 6 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. వక్ఫ్ కాంప్లెక్స్ నూతన కమిటీ పేద వారికి అండగా ఉండాలన్నారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో 14రోజులకు ఒక సారి నీళ్ల వచ్చేదని, అలాంటిది ఇప్పుడు నిత్యం తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా 20 వేల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ బిడ్డలు గొప్ప చదువులు చదవాలని గురుకులాలు స్థాపించామని, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పట్టణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో సహా అన్ని రకాల చికిత్సలు అందేలా సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మిస్తున్నట్లు తెలిపారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, మహబూబ్‌నగర్ జిల్లా గంగా జమునా తెహజీబ్ లా ఉన్నదన్నారు. దుబాయ్ లాంటి ప్రాంతాలకు వలస వెళ్లిన వారు మళ్లీ తిరిగి వస్తున్నారని, ఇక్కడే రకాల విద్యా, వైద్యం, మౌలిక వసతులు మెరుగయ్యాయన్నారు. హైదరాబాద్‌లా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



భిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న రైతులు

## ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి

### కర్వేనా రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులు

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కర్వేనా రిజర్వాయర్ నిర్మాణం కోసం తమ భూములు ఇచ్చిన ప్రస్తుతం అన్ని కోల్పోయి బిక్షాటన చేసి జీవించే దుస్థితి తీసువచ్చారని భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బాధితరైతులు బాలకృష్ణ, నిరంజన్, శ్రీను, రామచంద్రయ్య, నేలమ్మ, హనుమంతమ్మ, సీతారాం, నర్సింగ్ తదితరులు మాట్లాడారు. స్వరం కోల్పోయిన తమను ఆదుకోవాలని బిక్షాటన చేశారు. బూత్కూర్, జడ్చర్ల మండలాలకు చెందిన ఎనిమిది గ్రామాలలో సుమారు రెండువేల పైచిలుకు జనాభా 35వేల ఎకరాలను ప్రాజెక్టు కోసం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై పలుమార్లు సిఎం కెసిఆర్‌కు విన్నవించేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయిందని ఉన్నఊరిలో భూములు కోల్పోయి ఉపాధి లేక కుటుంబాన్ని పోషించలేని దుస్థితిలో ఉన్న తమపై పోలీసులు స్థానిక అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. దేశానికి ఆదర్శంగా ప్రాజెక్టులు నిర్మించామని చెబుతున్న ముఖ్యమంత్రి ఆప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన వారిని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. భూములను కోల్పోయిన నాటి నుంచి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులు నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని దిక్కుతోచని స్థితిలో తమగోడనున్న గవర్నర్ తమిళిసైకి విన్న వించుకునేందుకు నగరానికి వచ్చామని ఆమె లేకపోవడంతో గవర్నర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



## కేంద్రం పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలి

### లేకుంటే లక్షల మందితో పార్లమెంట్ ముట్టడిస్తాం

### జంతర్‌మంతర్ మహాధర్నాలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిలబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని రాజ్యసభ సభ్యులు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ దక్షిణాధి రాష్ట్రాల బిసి సంక్షేమసంఘం కన్వీనర్ జబ్బల శ్రీనివాస్, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ల అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టకుంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తమడిమాండ్లపై స్పందించకుంటే జూలైలో 4లక్షలమందితో పార్లమెంట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. దేశంలో గత 75ఏళ్లుగా బిసిలకు ఉద్యోగ రాజకీయ, ఆర్థిక సామజిక రంగాల్లో కనీసం ప్రాతినిథ్యం లభించలేదన్నారు. భారత దేశం ప్రజాస్వామ్య దేశం కనుకు అన్ని సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం అన్నిరంగాల్లో వాటా ఇవ్వాలని అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శ్శాంతి ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా బిసిలజనాభా లెక్కించి వారికి అందాల్సిన ఫలాలపై అధ్యయనం చేయాలన్నారు. ఈధర్నాలో వివిధ బిసి సంఘాల నాయకులు కర్రి వేణుమాధవ్, భూపేష్‌సాగర్, సత్యం, లాల్‌కృష్ణ, నరేష్, నీలా వెంకటేష్, కె.రాము, రామకృష్ణ, అనంతయ్య, శ్రీనివాస్, సూర్యనారాయణలతోపాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బిసినేతలు పెద్దఎత్తున హాజరయ్యారు.

**కురుమలను ఎస్టీ జాబితాల్లో చేర్చేందుకు కృషి : కేంద్రమంత్రి రాందాస్ అథవాలే**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుమలను ఎస్టీజాబితాల్లో చేర్చేందుకు కృషిచేస్తానని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలో ఎంపి.ఆర్.కృష్ణయ్య, దక్షిణాధిరాష్ట్రాల కన్వీనర్ జబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కురుబ, కురుమ సంఘం నాయకులు కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈసంద్భంగా ఏపీలో గొర్రెలు కాస్తూ సంచార జీవితం గడుపుతూ అతిపేదరికం గడుపుతున్న కురుమలను ఎస్టీల్లో చేర్చాలని వారు కోరగా మంత్రి సానుకూలంగా స్పందిచినట్లు తెలిపారు.

# పార్టీ ప్రకటనకు త్వరలో ముహూర్తం

- పోడు పట్టాల వ్యవహారం పచ్చిమోసం
- రానున్న కురుక్షేత్ర యుద్ధంలో ధర్మమే గెలుస్తుంది
- అశ్వారావుపేటలో పొంగులేటి

**అశ్వారావుపేట, ప్రభాతవార్త:** అందరూ ఎదురుచూస్తున్న శుభఘడియలు సమీపిస్తున్నాయని, అతిత్వరలో తాము ప్రయాణించబోయే రాజకీయ పార్టీని ప్రకటిస్తానని, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఇక్కడ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన సంద ర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్నది కురుక్షేత్ర యుద్ధమేనని, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా చివరికి ధర్మమే విజయం సాధిస్తుందన్నారు. మన మనసుల్లో కల్మషం లేనప్పుడు దేవుడు-ప్రకృతి కూడా మనను ఆదరిస్తాయని, కేవలం ఇదే ఆత్మవిశ్వాసంతో 2014 నాటి ఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలను పొందగలిగామని గుర్తుచేశారు. ఎన్నికల సమయానికి మాయమాటలు చెబుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణా సమాజాన్ని నిలువునా మోసం చేస్తున్నారని పొంగులేటి దుయ్యబట్టారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలోని ఏజన్సీలో ఈ సమస్య పేరుకుపోయి, పేద గిరిజన కుటుంబాలు నలిగిపోతున్నా, కనీసం ఈవైపు కన్నెత్తి చూడని ముఖ్యమంత్రి, ఇప్పుడు మాత్రం హడావిడిగా ఏదో ఒరగబెట్టేస్తానంటూ కొత్త మోసానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివరికల్లా ఇంకేముంది., అందరికీ పట్టాసర్టిఫికెట్లు ఇచ్చేస్తానని సాక్షాత్తూ అసెంబ్లీలోనే ప్రకటించి, ఏప్రిల్ వచ్చేసినా అతీగతీ లేదన్నారు. పైగా సంబంధిత మంత్రి ఈవిషయంలో చేసిన తాజా ప్రకటన కూడా అసంబద్ధంగా అయోమయంగా ఉన్నదని, తొలివిడతగా కొందరికి పట్టాలిచ్చి, మలివిడతలో ఇంకొందరికి అంటూ సన్నాయినొక్కులు నొక్కారని, ఇక్కడే వీళ్ళ నిలకడలేని తనం బయటపడుతున్నదన్నారు. పూటకోమాట చెబుతూ సమాజాన్ని వంచిస్తున్న కెసిఆర్ సర్కార్‌కి ప్రజలంతా బుద్ధి చెప్పాలని, తెలంగాణా వ్యాప్తంగా కరుడుగట్టిన తెలంగాణా వాదమున్న ప్రాంతాల్లోనే., వీళ్ళ నిజస్వరూపమేంటో తెలిసిపోయిందని, ఎల్లకాలం ఎవర్నీ మోసం చేయలేరని, ఈ సర్కార్‌కి కౌంట్‌డౌన్ మొదలయిందన్నారు. క్యాంపు కార్యాలయాలన్నీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటాయని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటామన్నారు.

**ఓటుకి నోటు ముద్దాయిలకు మాట్లాడే అర్హత లేదు : మువ్వా విజయబాబు**

ఈ సభలో మాట్లాడిన మువ్వా విజయబాబు ఆసక్తికర విమర్శలు చేశారు. సత్తుపల్లి రాజకీయం చాలా బాధాకరంగా ఉన్నదని, తమపై మానసిక దాడులు చేస్తూ నిర్వీర్యం చేయా లని చూస్తున్నారని, ఇది వాళ్ల వల్ల కాదని ధ్వజమెత్తారు. అవినీతి అక్రమాలంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని, వీళ్లు గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలుకి వెళ్లి రాలేదా, ముందు మీ మీద పడ్డ అభియోగాలు నిజం కాదని నిరూపించుకోండి అంటూ ఆయన దుయ్యబట్టారు. పొంగులేటి రూపొందించిన ఆత్మీయ సమ్మేళనాల విషయాన్ని కాపీ కొట్టి, ఈరోజు బిఆర్ఎస్ అదే దారిలో నడుస్తున్నదని, ఈ కార్యక్రమాల్లో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మువ్వా విరుచుకుపడ్డారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో జారె విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు.



అశ్వారావుపేట సభలో మాట్లాడుతున్న పొంగులేటి

# టెన్త్ పేపరూ బయటకే!

≫ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం వారం నుంచి ఎస్ఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో 4,94,620 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. విద్యార్థుల కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా తాండూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం పరీక్ష ప్రారంభమైన తరువాత ప్రశ్నాపత్రం బయటికి రావడంతో అధికారులు స్పందించారు. ఉదయం 9.30 గంటలకు 10వ తరగతి తెలుగు పరీక్ష ప్రారంభమైంది. సంగారెడ్డి జిల్లాలోని తాండూర్‌లోని ప్రభుత్వ హైస్కూల్ నంబర్1లో ఇన్విజిలేటర్ విధులు నిర్వహిస్తున్న ఎస్ బందప్ప అనే ఉపాధ్యాయుడు ఉదయం 9.37 గంటలకు తన మొబైల్ ఫోన్ నుంచి తెలుగు ప్రశ్నాపత్రంను తనకు తెలిసిన ఉపాధ్యాయుడు సమ్మప్పకు వాట్సాప్ ద్వారా పంపాడు. తరువాత కొద్దిసేపటికే తన ఫోన్‌లో నుంచి ప్రశ్నాపత్రాన్ని డిలీట్ చేశాడు. అయితే ప్రశ్నాపత్రం ఉదయం 10 గంటల లోపు మరికొన్ని గ్రూపుల్లో ప్రత్యక్షం అయింది. ఈ విషయం మండల విద్యాధికారి ఉదయం 11 గంటలకు తెలియడంతో ఉన్నతాధికారులతో సంప్రదించిన ఎంఈవో పోలీసులకు చెప్పి కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు కేసు విచారణను వెంటనే ప్రారంభించి నిందితుడు బందప్పను అదుపులోకి తీసుకొని విచారించారు. టెన్త్ ప్రశ్నాపత్రం బయటికి వచ్చిన ఘటనపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ విచారణ నిర్వహించి ప్రశ్నాపత్రం పరీక్ష ప్రారంభం అయిన తరువాత బయటికి వచ్చిందని.. ఇది కేవలం బందప్ప అనే ఒక ఇన్విజిలేటర్ చేసిన తప్పిదం అని కలెక్టర్ పేర్కొన్నారని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ విచారణ అనంతరం ప్రశ్నాపత్రం బయటికి రావడానికి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురిని సస్పెన్షన్ వేటు వేసినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ముద్దయ్యపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా ఉన్న కె గోపాల్, ఇన్విజిలేటర్‌గా ఉన్న ఎస్ బందప్ప, బందప్ప ప్రశ్నాపత్రాన్ని పంపించిన మరో ఉపాధ్యాయుడు, ఇన్విజిలేటర్ అయిన సమ్మప్పను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని డైరెక్టర్ తెలిపారు. యాక్ట్25-1997 ప్రకారం అలాగే సీఆర్‌పీసీ సెక్షన్ల ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారని తెలిపారు. నేటి(మంగళవారం) నుంచి జరగాల్సిన పరీక్షలు యథావిధిగా జరుగుతాయని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన ప్రకటనలో పేర్కొన్నారు.

**ప్రశ్నాపత్రం ఎలా బయటికి వచ్చింది?**

పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహించే వారు ఎవరు కూడా మొబైల్ ఫోన్‌ను పరీక్షా కేంద్రంలోనికి తీసుకెళ్లరాదు. అలాంటి ఒక ఇన్విజిలేటర్ మొబైల్ ఫోన్‌ను ఎలా తీసుకెళ్లాడనేది ప్రశ్న. అతను సెల్‌ఫోన్ తీసుకువస్తే.. సంబంధించిన పరీక్షా కేంద్రానికి చెందిన చీఫ్ సూపరింటెండెంట్‌కు తెలియదా? లేకపోతే తెలిసే అనుమతించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రశ్నాపత్రం పరీక్ష ప్రారంభం అయిన తరువాత బయటికి వచ్చింది కాబట్టి పేపర్ లీకేజ్ కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవంగా ప్రశ్నాపత్రం ఉదయం 9.37 గంటలకు బయటికొస్తే పరీక్ష మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతుంది. అంత సమయంలో ప్రైవేటు స్కూల్స్‌లోని కేంద్రాల్లో పార్ట్-టైం సంబంధించిన ప్రశ్నల జవాబులు చెప్పే అవకాశం ఉంటుందనేది జగమెరిగిన సత్యం. ప్రశ్నాపత్రం లీక్ కాలేదని అధికారులు చెబుతున్నప్పటికీ పరీక్ష ప్రారంభమైన 7 నిమిషాలకు ప్రశ్నాపత్రం బయటికి వస్తే 2 గంటల 53 నిమిషాల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని జిల్లాలకు వెళ్లి ఉంటుంది.. అందులో ఎన్ని ప్రైవేటు స్కూల్స్‌లోని కేంద్రాలకు ఇది ఉపయోగపడి ఉంటుందనేది ఊహకు అందని విషయం. సీఎస్‌తో సహా ఎవరి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేకపోయినా.. ఇన్విజిలేటర్ ఎలా ఫోన్ తీసుకెళ్లాడనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రశ్నాపత్రం బయటికి పంపిన వ్యక్తి ఎందుకు పంపించాడనేది పోలీసుల విచారణలో నిందితుడు చెప్పి ఉంటాడు? ఎందుకోసం చేశాడో అధికారులు గానీ, పోలీసులు గానీ ఎందుకు చెప్పడం లేదనేది సందేహాలకు తావిస్తోంది.

# 7 నిమిషాల్లోనే 'లీక్'

≫ పరీక్ష ప్రారంభమైన ఏడు నిమిషాల్లోనే వాట్సాప్‌లో ప్రత్యక్షమైంది. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో అధికారులు ఖంగుతిన్నారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సోషల్ మీడియాపై నిఘా పెట్టి ఆరాతీయగా పట్టణంలోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడి నిర్వాకంగా గుర్తించారు. వెంటనే సీఐ రాజేందర్‌రెడ్డి మండల విద్యాధికారి వెంకయ్యగౌడ్‌తో కలిసి ప్రభుత్వ నెం.1 పాఠశాలకు చేరుకొని ఆరా తీశారు. వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన ఫోన్ నంబర్ ఆధారంగా పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు బందెప్పగా గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఆయన సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. అయితే, బందెప్ప ఫోన్ నుండే ప్రశ్నా పత్రాన్ని బయటకు పంపినట్లు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులతో పాటు తాండూరు తహశీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎంఈఓ వెంకటయ్యగౌడ్ సుమారు మూడు గంటల పాటు ఆయనను విచారించారు. అయితే, అదే పాఠశాలలో పదోతరగతి పరీక్షకు గైర్హాజరైన విద్యార్థికి సంబంధించిన ప్రశ్నపత్రాన్ని బందెప్ప తన ఫోన్‌లో ఫోటో తీసి వాట్సాప్‌లో పంపించినట్లు విచారణలో తేలింది. దీంతో పోలీసులు బందెప్పను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్ తరలించారు.

**పేపర్ లీకేజీలో నలుగురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు**

వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో జరిగిన పదవ తరగతి పేపర్ లీకేజ్ సంఘటనలో నలుగురు ఉపాధ్యాయులపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ప్రశ్నాపత్రం బయటకు రావడానికి కారణమైన ఇద్దరు ఉపాధ్యాయులు బందెప్ప, సమ్మప్పలతో పాటు పాఠశాలలో పరీక్ష విధి నిర్వాహణలో ఉన్న సీఎస్ గోపాల్, డీఓ శివకుమార్‌లను సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. తరగతి గదిలో ఇన్విజిలేటర్ విధుల్లో ఉన్న శ్రీనివాస్‌ను ఇన్విజిలేషన్ విధుల నుండి తొలగించారు. ఉపాధ్యాయులు బందెప్ప, సమ్మప్పలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇన్విజిలేటర్ శ్రీనివాస్ పాత్రపై సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఎంఈఓ పాత్రపై అనుమానాలు : బిఎస్పీ పార్టీ కన్వీనర్ సత్యమూర్తి**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో జరిగిన పదవ తరగతి పేపర్ లీకేజీ సంఘటనలో మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్ దొరశెట్టి సత్యమూర్తి ఆరోపించారు. సోమవారం ఆయన ఓ ప్రకటనలో పేపర్ లీకేజీ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. పేపర్ లీకేజీ విషయంలో ఎవరెవరు ఉన్నారు అనేది స్పష్టమైన దర్యాప్తు చేయాలని, ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఉపాధ్యాయులు బందెప్పతో పాటు ఎంఈఓ వెంకటయ్యగౌడ్ ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నామని ఆయన అన్నారు. ఎంఈఓ పై కూడ విచారణ చేపట్టాలని సత్యమూర్తి డిమాండ్ చేశారు.

# ప్రైవేటుకు దీటుగా.. ప్రభుత్వ వైద్య సేవలు

## జిల్లాకో మెడికల్ కాలేజీ

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ వైద్యారోగ్య శాఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలుతో జాతీయ ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్రం గణనీయ ప్రగతి సాధించింది. 2014తో పోల్చితే స్పష్టంగా కనిపిస్తుంది. 2014లో లక్ష ప్రసవాలకు 92గా ఉన్న మాతృ మరణాలు.. 2022లో 56కి తగ్గాయి. 2014లో 39గా ఉన్న శిశురణాలు 2022నాటికి 23కి తగ్గాయి. 2014లో 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలు 41 ఉంటే.. 2022 నాటికి ఆ సంఖ్య కాస్త 30కి పడిపోయింది. బాలింత మరణాలు 2014లో 25 ఉండగా.. ప్రస్తుతం 16కి తగ్గాయి. ఇమ్యూనైజేషన్ వ్యాక్సిన్ 2014లో 68 శాతంగా ఉంటే.. 2022 నాటికి అదికాస్త 100 శాతం చేరుకుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 2014లో 30 శాతం ఉంటే .. 2022 నాటికి 56 శాతానికి పెరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల సంఖ్య 98 శాతానికి పెరిగింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన నీతి ఆయోగ్ విడుదల చేసిన 4వ ఆరోగ్య సూచీల్లో తెలంగాణ రాష్ట్రం కేరళ, తమిళనాడు తర్వాత 3వ స్థానానికి చేరింది. తలసరి ప్రభుత్వం చేస్తున్న వైద్య ఖర్చుల్లో రూ. 1698లతో హిమాచల్ ప్రదేశ్, కేరళ తర్వాత తెలంగాణ రాష్ట్రం నిలిచింది. 2022-23 బడ్జెట్‌లో దానిని రూ. 3,091కి పెంచారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన హెల్త్ ఫిట్నేషన్ క్యాంపెయిన్‌లో 3 కేటగిరీల్లో అవార్డులు ప్రకటించగా .. తెలంగాణ రాష్ట్రం 3 అవార్డులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. హెల్త్ హబ్‌గా హైదరాబాద్ నగరం అంతర్జాతీయ గుర్తింపు కలిగిఉంది. దేశ విదేశీ ప్రజలు వైద్య సేవలకై హైదరాబాద్‌కు వస్తుండటం వలన హెల్త్ టూరిజం బాగా విస్తరించింది. గతంలో మూడు అంచెలు ప్రాథమిక సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ద్వితీయస్థాయి సేవలకు జిల్లాస్థాయి ఆసుపత్రులు, స్పెషాలిటీ సేవలకు మెడికల్ కాలేజీలుగా ఉన్న వైద్య సేవలు వ్యవస్థకు అదనంగా ప్రివెంటీవ్ సేవలకు బస్తీ, పల్లె దవఖానాలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు టిమ్స్‌లతో సహా 5 అంచెలు వ్యవస్థగా మార్చి ప్రజల ముంగిటకే ప్రాథమిక వైద్యాన్ని, పేదలకు అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు తెచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహించిన కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు కోటికి చేరువలో కంటి పరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన 2014లో తెలంగాణలో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా.. మొదటి దశలో 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసింది. 2021లో మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసింది. 2014లో తెలంగాణలో 700 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా.. 2021 నాటికి 1649 సీట్లకు పెరిగాయి. 2014లో 531 ఉన పీజీ మెడికల్ సీట్లు 2021లో 967కి పెరిగాయి. 2014లో 82 సూపర్ స్పెషాలిటీ సీట్లు ఉండగా.. 2021 నాటికి 153కి పెరిగాయి. ప్రతి జిల్లాలకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన తరువాత ఎంబీబీఎస్ సీట్లు 5240 .. పీజీ సీట్లు 2500లకు, సూపర్ స్పెషాలిటీ సీట్లు 1000కి చేరుతాయి. ఎయిమ్స్ తరహాలో హైదరాబాద్ నగరానికి నలువైపుల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తుంది.

1500 పడకలతో గచ్చిబౌలిలో టిమ్స్‌ను ఏర్పాటు చేసింది. పట్టణ పేదలకు నాణ్యమైన ప్రభుత్వవైద్య సేవలను అందించే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్లఓ 256 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం నెలకొల్పింది. వీటి స్ఫూర్తితో సీఎం కేసీఆర్ ఆదేశాలతో 141 మున్సిపాలిటీల్లో కొత్తగా 288 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వ్యాధుల నిర్ధారణలో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు 57 రకాల రోగనిర్ధారణ పరీఓలను ఉచితంగా చేయుటకు తెలంగాణ డయాగ్నిస్టిక్స్ పేరుతో ల్యాబ్‌లను నెలకొల్పి.. ప్రభుత్వ ఆసు పత్రులకు అనుసం ధానం చేసింది. ప్రాథమిక స్థాయిలో మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే ల్యోంతో రాష్ట్ర వ్యాప్తంగా 4745 సబ్ సెంటర్లను పలెలన దవాఖానాలుగా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.

# టెన్త్ పేపర్ బయటికి రావడంపై సమగ్ర విచారణ జరిపించాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన 10వ తరగతి ప్రశ్నాపత్రం బయటికి రావడంపై విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. ప్రశ్నాపత్రం బయటికి రావడంపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తాండూర్‌లో టెన్త్ ప్రశ్నాపత్రం గంటలోపే బయటికి రావడంపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లక్షలాది మంది విద్యార్థులకు నష్టం జరగకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఉదయం 9.37 గంటలకే వాట్సాప్ ద్వారా 10వ తరగతి పరీక్షా పత్రం బయటికి రావడం పట్ల సమగ్ర విచారణ జరిపించాలని అఃఇల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎస్ఎస్సీ ప్రశ్నాపత్రం బయటికి రావడం అంటే పరీక్షల నిర్వహణ పట్ల విద్యా శాఖ ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థం అవుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుటన లక్ష్మణ్ విమర్శించారు. విద్యార్థులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రశ్నాపత్రం బయటికి రావడం సిగ్గుచేటు: ట్రస్మా**

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన 10వ తరగతి పరీక్షల పేపర్ వాట్సాప్‌లో బయటికి రావడం సిగ్గుచేటని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయ ఇన్విజిలేటర్ల నిర్వాకమేనని ఆయన విమర్శించారు. కార్పొరేట్ సంస్థలు చెల్లించే పాపపు సొమ్ముకు ఆశపడి చిన్నారుల జీవితాలను నాశనం చేయవద్దని, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని శేఖర్‌రావు డిమాండ్ చేశారు.

# దేశంలో రెండు రకాల ఆధార్‌కార్డులు అందజేయాలి: పరిపూర్ణానంద స్వామి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతదేశంలో రెండు రకాల ఆధార్‌కార్డులు అందజేయాలని పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం వీరహనుమాన్ విజయయాత్ర నిర్వహించారు. నిజామాబాద్ రోడ్డు మడేలేశ్వర దేవాలయం నుండి ప్రారంభమై టవర్ మీదిగా తహశీల్ చౌరస్తా చేరుకున్నారు. ఈ ర్యాలీలో హనుమాన్ దీక్ష పరులు మహిళలు, చిన్నారులు వివిధ వేషాలతో జైశ్రీరామ్ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రాముడు, ఆంజనేయుడు జన్మించారని శ్రీ వెంకటేశ్వర స్వామితో పాటు అయ్యప్పస్వామి దక్షిణ భారతదేశంలో ఉన్నారన్నారు. .హిందూ ధర్మం కాపాడాలంటే భారతదేశంలో రెండు రకాల ఆధార్ కార్డులను అందజేయాలని అందులో ఒకటి హిందువులకు రెండవది హిందూ సాంప్రదాయాలను పాటించే వారికి అందజేయాలని మిగతావారు ఎవరైనా ఉంటే పాకిస్తాన్ బంగ్లాదేశ్ ఇతర ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, బిజెపి ఇంచార్జీ రవీంధర్‌రెడ్డి, డా. భీమనాతి శంకర్, డా. రాజిరెడ్డి, హనుమాన్ భక్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

# చెన్నై సూపర్‌కింగ్స్ సూపర్ విక్టరీ

## 12 పరుగుల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్ ఓటమి



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా చెన్నై చేపాక్‌స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్ బౌలర్లకు చుక్కలు చూపించారు. సిఎస్కే బ్యాటర్లు రెచ్చిపోయి ఆడారు. దాంతో సిఎస్కేభారీ స్కోరే చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 217 పరుగులుచేసి ఎల్లెస్జీ జట్టుకు 218 పరుగుల లక్ష్యం విధించింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన లక్నో సూపర్‌జెయింట్స్ ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఒకదశలో 200కు లోపే స్కోరుచేస్తుందని భావించిన లక్నోజట్టు చివరకు 12 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన సిఎస్కే జట్టులో రుతురాజ్ గైక్వాడ్ 31 బంతుల్లో 57 పరుగులుచేసాడు. మూడు ఫోర్లు నాలుగు సిక్సర్లు రాబట్టి మరోసారి అర్ధసెంచరీతో రాణించాడు. డేవోన్ కాన్వే 29 బంతుల్లో 47 పరుగులుచేసి ఐదుఫోర్లు, రెండు సిక్సర్లతో రాణించాడు. చివరిలో అంబటిరాయుడు 14 బంతుల్లో 27 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచాడు. రవి బిష్ణోయ్‌మూడు వికెట్లు తీసాడు. గత మ్యాచ్‌లో ఐదు వికెట్లుతీసిన మార్క్ వుడ్ ఈమ్యాచ్‌లో నాలుగు ఓవర్లలో 49 పరుగులు సమర్పించుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టుకు ఓపెనర్లు రుతురాజ్‌గైక్వాడ్ డెవోన్ కాన్వేలు శుభారంభంచేసారు. రుతురాజ్ ఆరంభంనుంచే భారీ షాట్లకు దిగాడు. క్లీన్స్ ఆట్స్‌తో పరుగులు సాధించాడు. బౌండరీల వర్షం కురిపించాడు. గత మ్యాచ్‌లో విఫలం అయిన కాన్వే ఈమ్యాచ్‌లో ఫామ్‌లోకి వచ్చాడు. వీరి ధాటికి చెన్నై తొమ్మిది ఓవర్లలోనే 110 పరుగులకు చేరింది. బౌలింగ్‌కువచ్చిన బిష్ణోయ్ తర్వాత రుతురాజ్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే కాన్వేకూడా ఔట్ అయ్యాడు. శివమ్‌దూబే 27 పరుగులతో వేగంగా ఆడి ఔట్ అయ్యాడు. మొయిన్ ఆలీ 19, బెన్‌స్టోక్స్ 8, జడేజా మూడు పరుగులతో విఫలం అయ్యారు. అంబటిరాయుడు మాత్రం మంచి బ్యాటింగ్ తీరుచూపించాడు. రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో జట్టుస్కోరును 200 దాటించాడు. చివరి ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ధోని వరుస బంతుల్లో రెండు సిక్సర్లు బాదాడు. దాంతో స్టేడియం ఒక్కసారిగా చప్పట్లతో హోరెత్తిపోయింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన లక్నో జట్టు బ్యాటర్లు చివరి వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. చివరకు 12 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# 100 నియోజకవర్గాల్లో ఇంటింటికి టిడిపి

## త్వరలో బస్సుయాత్రలు: కాసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్3:** రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ నుంచి దూరమైన తెలుగుదేశం పార్టీ క్రమేపి విస్తరించేందుకు కసరత్తు చేస్తోంది. రాష్ట్రం విడిపోయినా తెలుగువారంతా ఒక్కటేనని కలిసి అభివృద్ధి సాదిద్దామనే నినాదంతో ముందుకు పోతుంది. తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. జ్ఞానేశ్వర్ సీనియర్ల సహకారంతో పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. నాయకత్వం కొరతతో తొలుత 7 నియోజకవర్గాల్లో ప్రారంభమైన ఇంటింటికి తెలుగుదేశం ప్రస్తుతం 100 నియోజకవర్గాల్లో విస్తరించిందని, ఇది తమ పార్టీకి సుభ సూచకమన్నారు. ఇటీవల 41వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ప్రతినిధుల సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రతినిధుల సభ పార్టీ శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ ప్రోత్సాహంతో త్వరలో బస్సు యాత్రలు చేపట్టేందుకు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలను చేస్తూ ఎక్కడికక్కడ కమిటీలను నియమిస్తూ ముందుకు వెళ్లాలనే రాజకీయ ఎత్తుగడతో పార్టీ ముందుకు వెళ్లుతుంది. కరీంనగర్ నుంచి ఆదిలాబాద్ వరకు తొలివిడత బస్సు యాత్ర నిర్వహించాలని టిడిపి నిర్ణయించింది. కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో బిఆర్ఎస్, బిజెపికి ప్రత్యామ్నాయంగా ప్రజలు టిడిపిని కోరుకుంటున్నారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ టిడిపి బస్సు యాత్ర కరీంనగర్ నుంచి సింగరేణి ప్రాంతాల మీదుగా ఆదిలాబాద్ వరకు నిర్వహించి ఉత్తర తెలంగాణలో పార్టీ ఊపు తీసుకువచ్చేందుకు కార్యాక్రమాలు రూపొందిస్తున్నారు.

**పేదల అభివృద్ధి కోసం కృషి చేసేది టిడిపినే:** పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేసే పార్టీ తెలుగుదేశం అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో కాసాని సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ నుంచి వివిధ పార్టీల చెందిన నేతలు వల్లభనేని జాహ్నవి, సుజాత, సురేఖ, జె.వినోద్, వీరాచారి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి హాయంలోనే బీసీలకు మొదటిసారి రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. వీటి వల్ల వెనుకబడిన వర్గాలు నాయకులుగా ఎదిగారని, టిడిపిలో నాయకులుగా తయారైన వారు అన్ని పార్టీలలో ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం సభ, టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం ప్రతినిధుల సభలను విజయవంతంగా జరుపుకున్నామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, వార్డు వరకు శ్రేణులకు కరపత్రాల పంపణీ ద్వారా తీసుకెళ్తున్నారని చెప్పారు.

# యువత కోసం ప్రతిపక్షాలు ఏకం కావాలి

## వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ పార్టీలు రాజకీ యాలను పక్కన పెట్టి యువత కోసం ప్రతిపక్షాలు అన్నిఏకం కావాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మన జెండాలు వేరైనా ఒక్క అజెండాతో నిరుద్యోగుల కోసం కలిసి పోరాటం చేద్దామన్నారు. దీనికి ఎవరునాయకత్వం వహించినా తనకు అభ్యంతరం లేదన్నారు. టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం గతంలో ఎన్నో ఉద్యోమాలను లీడ్ చేసిన వ్యక్తి అన్నారు. ఏప్రిల్ 10నసమావేశమై నిర్ణయం తీసుకుందాం అన్నారు. ప్రగతిభవన్ ముందు, లోపల కూడా ధర్నాకు అను మతి వస్తుందన్నారు. సిబిఐ విచారణ కూడా జరుగుతుందన్నారు. తెలంగాణలో 55 లక్షల మంది నిరుద్యోగుల బాధపడుతున్నారని, వారికి ప్రతి సంవత్సరం నిరుద్యోగ జాబ్ క్యాలెండ్ విడుదల చేస్తామని చేయలేదన్నారు. 80వేల ఉద్యోగాలు అన్ని చెప్పి33వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అందులో ఎనిమిదివేల ఉద్యోగాలకు మాత్రమే పరీక్షలు జరిగాయన్నారు. నిరుద్యోగులతో ఓట్లు వేయించుకుని విస్మరించారని మండిపడ్డారు.

# ఆర్‌బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నీరజ్ నిగమ్

**ముంబయి, ఏప్రిల్ 3:** భోపాల్‌లోని రిజర్వుబ్యాంకుప్రాంతీయ డైరెక్టర్‌గా ఉన్న నీరజ్ నిగమ్‌ను రిజర్వుబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించింది. బ్యాంకింగ్ రంగంలో మూడు దశాబ్దాలపాటు విశేషానుభవం కలిగిన నీరజ్ రెగ్యులేషన్, సూపర్‌వైజింగ్, మానవ వనరులు నిర్వహణ, ఆర్‌బిఐ ఆవరణల నియంత్రణ, కరెన్సీ మేనేజ్‌మెంట్, బ్యాంకు ఖాతాలు ఇతర ప్రాంతాల్లో పనిచేసారు. రిజర్వుబ్యాంకుపరిధిలోని వివిధ ప్రాంతీయ కార్యాలయాలతో పాటు సెంట్రల్ కార్యాలయంలోకూడా పనిచేసారని ఆర్‌బిఐ ప్రకటన విడుదలచేసింది. ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కస్టమర్ అవగాహన, పరిరక్షణ విభాగాం, ఆర్థిక సమ్మిళిత చేకూర్పు, అభివృద్ధి, న్యాయవిభాగం, సెక్రటరీ విభాగాలనుపర్యవేక్షిస్తారు. సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచులర్ డిగ్రీ ఉన్న నిగమ్ భోపాల్‌లోని బర్కతుల్లా వర్సిటీలో చదివారు. తదనంతరం సిఎఐఐబి నుంచి సర్టిఫైడ్ అభ్యర్థిగా ధృవీకరణ పత్రం కూడా సాధించారు.

# ఎస్‌బిఐ సేవలకు అంతరాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ సేవలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం నుండి దేశవ్యాప్తంగా ఎస్‌బిఐ సేవలు జరగడంలేదు. ఈ క్రమంలో పలువురు ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చింది. యుపిఐ, యోనో, యోనో లైట్, నెట్ బ్యాంకింగ్ లావాదేవీలు జరగడం లేదని పలువురు ఎస్‌బిఐ ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఈ నెల 1వ తేదీ నుండి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గత ఏడాదికి సంబంధించిన లావాదేవీలను బ్యాంకులు ముగింపు చేయడంతో పాటు, కొత్తగా కార్యకలాపాలను ప్రారంభించినందున మార్చి 31న, ఏప్రిల్ 1వ తేదీన వినియోగదారులకు బ్యాంకులు నేరుగా ఎలాంటి సేవలను అందించ లేదు. ఇదే సమయంలో యోనో, నెట్ బ్యాకింగ్‌లు కూడా పని చేయలేదు. మళ్లీ ఇప్పుడు కూడా బ్యాంకు సేవలు నిలిచిపోవడంతో పలువురు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# 10 వరకూ భద్రాచలం తలంబ్రాల బుకింగ్: ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** భక్తుల నుండి వస్తోన్న వినతుల నేపథ్యంలో భద్రాచలం శీతారాముల కల్యాణ తలంబ్రాలను అందించే గడువును ఈ నెల 10వ తేదీ వరకూ పొడిగించినట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో తలంబ్రాల కోసం ఇప్పటి వరకూ లక్షమందికి పైగా బుకింగ్ చేసుకున్నారన్నారు. ఇందులో ఇప్పటి వరకూ 50 వేల మంది భక్తులకు హోండెలివరీ చేసినట్లు చెప్పారు. బుక్ చేసుకున్న భక్తులకు రెండు మూడు రోజుల్లో తలంబ్రాలు అందిస్తామన్నారు. గత యేడాది 88వేలమంది బుక్ చేసు కుంటే, ఈసారి ఇప్పటికే లక్షమంది నమోదు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్నిఆర్టీసీ కార్గోపార్శిల్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చన్నారు.

# పంట నష్టంపై సక్రమంగా జరగని సర్వే

## పరిశీలనలో వెల్లడైందన్న రైతు స్వరాజ్య వేదిక

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు జరిగిన పంట నష్టంపై వ్యవసాయ అధికారులు చేస్తున్న సర్వే సక్రమంగా లేదని, పలు లోపాలు చోటు చేసుకుంటున్నాయని రైతు స్వరాజ్య వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అధికారులు చేస్తున్న సర్వే తీరు తెన్నులపై మానవ హక్కుల వేదిక సభ్యులు, రైతు స్వరాజ్య వేదిక వాలంటీర్లు కలిసి వివిధ జిల్లాల్లో జరిపిన పరిశీలనలో రైతులకు జరుగుతున్న అన్యాయాలు వెలుగులోకి వచ్చాయని సోమవారం వేదిక కన్వీనరు కన్నెగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతులతోసహా పంట నష్టపోయిన వారందరికీ ఎకరానికి 10వేల రూపాయలు ఇస్తామని, ఇందుకు సర్వే చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినా, అధికారులు మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఇటువంటిలోటు పాట్లను సరిదిద్ది రైతులతో సమానంగా కౌలు రైతులకు పంట నష్టంతోపాటు, రైతు బంధు ఇచ్చే విషయంపై కూడా సీఎం కేసీఆర్ పాజిటివ్ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటమి తథ్యం

## సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ(బీజేపీ) ఓటమీ తథ్యమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ నెల 14 నుంచి మే 14 వరకు రాష్ట్ర వ్యాప్తింగా బీజేపీకో హటావో.. దేశ్‌కో బచావో పేరుతో సీపీఐ ఇంటింటి యాత్రను 119 నియోజకవర్గాల్లో నిర్వహించనుందని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల మరియు రాష్ట్ర ప్రజాసంఘాల ఆఫీస్ బేరర్లసమావేశం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కూనంనేని మాట్లాడారు. ఇంటింటికి సీపీఐ పాదయాత్ర కార్యక్రమం ద్వారా పాలకుల ప్రజా వాగ్దానాల అమలుకై సమరశీలంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మే 14న జరిగే కొత్తగూడెం బహిరంగ సభను లక్ష మందితో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం



**శంషాబాద్ ఏప్రిల్3,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు ఓ స్మగ్లర్ వద్ద నుండి 13 లక్షల రూపా యల విలువైన 20010 గ్రాముల బంగారాన్ని సోమవారం స్వాధీనం చేసు కున్నారు. నిందితుడు సీని ఫక్కిలో బంగారాన్ని తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుపబడ్డారు. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన నిందితుడు సిని ఫక్కిలో బంగారాన్ని ఫేస్టు రూపంలో మార్చి క్యాప్సిల్స్‌గా తయారు చేసి వాటిని శరీర అంతర్భాగంలోదాచుకొని వచ్చాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు ఆసుపత్రికి తరలించి అతడి శరీరంలోనుండి బంగారాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో కొత్తగా 20 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్3:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,559పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4778మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,44,186 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,305 మంది కోలుకోగా (99.50శాతం) సోమవారం 21 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 143కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 6 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# రాష్ట్రంలో సిఎం ఉన్నాడా?: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసలు సిఎం ఉన్నాడా? పాలన సాగుతుందా అంటూ బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పాలన పక్కన పెట్టి రాజకీయాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉసురు పోసుకుంటున్నారన్నారు. ఎస్ఎస్‌సి పేపర్ లీకవడం ఏమిటన్నారు. ఒక్క పరీక్ష కూడా ప్రభుత్వం సరిగ్గా పెట్టలేకపోతుందన్నారు. ఎంసెట్ పేపర్ గతంలో మూడు లీక్ అయిందన్నారు. మీ సర్కార్ వల్ల జీవితాలు ఆగం అవుతున్నాయన్నారు. మీ చేతగాని తనం వల్ల విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలోకి నెట్టబడుతుందన్నారు. ఎంతసేపు రాజకీయాలేనా అంటూనప్రశ్నించారు. ఊర్లు తిరగడానికి సమయం ఉంటుంది, కానీ సమీక్ష చేయడానికి సిఎంకు సమయం ఉండటం లేదా? అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# నవనీత కృష్ణ అలంకారంలో కోదండరాము నిదర్శనం

**ఒంటిమిట్ట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా నాలుగవరోజు సోమవారం ఉదయ ం నవనీత కృష్ణాలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీదుల్లో భక్తులకు ముగ్ధమనోహరంగాధర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంట ల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిసు ఒడగా మంగళవా యిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది.

రవితేజ తాజా చిత్రంరావణాసుర... సుధీర్‌వర్మ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా రాబోతోంది.. ఈనేపథ్యంలో సుశాంత్ 'రావణాసుర' విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# 'రావణాసుర' చేయటానికి అదే కారణం

**'రావణాసుర' మీరా? రవితేజనా?**

సుశాంత్ యాజ్ రామ్‌ని రావణాసుర పోస్టర్ రిలీజ్ చేశారు.. రావణాసుర టైటిల్ రోల్ రవితేజగారు చేస్తున్నారు.. ట్రైలర్‌నుచూస్తే గ్రే షేడ్స్ అందరికీ నచ్చుతాయి.. హీరోస్ డోంట్ ఎగ్జిస్ట్ అనే ట్యాగ్‌లైన్ ఉంది.. మరి ఇందులో రాముడు ఎవరో.. రావణాసురుడు ఎవరో సినిమా చూసి తెలుసుకో వాల్సిందే.. రావణాసుర చాలా ఎక్స‌యిటింగ్ థ్రిల్లర్ ... కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి... ట్రీట్‌మెంట్ కొత్తగా ఉంటుంది..

**మీరు థ్రిల్లర్ చేయటం ఇదే తొలిసారి కదా?**

అవును.. ఇచట వాహనములు నిలుప రాదు.. లో కొంత థ్రిల్లర్ ఉంటుంది.. కానీ కంప్లీట్ థ్రిల్లర్ మాత్రం రావణా సురే..ఇందులో కొత్తగాకన్పించే అవకాశం వచ్చింది... ఈసినిమా చేయటానికి కారణం అదే. వెర్సటైల్ యాక్టర్‌గా అన్ని రకాల పాత్రలు చేయాలనేది నా ఆలో చన.. రావణాసురలో ఆ కొత్తదనం కన్పిస్తుంది..

**రావణాసుర కథ చెప్పినపుడు ఎలా అన్పించింది?**

అభిషేక్‌గారు ఫోన్ చేసి చెప్పినపుడు, ఒక కథ రెడీ చేసి సినిమాచేయాలనే ఆలోచనలో ఉన్నాను..అభిషేక్ గారికి కూడ అదే చెప్పాను.. కానీ కథ విన్నపుడు మాత్రం చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది. రవితేజగారిని ఎపుడూ ఇలా చూడలేదు. ఒక ప్రేక్షకుడిగా నాకు చాలా కొత్తగా అన్పించింది.. నా పాత్ర చాలా కీలకంగా ఉంది. సినిమా అంతా ఉంటుంది..దీనికి మరో డైమెన్షన్ తోడైతేబావుటుందని చెప్పాను.. సుధీర్‌వర్మ గారికి కూడఅది నచ్చి చాలా సాఫ్ట్‌గా వర్క్ చేసి నేను అనుకున్న దానికంటే అద్భుతంగా ఆ డైమెన్షన్‌ను తీసుకొచ్చారు. మరో లేయర్ యాడ్ అయ్యింది.. రవితేజగారికి కూడ ఇది చాలా నచ్చింది.. నేను అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది.

**రవితేజతో కాంబినేషన్ సీన్లు ఎలా ఉంటాయి?**

కచ్చితంగా థియేటర్లో చాలా ఆసక్తికరంగా ఉంటాయి. రవితేజ గారిని కొత్తగా చూపించారు. నన్ను కొత్తగా చూపించారు. సీన్స్ అన్నీ ఇంట్రెస్టింగ్‌గా ఎక్సయిటింగ్‌గా ఉంటాయి.

**నిర్మాత అభిషేక్ నామా నిర్మాణంలో చేయటం ఎలా అన్పించింది?**

అభిషేక్‌గారితో గ్రేట్ జర్నీ నిజానికి ఈ సినిమాలో ఈ పాత్రని నన్ను తీసుకోవాలనే ఆలోచన కూడ ఆయనిదే. ఈ సందర్భంగా అభిషేక్‌గారికి కృతజ్ఞతలు.

**ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 15 సంవత్సరాలు అవుతున్నాయి. అయితే సినిమాలు మాత్రం చాలా సెలెక్టివ్‌గా గ్యాప్ తీసుకొని చేస్తున్నారని అన్పిస్తోంది?**

అక్కినేని కుటుంబం నుంచి రావటం నా అదృష్టం.అయితే నేను మొదటి నుంచి నుంచి కూడ నాకు వస్తున్న అవకాశాలతోనే ముందుకు వెళ్లాను.. కొన్ని సినిమాలు ఆలస్యం కావటం, అనుకున్న సమయానికి రాకపోవటం, ఇలా నాచేతుల్లో లేనివి కూడ కొన్ని జరిగాయి..ఇంత గ్యాప్ ఎందుకు వస్తుందని కొన్ని సార్లు నాకే తెలియదు.. అయితే ఇంత గ్యాప్ వచ్చినా నా మైండ్లఓ ఎపుడూ నెక్ట్స్ సినిమా చేస్తున్నామనే స్ఫూర్తి ఉండేది. చిలసౌ తర్వాత ఇక గ్యాప్ తీసుకోకూడదని బలంగా నిర్ణయించుకున్నాక కోవిడ్ వచ్చింది.. దీంతో మళ్లీ గ్యాప్ వచ్చింది. అయితే గత ఆరు మాసాలుగా చాలా బిజీగా ఉన్నాను..సోలో హీరోగా. ఒక కథ ఓకేచేశాను.. ఇంకొన్ని కథలు వింటున్నా.

**అలవైకుంఠపురములో తర్వాత మీ కెరీర్ మరో మలుపుతీసుకుందని అనుకోవచ్చా?**

అలవైకుంఠపురములో నాకు మంచి పేరుతీసుకొచ్చింది.. నార్త్‌లో కూడ ఫేం తీసుకొచ్చింది.. అయితే ఈసినిమా తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి. అయితే నేను అన్నీచేయలేదు..రావణాసుర, భోళాశంకర్, ఇలా ఎక్సయిట్ చేసినసినిమాలు మాత్రమే చేశా.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

సోలో హీరోగా ఈ ఏడాది ఒక సినిమా ఉంటుంది.. అలాగే మెగాస్టార్ చిరంజీవిగారితో భోళశంకర్ సినిమా చేస్తున్నా.

# 'విరూపాక్ష'లో కథే హీరో: సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మిస్టిక్‌థ్రిల్లర్ విరూపాక్ష సంయుక్తమీనన్ కథానాయిక.. కార్తీక్ దండు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు బి.సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21 ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్నివిడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఇపటి వరకు విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈ మూవీ నుంచి పాత్రలను పరిచయం చేస్తూ



నిర్వహించిన కార్యక్రమంలో యూనిట్ పాల్గొంది.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, 2019లో ఈ కథ విన్నానని అన్నారు. చిన్న ఆఫీసులో ఈ కథ వినటం జరిగిందన్నారు. ముందుగా సుకుమార్ నుంచి కాల్ వచ్చిందన్నారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని అపుడే ఫిక్స్ అయ్యానని అన్నారు. ఈసినిమాను చూసి మా అమ్మ, మీ అమ్మగారు గర్వంగా చెప్పుకుంటారు. ఈసినిమాను ఎంతో అద్భుతంగా తెరకెక్కించారన్నారు. దర్శకుడు కార్తీక్‌కు హ్యాట్సాఫ్ అన్నారు.. పాటలుబాగా వచ్చాయన్నారు. అందరూ ఎంతగానో సహకరించారన్నారు. ఈసినిమా అందరినీ నచ్చితీరుతుందని అన్నారు. మా నిర్మాతలకు ఎపుడూ రుణపడిఉంటానని అన్నారు. ఓ ఫిక్షన్ స్టోరీ అందరికీ రీచ్ అవుతుందని పాన్‌ఇండియాలో రిలీజ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంయుక్త మీనన్, కార్తీక్ దండు, నిర్మాత బివిఎస్‌ఎన్‌ప్రసాద్, నటుడు సాయిచంద్, సునీల్, బ్రహ్మాజీ, శ్యామల, అభినవ్, అజయ్, కెమెరామెన్ శ్యాందత్, ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర తదితరులు మాట్లాడారు.

# అంతర్జాతీయ పురస్కారాలు



బాలీవుడ్ నటుడు ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్ ప్రధాన జంటగా నటించిన ఇటీవల సెన్సేషన్ మూవీ బలగం. మరోసారి వార్తల్లోకెక్కింది.. కమెడియన్ నుంచి దర్శకుడిగా మారిన వేణు యెల్దండి ఈ ఫ్యామిలీ డ్రామాకి దర్శకత్వం వహించారు.. ఉక్రెయిన్‌లోజరిగిన ఓంక్యో ఫిల్మ్ అవార్డుల్లో ఈచిత్రం ఇప్పటికే ఉత్తమ డ్రా మా ఫీచర్‌ఫిల్మ్‌గా అవార్డును గెల్చుకుంది.. తాజాగా మరో 4 అవారుడ్లను గెలుచుకుంది.. వాషింగ్టన్ డిసి ఇంటర్నేషనల్ సినిమా ఫెస్టివల్‌లో ఉత్తమ ఫీచర్ డైరెక్టర్, ఉత్తమ నటుడు (ప్రియదర్శి),ఉత్తమ నటి (కావ్య కళ్యాణ్‌రామ్) ఉత్తమ కథ (వేణు యెల్దండి) అవార్డులను గెలుచుకుంది.. అంతేకాదు రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులను సొంతం చేసుకుం టుందని యూనిట్ సంతోషంగాఉంది.. మురళీధర్‌గౌడ్, జయరామ్, రూప, రచ్చరవి తదితరులు నటించారు.. ఈచిత్రాన్ని హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి నిర్మించారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.



న్యూ ఫోటో షూట్ ప్రగ్యాజైస్వాల్

# లైకా ప్రొడక్షన్స్ చేతికి 'మిషన్: చాప్టర్1'

భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ వరుస సక్సెస్‌లను సొంతం చేసుకుంటున్నారు ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్. సినిమాలను నిర్మించటంతోపాటు డిస్ట్రిబ్యూషన్ రంగంలోనూ తనదైన పంథాలో ఈ సంస్థ రాణిస్తున్న సంగతి తెలిసిందే.. ఎవరూ టచ్ చేయని సినిమాలను ప్రేక్షకులకు అందిస్తోంది లైకా ప్రొడక్షన్స్.. కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ హీరోగానటిస్తున్న తాజాగా చిత్రం మిషన్: చాప్టర్1. తాజాగా లైకా ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్నక్రేజీ చిత్రాల జాబితాలో చేరింది.. ఈచి త్రానికి ఎం.రాజశేఖర్ ఎస్,స్వాతి నిర్మాతలు..



సినీ ఇండస్ట్రీలో దిగ్గజ చిత్రాలుగా అందరి అభిమానాలను పొందిన 2.0,పొన్నియిన్ సెల్వన్, ఇండియన్2 చిత్రాలు సహా ఎన్నో భారీ చిత్రాలనులైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా మిషన్: చాప్టర్ 1 సినిమాను విశ్లేషించి ఒక పరిమితమైన హద్దులను లేకుండా అన్నివర్గాల ప్రేక్షకులను అకట్టుకుంటుందని భావించింది లైకా టీం... ఈ క్రమంలో భాషా పరమైన హద్దులను ఈసినిమా దాటుతుందని, లైకా ప్రతినిధులు భావించారు.. దీంతో లైకా సంస్థ మిషన్: చాప్టర్ 1చిత్రాన్ని నాలుగు భాషల్లో భారీఎత్తున విడుదల చేయటానికి సిద్ధమైంది.. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్, ఆడియో, థియేట్రికల్ రిలీజ్‌కు సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. విజయ్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఎమీజాక్సన్ ఈచిత్రంలో నటిస్తున్నారు.. జైలును సంరక్షించే ఆఫీసర్ పాత్రలో ఆమె కన్పించనున్నారు. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా కోసం లండన్ జైలును పోలిఉండేలా చెన్నైలో భారీగా ఖర్చుతో ఓ జైలు సెట్ వేశారు. హీరో అరుణ్ విజయ్ ఆయనే స్వయంగా యాక్షన్ సన్నివేశాల్లో నటించారు. దీంతో ఆయా సన్నివేశాలు చాలా రియలిస్టిక్‌గా వచ్చాయి..

# రష్మిక మందన్న 'రెయిన్‌బో' ప్రారంభం

రష్మిక మందన్న ప్రధానపాత్రలోబ్రీజ్ రొమాంటిక్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ రెయిన్‌బో.. ఈచిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు. ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు అనౌన్స్ చేశారు. ప్రారంభం నుంచి డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణ సంస్థ, దాని విలక్షణమైన కథాంశాలు, నాణ్యమైన విలువలకు పేరొందింది... రష్మిక మందన్న ప్రధాన పాత్రలోనటిస్తోంది.. నూతన దర్శకుడు శాంతరూబన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సోమ



వారం ఘనంగా జరిగింది.. తొలి సన్నివేశానికి ప్రముఖ నటి అక్కినేని అమల క్లాప్ ఇచ్చారు.. అల్లు అరవింద్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. సురేష్‌బాబు స్క్రిప్టును అందించారు.. సందీప్ కిషన్, శరత్ మరార్, సుప్రియ అక్కినేని, బాపి, వెంకీ కుడుముల, కెకె రాధామోహన్, దామోదర్‌ప్రసాద్, దర్శకుడు శశికిరణ్, రిలయెన్స్ శ్రీధర్, జెమినీ కిరణ్ హాజరై టీంకు బెస్ట్ విషెస్ తెలిపారు. నటుడు దేవ్ మోహన్ ఈసినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నారు.. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం, భాస్కరన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈరెండూ సినిమాలో ఆకర్షణగా ఉండబోతున్నాయి.. రష్మిక మాట్లాడుతూ, ఈచిత్రం కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నానని అన్నారు. దర్శకుడు శాంతరూపన్ అద్భుతమైన కథతో వచ్చారన్నారు.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు.టీం అందరితో కలిసి పనిచేయటానికి ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఒకే ఒక జీవితం తర్వాత మరో మంచి కథతో మీ ముందుకు రాబోతున్నామన్నారు. దర్శకుడు శాంతరూపన్ చాలా మంచి కథను. రాసుకున్నారని అన్నారు. రష్మికగారికి కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శాంతరూన్, దేవ్ మోహన్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 7నుంచి ప్రారంభం అవుతుందని అన్నారు.

# నేను దేనికోసం ఎదురు చూడను..



నాచురల్ స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ దసరా. మార్చి 30న విడుదలై బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంది.కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు.. దసరా మూవీ సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతున్న సందర్భంగా నాని మీడియాతో మాట్లాడారు.

**దసరా విజయం ఎలా అన్పించింది?**

సినిమా చూసిన వారంతా గొప్పగా స్పందిస్తున్నారు.. విడుదలైనప్పటి నుంచి నా ఫోన్ మ్రోగుతూనే ఉంది.. మాట్లాడి చాలా కాలం అయిన వారుకూడ ఎమోషనల్‌గా మెసేజ్‌లు పెడుతుంటే, దీని కోసమే సినిమా తీశాం కదా అన్పించింది.. చాలా ఆనందంగా ఉంది.

**దసరాలో చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సీన్లు ఏంటి?**

దసరా లొకేషన్‌లోఎంజాయ్ చేస్తూచేసిన సీన్ ఏది లేదు.. అన్నీ చాలాకష్టపడి చేసిన సీన్లే.. ధుమ్ము, ధూళి, వేడి మధ్య పనిచేశాం...అయితే బాగా వస్తున్నాయని ఫీలింగ్ మాత్రం అన్ని సీన్లకు ఉంది.. థియేటర్‌లోఎలా ఉంటుందో అని ఎక్సయిటెడ్‌గా అన్పించిందిమాత్రం దసరా క్లైమాక్స్. ప్రేక్షకులతో కలిసి థియేటర్‌లో చూడటానికి చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూశాం.. ఆన్‌లైన్ ఎడిటింగ్ చూసినపుడు మేం షాకయ్యాం.. మీరు కంప్లీట్ రీరికార్డింగ్‌తో చూసే సరికి ఆ ఇంపాక్ట్ ఇంకా పెరిగింది

**రామ్‌చరణ్‌కు రంగస్థలం, అల్లుఅర్జున్‌కు పుష్ప.. మీకు దసరా.. అని సోషల్‌మీడియాలో మాట్లాడుకుంటారు.. ఈసినిమా మీలో నటుడికి తృప్తిని ఇచ్చిందా?**

నటుడిగా నేను ఆనందపడతాను.. కానీ తృప్తి పడను.. ఎపుడూ తృప్తి పొందుతామో ఇంకా ప్రయత్నం చేయటంలో అలసత్వం వచ్చేస్తుంది. ఈసినిమాకే కాదు.. ఏ సినిమాకు తృప్తి పడను.. ఆనందం మాత్రం ఉంటుంది. దసరాతో టీం అందరికీ మంచి పేరు వచ్చింది. గ్రేట్ ఫీలింగ్.

**ఇపుడు మాస్ట్ రస్టిక్ సినిమాలు నడుస్తున్నాయికదా.. ఇలాంటి సినిమా కోసం ఇన్నాళ్లు ఎదురుచూశారా?**

నేను దేనికోసం ఎదురుచూడను.. దసరా మాస్ సినిమా.. పెద్ద బ్లాక్‌బస్టర్..ఈసినిమా విడుదలకు ముందే దాని నుంచి బయటికి వచ్చాను.. ఇపుడు ఆరేళ్ల పాపకి తండ్రిగా ఓ సినిమా చేస్తున్నా.. నేను ఏ బ్రాకెట్‌లో పడకూడని భావిస్తాను.. అన్ని వర్గాలప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేయాలనేది నా ఆలోచన.. జెర్సీ ఫ్యాన్స్ ఉన్నారు.. ఇపుడు దసరా ఫ్యాన్స్ ఉన్నారు.. వాళ్లకి సినిమా ఉండాలి..వీళ్లకి సినిమాఉండాలి... నటుడిగా ఈ వైవిధ్యం ఉండలాఇ

**దసరాకు నార్త్ నుంచి స్పందన ఎలా ఉంది?**


చాలా అద్భుతంగా ఉంది.. చాలా గొప్ప రివ్యూలు వచ్చాయి.. చూసినవారంతా ఈ ఏడాది మా ఫేవరేట్ ఫిల్మ్ దసరా అంటున్నారు.. మేం ఊహించినదానికంటే అక్కడ ఎక్కువ స్పందన వస్తోంది.. మేం ఊహించిన ఓపెనింగ్ వచ్చేసింది.. దసరాకి వచ్చింది కొన్ని స్ట్రయిట్ హిందీ సినిమాలకి కూడ రాలేదు.. రోజురోజుకీ పెరుగుతోంది.

**ప్రభాస్, మహేష్ వంటి స్టార్ హీరోలు దసరాను మెచ్చుకుంటూ మెసేజ్‌లు పెట్టటం ఎలా అన్పించింది?**

చాలా ఆనందంగా ఉంది.. జెర్సీ,శ్యాంసింగరాయ్ సమయంలో కూడ చరణ్, తారక్, ప్రభాస్ అన్న, మహేష్ గారు, చిరంజీవిగారు ఇలా అందరూ మెసేజ్ చేశారు.. ఇది ఆనందంతోపాటు బాధ్యతను కూడ పెంచుతుంది

# అల్లు అయాన్‌కు బన్నీ బర్త్‌డే విషెస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనయుడు అల్లు అయాన్.. తాజాగా 9వ పుట్టినరోజు జరుపుకున్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు అల్లు అయాన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు. వాటిలో అత్యంత హత్తుకునేది అయాన్ తండ్రి విషెస్ ..అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ద్వారా అయాన్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు. తన కొడుకుతో కలిసి ఉన్న అందమైన ఫొటోను షేర్‌చేశారాయన. 'నా జీవితంలోని ప్రేమకు జన్మదిన శుభాకాంక్షలు.. నా స్వీటెస్ట్ చిన్నిబాబు, అల్లు అయాన్ అని శారు. ఆయాన్ చిరునవ్వుతో ముద్దుగా కన్పిస్తుండగా,బన్నీ పుష్ప హెయిర్‌స్టైల్‌తో ఉన్నారు.



# వరుస ఆఫర్లు



అనతి కాలంలోనే ఏజెంట సాయి శ్రీనివాస్ ఆత్రేయ, కలర్ ఫొటో, మసూద ఇలాంటి సూపర్‌హిట్స్ అందుకుని తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి వై.క్రాంతికుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం తాలూకాలోని శెట్టూరు గ్రామానికి చెందిన చెందిన క్రాంతి ఒక పల్లెటూరి కుర్రాడు.. ఆంధ్ర-కర్ణాటక సరిహద్దుల్లో నివసించటంతో కన్నడ భాష వచ్చింది. ఇంట్లో టివి లేకపోవటం, రేడియోలో సినిమాస్టోరీలు, పాటలు వినటంతో సినిమాలపై ప్యాషన్ మొదలైం ది.. అంతేకాదు. పోస్టర్లు మీద డైరెక్టర్ కావాలని కలలు కన్నాడు.. కానీ అంతర్ముఖ స్వభావం వల్ల వెనకడుగు వేస్తూ వచ్చాడు.. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి మూడు డిప్లొమోలు మరియు పీజీ (థియేటర్) పూర్తిచేసిన క్రాంతికుమార్ హైదరాబాద్‌కు అనేక లఘు చిత్రాలకు పనిచేశాడు.. మరియు నాటకాల కోసంసెట్‌లను రూపొందించారు. అతని ప్రతిభ చూపి రజాకార్ 2014-15లో ఉత్తమ డిజైనర్‌గా నంది అవార్డును గెలుచుకున్నారు.. నంది అవార్డుతో మొదలైన గెలుపు క్రాంతి కుమార్‌కు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది... అలాగే మసూదా చిత్రానికి ఇంటర్వెల్ సన్నివేశంలో డంప్‌యార్డు సెట్‌తో ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.. రవితేజ బ్యానర్‌లో విశ్వక్‌సేన్ హీరోగా సినిమా కొత్తవాళ్లతో కర్నూలు సినిమా బ్యాక్‌డ్రాప్‌లో రానున్నాయి..

# అల్లరి నరేష్ 'ఉగ్రం' రిలీజ్ డేట్



అల్లరి నరేష్, విజయ్ కనకమేడల టీం వర్క్‌తో తెలుగులో క్రేజీకాంబినేషన్‌లో ఒకటిగా మారు తోంది.. వీరిద్దరూ కలిసి చేసిన మొదటి చిత్రం నాంది ..విమర్శ కుల ప్రశంసలతో పాటు కమర్షియల్ సక్సెస్‌ను అందకుని , వారి రెండో చిత్రం ఉగ్రంపై పాజిటివ్‌బజ్‌ని క్రియేట్ చేసింది. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలచేసిన టీజ్‌కు మంచి స్పందన వచ్చింది. నరేష్ సీరియస్ కాప్ రోల్‌లో కన్పించటం క్యూరియాసిటీని పెంచింది... ఫస్టిసింగిల్ దేవేరికి అద్భుతమైన స్పందన రావటంతో బ్లాక్‌బస్టర్ నోట్‌లో మ్యూజిక్ ప్రమోషన్లను కూడ ప్రారంభించారు.. మేకర్స్ తాజాగా సినిమా విడుదలతేదీని ప్రకటించారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా ఉగ్రం మే5న ప్రేక్షకులముందుకు రాబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఇంటెన్స్‌గా కన్పిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్నిషైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి,హరీష్ పెద్దినిర్మిస్తున్నారు. తూమ్ వెంకట్‌కథ అందించారు.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# దుస్తులతో మాయ చేయొచ్చు..



కొంత మంది ఎత్తు తక్కువగా ఉన్నామని ఆత్మన్యూనతకు లోనవుతుంటారు. ఎత్తు చెప్పులను ఆశ్రయిస్తుంటారు. వీటితో దీర్ఘకాలంలో అనారోగ్యం బదులుగా ఆహార్యంలో కొన్ని మార్పులు చేసుకోమంటున్నారు నిపుణులు.

**చీరలో....** అంచులు పెద్దగా ఉండే చీరలు.. ఎత్తు తక్కువగా కనిపించేలా చేస్తాయి. కాబట్టి డిజైన్లు, అంచులు, ప్రింట్‌లు ఏవైనా చిన్నగా ఉండేలా చూసుకోండి. కొంచెం పొడవుగా కనపించేలా చేస్తాయని ఒకటే రంగు ఉన్నవైతే ఇంకా మంచిది. మూడు నాలుగు రంగులతో ఉన్న చీరలు శరీరాన్ని భాగాల కింద విడగొట్టినట్టు చేసి, పొట్టిగా కనపడేలా చేస్తాయి. కాబట్టి రంగులనూ జాగ్రత్తగా ఎంచుకోవాలి.

**కుర్తీల్లో..** డ్రెస్సుల విషయంలోనూ పై భాగం కంటే నడుము కింద భాగం పొడవుగా ఉండేవి ఎంచుకోవాలి. అంటే 40:60 నిష్పత్తిలో ఉండాలి. ముఖ్యంగా లాంగ్ ఫ్రాక్‌లు, అనార్కలీలు ఈ పద్ధతిలో ఉండేలా చూసుకోవాలి. పలాజో, పటియాలా అయితే మరీ ఎక్కువ లూజుగా ఉన్నవి వద్దు అవి ఎత్తు తక్కువే కాదు లావుగా కనిపించేలానూ చేస్తాయి. డ్రెస్ సైడ్ కటింగ్‌లు మరీ కిందకి రాకుండా నడుము పైకి ఉండేలా చూసుకోవాలి. టాప్ బిగుతుగా ఉంటే పైజామా కొంచెం లూజు ఉండాలి.

**పొడవుగా వద్దు...** జీన్స్ కూడా పొడవుగా ఉన్నవి ఎంచుకోవద్దు. మడమ వరకూ ఉన్నవి తీసుకోం డి. టీషర్ట్స్, జీన్స్ టాప్స్ లాంటివి టక్ చేసుకుంటే నడుము దగ్గరినుంచి కింది భాగం పొడవుగా కనిపిస్తుంది. కాబట్టి టక్ చేసుకునే వీలున్న టాప్‌లు ఎంచుకోండి. మోకాలి వరకూ ఉండే కుర్తీల కంటే కొంచెం కింది వరకూ ఉండేవి ఇలాంటివారికి బాగా నప్పుతాయి.

**నెక్ డిజైన్లు...** బ్లౌజులైనా, డ్రెస్సులైనా వీ నెక్ మెడకు ప్రాధాన్యమివ్వండి. కొంచెం పొడవుగా అనిపిస్తాం. చేతులు మరీ పొడవుగా ఉండే వాటికంటే మోచేయి. హాఫ్‌స్లీవ్స్ వంటివి కుట్టించుకోవడమే మేలు. పొడవుగా కనిపించాలంటే హీల్స్ ఒక్కటే కాదు. ఇలా చిన్న చిన్న చిట్కాలతోనూ మాయ చేయొచ్చు. ఇంకేం. ప్రయత్నించి చూడండి మరి! ❑

# దేశంలో తొలి మహిళా ఫోరెన్సిక్ నిపుణురాలు..

**1993 ముంబయి పేలుళ్లు, తెల్గీ స్టాంపు కుంభకోణం, 26/11 ఉగ్రదాడి, నాగ్‌పూర్ నక్సల్ మర్డర్ కేస్.. ఇంకా ఎన్నో! ఈ కేసులన్నీ పరిష్కరించింది ఒక్కరే. ఫోరెన్సిక్ యూనిఫాంలో ఆత్మవిశ్వాసంతో కనిపించే ఆ వ్యక్తిని ఊహించుకున్నారా? కానీ వీటిని పరిష్కరించింది చీర, నుదుటిన పెద్ద బొట్టుతో సంప్రదాయానికి అద్దం పట్టే ఓ మహిళ! దేశంలో తొలి మహిళా ఫోరెన్సిక్ నిపుణురాలు.. అయిదు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు! డాక్టర్ రుక్మిణి కృష్ణమూర్తి.. ఆమె గురించి తెలుసుకుందాం...**



ముంబయి మాతుంగ రైల్వేస్టేషన్! అక్కడో రైల్లో అగ్ని ప్రమాదం. కొత్తగా ఉద్యోగంలో చేరారు రుక్మిణి. ప్రమాదం జరిగిన చోటికి వెళ్లబోతుంటే 'నీకేం తెలుస'ని పై అధికారి ఆపేశారు. తన అపాయింట్‌మెంట్ లెటర్‌ని చూపించి.. అది నా బాధ్యతల్లో భాగం. వెళ్లకుండా నేనెలా పని చేయాలి అన్నరామె. ఆశ్చర్యపోయిన పై అధికారి వెంటనే అనుమతిచ్చారు. ప్రమాదానికి కారణం కిరోసిన్ అని గుర్తించినావిడ నివేదిక ఇచ్చారు. ఆ తర్వాత అది ప్రజారవాణాలో అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే వాటిని తీసుకెళ్లకూడదనే చట్టానికి కారణమైంది. ఒక ఎమ్మెల్యే భార్యను కిరోసిన్ పోసి అంటించి, గదికి తాళం వేశాడు. క్రైం సీన్‌లో సేకరించిన శాంపిల్స్‌లో కిరోసిన్ ఆధారాల్లేవు. అయినా కిరోసిన్ పోసి అంటించడం వల్లే ఆమె చనిపోయిందని నివేదికిచ్చారు రుక్మిణి. వాదప్రతి వాదాలెన్నో జరిగాయి. కోర్టు నుంచి ఆవిడకి పిలుపొచ్చింది. 'ఆమె ఒంటిపై నగలు కరిగిపోయాయి. అంటే దాదాపు 800 డిగ్రీల వేడి ఉందని అర్థం. అంతవేడిలో కిరోసిన్ అవశేషాలుండవు' అని చెప్పి శిక్ష పడేలా చేశారు.

**రుక్మిణి కృష్ణమూర్తి..** చూడటానికే శాంతంగా ఉంటారు. పని విషయంలో ఎంత నిక్కచ్చిగా ఉంటారన్నదానికి ఉదాహరణలే ఈ సంఘటనలు. ఈవిడ ఈ తత్వానికి పెరిగిన వాతావరణమూ కారణమే! ఆడపిల్లంటే జరువనుకునే మధ్యతరగతి కుటుంబంలో అయిదో సంతానంగా పుట్టారీమె. అబ్బాయిల కంటే అమ్మాయి తక్కువని చెప్పే అమ్మ అభిప్రాయాన్ని మార్చాలనుకొని పట్టుదలగా చదివారు. అనలిటికల్ కెమిస్ట్రీలో పిజి, పిహెచ్‌డి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో సైంటిస్ట్‌గా చేరి, డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. కొత్తలో పై అధికారి ఈవిడని చూసి ఫోరెన్సిక్ రంగంలో అమ్మాయిలేం చేస్తార'న్నారట. ఆ మాటను సవాల్‌గా తీసుకొని పనిచేసినావిడ తర్వాత ఎన్నో కీలక కేసులను పరిష్కరించారు. 93 ముంబయి పేలుళ్లు, తెల్గీ స్టాంపు కుంభ కోణం, 26/11 ఉగ్రదాడి, కింగ్‌ఫిషర్ ఎవయిర్‌లైన్స్ స్కామ్ లాంటి పెద్ద కేసులే కాదు. గ్యాంగ్‌స్టర్ కేసులు, వరకట్న హత్యలు, అత్యాచారాలు, హత్యలు వంటివెన్నో పరిష్కరించారు. 1993లో ముంబయిలో 12 చోట్ల టెర్రిస్టుల దాడులపై ఈవిడిచ్చిన నివేదిక ఇంటర్‌పోల్ దర్యాప్తుతో సరిపోలింది. అప్పుడెన్నో ప్రశంసలు అందుకున్నారామె. ఫ్రాన్స్, హాంగకాంగ్, చైనా, లండన్, అమెరికా సహా ఎన్నో దేశాల్లో ఫోరెన్సిక్ అంశాలపై ప్రసంగించారు కూడా.

**సామాన్యుల కోసమనీ !.....** దేశంలోని టాప్ ఫోరెన్సిక్ సైంటిస్టుల్లో రుక్మిణి పేరు ఉంటుంది. 2012లో పదవీ విరమణ పొందినా పని నుంచి విశ్రాంతి తీసుకోలేదు. ప్రభుత్వ ఫోరెన్సిక్ నిపుణుల సేవలు పోలీసులు, ఇతర దర్యాప్తు సంస్థలకే! వాటిని సామాన్యులు, ప్రైవేటు సంస్థలకు చేరువ చేయాలనుకుని 'హెలిక్ అడ్వయిజరీ' ప్రారంభించారు. లై డిటెక్టింగ్, డిఎన్ఎ టెస్టింగ్, సైబర్ ఫోరెన్సిక్, స్పీకర్ ఐడెంటిఫికేషన్, నార్కో నాలిసిస్, బ్రెయిన్ సిగ్నేచర్ ప్రొఫైలింగ్ వంటి అధునాతన సేవల్నీ అందిస్తున్నారామె. ముంబయి, నాగ్‌పూర్, పుణె, ఔరంగాబాద్, నాసిక్, అమరావతిల్లో ఆరు అధునాతన ల్యాబొరేటరీలనూ ఏర్పాటు చేసినావిడ 110 రిసెర్చ్ పేపర్లను రాశారు. 12 జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. సినిమాల్లో క్రైం సీన్స్‌లో ఫోరెన్సిక్ పరికరాల వినియోగంపై సలహాలూ ఇస్తున్న ఈమె 72 ఏళ్ల వయసులోనూ కేసులను పరిష్కరిస్తుండటమే కాదు. కార్పొరేట్ ఫోరెన్సిక్ సెంటర్‌ని ప్రారంభించి శిక్షణనీ ఇస్తున్నారు. తాజాగా ఆమె కథ సినిమాగానూ రానుంది. ❑



# పరీక్ష హాల్‌లో..

పరీక్షల సమయంలో ఎప్పటికప్పుడు సమయం చాలా తక్కువగా ఉన్నట్లే అనిపిస్తుంది. ఎవరికైనా అది సహజమే! అందుకే ఒక ఆన్సర్ తర్వాత మరొక ఆన్సర్ వేగంగా రాసుకుంటూ వెళుతుంటారు. ఒక రకంగా అది అవసరం కూడా! కాకపోతే, ఈ క్రమంలో మనసు ఎంతో కొంత ఉద్వేగానికి లోనవుతూ ఉంటుంది. అందువల్ల..

- ఒక ఆన్సర్ రాయడం పూర్తయిన తర్వాత ఒకటి రెండు నిమిషాలు ఖాళీగా ఉండి రిలాక్స్ కావడం అవసరం. అలా ఖాళీగా ఉండడం వల్ల రెండు నిమిషాల సమయం వృథా అవుతుంది కదా అనిపించవచ్చు. కానీ, అలా ఓ రెండు నిమిషాలు ఆగి ఆలోచించడంవల్ల పదింతల లాభం కలుగుతుంది.
- మౌనంగా ఉండే ఆ రెండు నిమిషాలు మనసు పూర్తిగా స్తబ్ధంగా ఉంటుందనేమీ కాదు. ఆ తర్వాత రాయబోయే ప్రశ్నను పరిశీలిస్తూ ఉంటుంది. ఆన్సర్‌లోని అంశాల గురించి మనసు ఆలోచించుకుంటుంది. ఆలోచనా క్రమంలో ఏదైనా తేడా ఉంటే సరిచేసుకుంటుంది.
- ఆ ఒకటి రెండు నిమిషాల విరామంవల్ల కలిగే మరో ప్రయోజనం కూడా ఉంది అదేమిటంటే,



బాగా రాయలేని వాటిని స్పష్టంగా గుర్తించి, బాగా రాయగలిగే వాటిని ఎంచుకోవడం ఆ విరామంలో సాధ్యమవుతుంది.
- ఆన్సర్‌కూ ఆన్సర్‌కూ మధ్య తీసుకునే ఆ స్వల్ప విరామంవల్ల మనసు తేలిక పడుతుంది. ఆ తర్వాత రాయబోయే ఆన్సర్‌ను మరింత ప్రభావవంతంగా రాసే శక్తి కలుగుతుంది.
- వీలైతే, ఆ విరామ సమయంలో బలంగా శ్వాస తీసుకుని వదిలితే మరింత మంచిది. అలా చేయడంవల్ల ఒత్తిడి తగ్గి, పరీక్షల్ని మరింత ఉత్సాహంగా రాయగలిగే మనోబలం ఏర్పడుతుంది. ❑


## చెలి చిట్కా



నిల్వ ఉంచిన బియ్యం పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి పుదీనా ఆకులను ఎండబెట్టి మెత్తని వస్త్రంలో వేసి మూట కట్టి.. దాన్ని బియ్యం డబ్బాలో పడేస్తే సరి.

# కాళ్ల నొప్పులకు ఉపశమనం

మనలో చాలామందికి తరచుగా కాళ్ల నొప్పులు వస్తుంటాయి. వంట చేసినంతసేపూ నిలబడటం వల్ల నొప్పి లెమ్మని సరిపెట్టుకుంటాం. నిజానికి దీనికి పోషకాహారం తీసుకోకపోవడం ఒక కారణమైతే శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం రెండో కారణం. ఈ బాధ నుంచి ఉపశమనానికి జాను శీర్షాసనం వేసి చూడండి. అంత సత్వర ప్రయోజనం ఉంటుంది.



**ఎలా చేయాలి:** నిటారుగా కూర్చుని కాళ్లను ముందుకు చాపాలి. కుడి మోకాలిని వంచి ఆ పాదాన్ని ఎడమ తొడ వద్ద ఉంచాలి. రెండు చేతులనూ తలకు అటూ ఇటూ ఉంచి, ముందుకు వంగి ఎడమ కాలి మీద శరీరాన్ని తాకించాలి. చేతులను ముందుకు తెచ్చి పాదాన్ని పట్టుకోవాలి. నెమ్మదిగా పూర్వ స్థానానికి రావాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. కిందికి వంగినప్పుడు, పైకి లేచినప్పుడు కూడా వెన్నుభాగం వీలైనంత నిటారుగా ఉండేలా, భుజాలు సేదతీరేలా చూడండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకుంటూ వదులుతూ ఉండండి.

**ప్రయోజనాలు...**
- కండరాలు బలపడతాయి. కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.
- వెన్ను బలపడుతుంది. నడుం నొప్పి రాదు.
- మెదడు శాంతంగా ఉంటుంది. ఆందోళనలు తగ్గుతాయి.
- జీర్ణప్రక్రియ మెరుగవుతుంది.
- తుంటి భాగాలు, మెడ, భుజాలు, వెన్ను పట్టేసినట్లు ఉండటం తగ్గుతుంది.
- నెలసరి ఇబ్బందులు తొలగుతాయి.
- కాలేయం, మూత్రపిండాలు ఉత్తేజితం అవుతాయి.
- మెనోపాజ్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.


**జాగ్రత్తలు....** శరీరాన్ని ఎంతవరకూ వంచగలిగితే అంతవరకే వంచండి. కాలికి పొట్ట, ఉదరభాగం ఒక్కరోజులోనే తాకాలనుకోవద్దు. సాధనతో అది నెమ్మదిగా సాధ్యపడుతుంది.
- ముడిచిన కాలి పాదం రెండో కాలి తొడ వరకూ వెళ్లడం కష్టమనిపిస్తే మోకాలి వద్దే పెట్టండి. కొద్దికొద్దిగా జరుపుతూ కొన్ని రోజుల తర్వాత తొడ వద్ద తీసుకెళ్లొచ్చు.
- కాళ్ల నొప్పులతో అసౌకర్యంగా ఉంటే మడిచిన మోకాళ్ల కింద మెత్తటి దుప్పటి పెట్టండి.
- నడుం నొప్పితో బాధపడుతున్నవాళ్లు ఈ ఆసనం చేయకూడదు. ❑

# వేసవిలో చల్లటి పానీయాలు ..

ఎండల వల్ల డీ హైడ్రేషన్ ఉంటుంది. ఇంట్లో ఉన్నా కూడా పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది. అందువల్ల పానీయాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. చల్లటి పానీయాలు తీసుకోవడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. కాబట్టి వాటి వైపే మొగ్గుచూపుతారు. అయితే చల్లటి పానీయాలు కొంతమంది పిల్లలకు పడకపోవచ్చు. అలాంటి వారు నార్మల్ కూల్‌తో తీసుకోవచ్చు. వేసవిలో ముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సిన విషయం ఏమిటంటే.. మూత్రం డార్క్‌గా మారకుండా చూడాలి. మూత్రం రంగు పల్చగా (లైట్ పసుపు రంగులో ఉంటుంది) ఉండేట్టు ఎక్కువగా నీళ్లు, పానీయాలు తీసుకుంటూ ఉండాలి. ఎండాకాలం కొందరికి ముక్కు నుంచి రక్తం కూడా వస్తుంది. మీరు కూడా ఎక్కువ నీరు తాగాలి. అలాగే ఫ్యాన్ గాలి డైరెక్ట్‌గా ముక్కుకు తగలకుండా చూసుకోవాలి.

**హెర్బల్ మజ్జిగ:** చిన్న అల్లం ముక్క ఒక పచ్చిమిర్చి. నాలుగు కరివేపాకులు, తగినంత ఉప్పు, ఒక కప్పు పెరుగు.. వీటన్నింటినీ బాగా గ్రైండ్‌చేసి, నాలుగు గ్లాసుల నీళ్లు పోసి సిద్ధం చేసుకోవాలి. దీనిని ఫ్రిజ్‌లో పెట్టి రోజుకు కనీసం రెండు సార్లు తీసుకోవాలి.

**సబ్జాగింజలతో:** రెండు టీ స్పూన్ల సబ్జా గింజలు, రెండు నిమ్మకాయల రసం, చిటికెడు ఉప్పు, అరకప్పు షుగర్ సిరప్, నాలుగు గ్లాసుల నీళ్లు. ముందుగా సబ్జాగింజలను అరకప్పు నీళ్లలో నానబెట్టాలి. వీటిలో మిగతావి కలిపి ఫ్రిజ్‌లో పెట్టి రోజుకు రెండుసార్లు తాగాలి. మధు మేహం ఉన్నవారు షుగర్ సిరప్



బదులుగా కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. ఇవి కాకుండా ఫ్రూట్ జ్యూసులు, వెజిటబుల్ జ్యూసులు, సూప్స్, రసం, సాంబార్, పప్పుచారు, స్మూతీస్.. ఇవన్నీ కూడా మనం తీసుకునే ఆహారంలో నీటి శాతాన్ని పెంచుతాయి. వీటితోపాటు రెగ్యులర్‌గా నీళ్లు తాగాలి. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. ❑

# వేలాడే గంట



ఆధ్యాత్మికం

శ్రీరామ వనవాస ఘట్టం. తండ్రి దశరథుడు పినతల్లి కైకకు ఇచ్చిన మాట ప్రకారం తమ్ముడు భరతుని పట్టాభిషేకం కోసం అడవులకు వచ్చాడు రాముడు, తోడుగా సీతమ్మ తల్లి, నీడగా లక్ష్మణుడు, మునుల దర్శనాలతో, ఋషిపుంగవుల దొవ్యోప దేశాలతో, పచ్చపచ్చని పరిసరాల్లో సాగుతున్న వనవాసంలో అనుకోని ఘట న సీతమ్మ అపహరణ. ప్రాణప్రదురాలైన భార్యను వెదుకుతూ బయల్దేరిన రామచంద్రునికి వానరులైన సుగ్రీవుడు, హనుమంతునితో స్నేహం కుదరింది. వానరరాజుగా అన్న స్థానంలో కూర్చున్న సుగ్రీవుడు సీతమ్మ జాడ కనిపెట్టడానికి నలుదిక్కులకూ వానరుల్ని పంపాడు. రావణ లంకలో ఉన్న అమ్మ జాడను హనుమన్న కనిపెట్టాడు. యుద్ధం తప్ప వేరే మార్గం లేదని నిర్ణయించిన రాముడు కపి సైన్యాన్ని, భల్లూక పటాలంతో జతకూర్చాడు. ఇద్దరు మానవుల కోసం యుద్ధానికి సిద్ధపడ్డాయి కోతులు, ఎలుగుబంట్లు. రామ-రావణ యుద్ధం ఘోరంగా సాగుతోంది. రామ లక్ష్మణుల బాణధాటికి, కపివీరుల ప్రతాపానికి ఎందరో రాక్షస వీరులు రాలిపోయారు. రావణా సురుని కుమారులు కూడ ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఇక మిగిలింది ఇద్దరే. రావణుడు- కుంభకర్ణుడు. హాయిగా నిద్రపోతున్న కుంభకర్ణుడు అన్న కోసం యుద్ధరంగానికి వచ్చాడు. కుంభకర్ణుడు మహాకాయుడు. నేలపై నిలబడితే, తల ఆకాశంలోకి వెళ్లిపోతుంది. అంతటి భారీ దేహం వాడిది. విశాలమైన, ఎత్తైన మహారథంలో కూర్చుని యుద్ధానికి వచ్చాడు. ఆ రథం పైభాగంలో ఉన్న గొడుగుకు చిన్ని చిన్న గంటలు కట్టివున్నాయి. అవి గలగలా శబ్దం చేస్తుండగా, వికటాట్టహాసంతో వానరులపై విరుచుకు పడ్డాడు కుంభకర్ణుడు. ఘోరమైన పోరు తర్వాత రామ బాణం దెబ్బకు నేలకూలాడు. రథం నుండి కిందకు పడుతున్న సమయంలో కుంభకర్ణుడి చెయ్యి తగిలి ఒక గంట కింద పడింది. దాని కింది వెయ్యి సింగిలీక కోతులు గుంపుగా ఉన్నాయి. రాముడు హనుమతో కలసి అక్కడికి వెళ్ళిడు. 'సుందరే సుందరం కపి' ముద్దైన కోతి తోకకు ముచ్చటైన గంట. మురిపెంగా చూసాడు ముగ్ధమోహనుడైన రాముడు. 'హనుమా! రాముడు మాట తప్పడు అనడానికి ఉదాహరణగా నిలిచే ఈ సింగిలీకె కోతుల కథకు గుర్తుగా, తోకతో గంటను కలిగిన నీ రూపాన్ని ఎవరు చేతులారా అర్చిస్తారో, మనసారా ప్రార్థిస్తారో వారికి నా అనుగ్రహం రెండింతలుగా లభిస్తుంద'ని వరమిచ్చాడు శ్రీరాముడు. వాలంలో ఘంటను కలిగిన వానరశ్రేష్టుణ్ణి దర్శించేప్పుడు, పూజించేప్పు డు ఈ సింగిలీక కథను గుర్తుచేసు కోండి. ' సింగిలీక వరదా.. శ్రీరామ చంద్రా' అని ప్రార్థించండి. ❑

# బాధ్యతలను విజయవంతంగా..

ఉద్యోగినుల పరిస్థితి రెండు పడవల మీద ప్రయాణమే. ముఖ్యంగా పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు అది మరీ కష్టం. కనుకనే పిల్లల పెంపకం కోసం 43 శాతం మంది మహిళలు ఉద్యోగాలు వదులుకుంటున్నట్టుగా సర్వేల్లో తేలింది. కొందరు మహిళలు రెండు బాధ్యతలూ విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు.



ఈ నేపథ్యంలో వాళ్లు అనుసరిస్తున్న మార్గాలివి...
- చేయాల్సిన పనులకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఈ సమయంలో ఇంత పని చేసేయాలి అనే నియమం పెట్టుకుంటే అది వేగంగా, సక్రమంగా జరిగిపోతుంది. లేదంటే కాలయాపనతో పని పూర్తవ్వదు, ఒత్తిడి పెరుగుతుంది.
- ఉద్యోగిను తాము ఒంటరులు కాదని గుర్తుంచుకోవాలి. భాగస్వామితో ముందుగానే చర్చించి తోడ్పాటు కావాలని చెప్పి, కొన్ని పనులు అప్పగించండి. తన ఇబ్బందిని చెప్పకుండా అన్నీ చేసేస్తే ఆనక మితిమీరిన పనిభారంతో శారీరక, మానసిక అనారోగ్యాలు తప్పవు. అందరూ ఒకరికొనకరు సహకరించుకుంటే ఇంటిల్లిపాదీ సంతోషంగా ఉండొంచ్చు. కనుక పని చేయండి చేయంచండి.
- ఇంట్లో పెద్దవాళ్లు ఉంటే పగలు పిల్లలు ఆలనాపాలనా వాళ్ల చూసుకోగలుగుతారు. లేదంటే పిల్లలను కనిపెట్టుకుని ఉండటం కోసం ఆయాని మాట్లాడండి.లేదంటే డే కేర్ సెంటర్‌లో చేర్చండి.
- పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ ఏం చేయాలి, ఏం కూరలు లాంటివి రాత్రే నిర్ణయించుకుని ఏర్పాట్లు చేసుకోవడం సులువైన పద్ధతి. రాత్రిపూటే కూరలు తిరిగి ఉంచితే ఉదయం హడావుడి లేకుండా వంట పని పూర్తవుతుంది.
- ఇంట్లో అందరికీ క్రమశిక్షణ అలవాటు చేయండి. అందరూ ఉదయాన్నే లేచి ఎవరి పనులు వాళ్లు చేసుకునేలా తర్ఫీదివ్వండి. దుస్తులూ సాక్సుల్లాంటివన్నీ అందించాలంటే సమయం సరిపోకపోవడమే కాదు వారికి బాధ్యత అలవడదు కూడా.
- చాలా ఇళ్లల్లో టివి వల్ల సమయమంతా వృథాగా గడిచిపోతుంటుంది. రాత్రిపూట ఆలస్యంగా పడుకోవడమూ కద్దు. ఇంటిల్లిపాదీ స్క్రీన్ టైం తగ్గించేలా చూడండి.
- యాంత్రికతను నివారించేలా వారాంతంలో సినిమాకో షికారుకో వెళ్లండి. ఇది అలసటను తగ్గించి కొత్త ఉత్తేజాన్ని అందిస్తుంది. ❑

# మామిడికాయ లస్సీ



**కావల్సినవి:** కొద్దిగా పులు పు తక్కు వగా ఉన్న పచ్చి మామి డి కాయ - ఒకటి, చక్కెర- కప్పు, పెరుగు- కప్పు, పెరుగు- కప్పు, జీడిపప్పు, బాదం - నాలుగు చొప్పున (నీళ్లలో నానబెట్టుకోవాలి).

**తయారీ :** మామిడికాయను చెక్కు తీసి కాసిని నీళ్లు పోసి ఉడికించుకోవాలి. మామిడికాయ ఉడికించిన నీటిని విడిగా తీసుకోవాలి. మామిడికాయ గుజ్జు, చక్కెర, పెరుగూ మిక్సీలో తీసుకుని మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. తరవాత మామిడికాయ ఉడికించిన నీరూ పోసుకుని మరోసారి మిక్సీ పట్టి గ్లాసుల్లోకి తీసుకోవాలి. దీనిపై నానబెట్టిన జీడిపప్పు, బాదం పలుకులూ అలంకరిస్తే మామిడికాయ లస్సీ సిద్ధం. ❑

# కోట్లుకుమ్మరించినా ఆటతీరు అధ్వాన్నం!



**ముంబయి:** ఐపిఎల్ టోర్నీలో కప్పును సాధిస్తారన్న ధీమాతో కోట్లుకుమ్మరించి మరీ కొనుగోలుచేస్తే అంచనాలకు అనుగుణంగా ఈ క్రికెట్‌స్టార్లు ఆడటంలేదు. క్యాష్‌రిచ్‌లీగ్‌లో పదిజట్లు ఇప్పటికే ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఐదుజట్లు విజయం సాధిస్తే మరో ఐదు ఓటమి పాలయ్యాయి. వేలంలో కోట్లుపలికిన ఆటగాళ్లు పెద్ద పోటుగాళ్లని భావిస్తే ఆటలో క్లీన్‌బౌల్డ్ అయ్యారు. అంచనాలు సైతం అందుకోలేకపోయారు. అనామకులు మాత్రం అసాధారణ ఆటతీరుతో మెరుపులు మెరిపించారు. ఇంగ్లండ్ బ్యాటర్ హారీ బ్రూక్‌ను 13.25 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. పాక్‌లీగ్‌పిఎస్‌లో సత్తాచాటడంతో సన్‌రైజర్స్ ఆతడిని కొనుగోలుచేసింది. కానీ రాజస్థాన్‌జట్టుతోఎ జరిగిన తొలిమ్యాచ్‌లో బ్రూప్ దారుణంగా విఫలం అయ్యాడు. 21 బంతుల్లో 13పరుగులేచేసాడు. కోటికి ఒకపరుగు మాత్రమేచేసినట్లు ఫ్యాన్స్ పెదవి విరిచారు. ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కోసం ముంబయి ఇండియన్స్ 17 కోట్లు ఖర్చుచేసింది. ఆల్‌రౌండర్ అనిభావించి పోటీపడి మరీతీసుకుంది. ఆర్సీబీతో జరిగిన తొలతిమ్యాచ్‌లో దారుణంగా వైఫల్యం చెందాడు. బ్యాటింగ్‌లో

## ఐపిఎల్‌లో విదేశీ స్టార్‌క్రికెటర్ల తీరు

ఐదుపరుగులుమాత్రమేచేసిన గ్రీన్ బౌలింగ్‌లో వికెట్ తీయకపోగా 30 పరుగులు ఇచ్చాడు. ఇక చెన్నై సూపర్‌కింగ్స్ ప్లేయర్ ఇంగ్లండ్‌టెస్ట్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ కూడా అదేపరిస్థితి వేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేస్తే గుజరాత్‌టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడంటే ఏడే పరుగులుచేసాడు. మోకాలి గాయంతో ఒక్క ఓవర్‌కూడా బౌలింగ్‌చేయలేదు. కేవలం స్పెషలిస్టు బ్యాటర్‌గా మాత్రమే కొనసాగాడు. ఇక ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్‌కరన్ ఒక్కడేప్రదర్శనతో చెలరేగుతున్నాడు. పంజాబ్‌కింగ్స్ 18.25 కోట్లభారీ ధరకు కొనుగోలు చేసింది. కెకెఆర్‌తో జరిగిన తొలతిమ్యాచ్‌లో బ్యాటింగ్‌లో 26 పరుగులుచేసాడు. బౌలింగ్‌లో నాలుగు ఓవర్లలో 38 పరుగులిచ్చి ఓవికెట్‌తీసాడు. భారీ ధర ట్యాగ్‌ప్లేయర్లు అయిన కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లు కూడా దారుణంగా విఫలం అయ్యారు. దీనితో కోట్లరూపాయల ఆటగాళ్లు దండగని ఫ్యాన్స్ విపరీతంగా పోస్టులు పెట్టారు.



## చివరి సిక్సర్‌కంటే కప్‌గెలిచిన ఫీలింగే వేరు: ధోనీ

**చెన్నై:** సరిగ్గా పన్నెండేళ్లకిందట టీమ్ ఇండియా క్రికెట్ చరిత్రలో అద్భుతమైన సంఘటన చోటుచేసుకుంది. వన్డే వరల్డ్‌కప్‌ను భారత్ రెండోసారి ముద్దాడిన క్షణాలు. ఫైనల్‌మ్యాచ్‌లో కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ సిక్స్‌తో టీమిండియాను విజేతగా నిలిపాడు. శ్రీలంకపై ధోనీతోపాటు గంభీర్‌కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సిక్స్‌తో ధోనీముగించిన తీరు అభిమానుల మనస్సులో ముద్రపడిపోయింది. కానీ ఫైనల్ మ్యాచ్‌సందర్భంగా అత్యుత్తమ ఫీలింగ్ ఏమిటని ధోనీని అడిగితేమాత్రం అందరు అనుకునే సిక్స్ కాదట. శ్రీలంకపై ఫైనల్‌లో విజయం సాధించేందుకు ఓపావుగంటముందునుంచే బెస్ట్ ఫీలింగ్ అనుభవించానని అన్నాడు. అప్పటికే మంచి భాగస్వామ్యం అందించామని, విజయానికి ఎక్కువ పరుగులుచేయాల్సిన అవసరం కూడా లేదు. తేమకూడా వారి బౌలింగ్‌పై ప్రభావంచూపించింది. అప్పటికే వందేమాతరం అంటూ స్టేడియంలో అభిమానులు పాడటంప్రనారంభించారు. ఇవేనాకు అత్యుత్తమ క్షణాలుగా అనిపించాయి. అలాంటి వాతావరణాన్ని వచ్చే ప్రపంచకప్‌లో తిరిగి చేయడం కష్టమే అవుతుందని అన్నాడు. దాదాపు 60వేలమంది ప్రేక్షకులు పాడుతుంటే అద్భుతంగా కనిపించిందన్నాడు. సిక్స్‌కొట్టినతర్వాత వచ్చిన విన్నింగ్ మూవ్‌మెంట్ నాకు మంచి ఫీలింగ్‌కాదు. అప్పటికే 15 నిమిషాలముందునుంచే ఏదో తెలియని భావోద్వేగం ఉంది. గెలుస్తామన్నపూర్తినమ్మకం ఉంది. ఓడిపోవడం అనేది జరగదని తెలిసిందన్నాడు. ఆత్మసంతృప్తితో బాధ్యతలను నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నాడు. 28 ఏళ్ల తర్వాత 2011 వన్డే ప్రంచకప్‌ను భారత్ గెలిచింది. ఆకప్‌ను సచిన్ చేతుల్లోకి తీసుకున్న అపూర్వ క్షణాలను ధోనీ గుర్తుచేసాడు. పాజీకి ఇదే చివరి వన్డేప్రపంచకప్ అని అందరికీ తెలుసు. ఆతడికోసం సాధించాలని టోర్నీ ఆసాంతం భావించామని, సచిన్‌కు దేవుడు ప్రతీదీ ఇచ్చాడు. ప్రపంచకప్‌ను మాత్రం తనవద్దే ఉంచుకోవాలనుకున్నాడా అనే అనుమానం అందరిలోను వచ్చింది. టోర్నీలో వందశాతం ప్రయత్నించాం. జట్టుసభ్యులు, సిబ్బంది మద్దతుతో కప్‌ను సాధించామని ధోనీ అన్నాడు.

## కోహ్లీకి ఎలక్ట్రిక్ ప్రైమస్ స్కూటర్ గిఫ్ట్



**ముంబయి:** స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్‌లో సరికొత్త ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. కేవలం 49 బంతుల్లో ఆరుఫోర్లు ఐదు సిక్సర్లసాయంతో 82 పరుగులు చేసిన కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో కనిపించాడు. ఇది ఐపిఎల్‌లో ఆతడి 50వ 50ప్లస్‌స్కోరుతో ఆకట్టుకునే ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ 60తో అగ్రస్థానంలో ఉన్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ 49తో ఓవరాల్ లిస్ట్‌లో మూడోస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీపేరిట 45 అర్ధసెంచరీలు, ఐదు సెంచరీలు న్నాయి. మ్యాచ్‌లో కోహ్లీ తన ప్రదర్శనకు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను గిఫ్ట్‌గా అందుకన్నాడు. బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించిన కోహ్లీకి ఆర్సీబీ థీమ్ ఆంపియర్ ప్రైమస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కోహ్లీకి అందించింది. గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌బెహల్ కొత్త లిమిటెడ్ ఎడిషన్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ప్రైమస్‌ను కోహ్లీకి అందించాడు. ఆర్సీబీ ఆడే ప్రతి ఐపిఎల్‌మ్యాచ్ తర్వాత గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆర్సీబీ థీమ్ ఆంపియర్‌ప్రైమస్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను ఎలక్ట్రిఫైయింగ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌కి ఆర్సీబీ ప్లేయర్‌కు అందిస్తోంది. ఆఆర్సీబీకి అధికారిక భాగస్వామిగా ఆంపియర్ వ్యవహరిస్తోంది. కంపెనీకి ప్రస్తుతం 1.80 లక్షలమంది కస్టమర్లు ఉన్నారని, ఈస్కూటర్‌ను పరిమిత కాలానికి 499 రూపాయల ప్రీబుకింగ్‌లకు సైతం అందుబాటులో ఉంచినట్లు సంజయ్ బెహల్ తెలిపారు.



## ధోనీకి సరైనోడు రుతురాజే!

**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ఎంఎస్‌ధోనీ తర్వాత కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ మాత్రమే సరైనోడు అని మాజీక్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ అర్ధశతకాలు బాదడమే కాకుండా వాటిని సెంచరీలుగా మలిచే శక్తి కూడా ఉన్నవాడని, గడచిన రెండు సీజన్లుగా చెన్నై సూపర్‌కింగ్స్ తరపున రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక సెంచరీకూడా చేసాడని, కానీ ఆతడికి టీమిండియాలో నిలకడగా చోటురాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. ఇతర ఆటగాళ్లు అవకాశాలు దక్కించుకుని రాణిస్తుండటంతో ఆతడు వేచి ఉండాల్సివస్తోంది. ఐపిఎల్ 16వ సీజన్‌లోబాగా ఆడితే రుతురాజ్‌కు మళ్లీ టీమ్ ఇండియానుంచి పిలుపురావచ్చని, చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ తర్వాత రుతురాజ్‌సరైనవాడు అని భావిస్తున్నట్లు సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ తరపున ఇప్పటివరకూ ఒకే వన్డే మ్యాచ్ ఆడి 19 పరుగులుచేయగా తొమ్మిది టి20ల్లో 135 పరుగులుచేసాడు. 2020లో సిఎస్కె తరపున ఐపిఎల్ అరంగేట్రంచేసిన ఈ యువ బ్యాటర్ ఇప్పటివరకూ 37 మ్యాచ్‌ల్లో 1299 పరుగులుచేసాడు.

## వన్డేకప్ 2023 లోగో ఆవిష్కరణ




**న్యూఢిల్లీ:** భారత 2011 ప్రపంచకప్‌గెలిచి 12 ఏళ్లు అయిన సందర్భంగా ఐసిసి 2023 వన్డేప్రపంచకప్ లోగోను ఆవిష్కరించింది. నీలం, గులాబి రంగు డిజైన్‌మధ్య ప్రపంచకప్‌ను ఉంచిన ఈ లోగో ఆకర్షణీయంగా ఉంది. 2023 వన్డేప్రపంచకప్‌కు ఆరునెలలసమయం మాత్రమే ఉంది. సొంత గడ్డపై ప్రపంచకప్ ఆడటం ప్రతిజట్టుకల. ఈ టోర్నీ ఎప్పుడు మొదలవు తుందా అనే ఉత్సాహంతో ఉన్నా పూర్తి సామర్థ్యంతో ఆడితే ట్రోఫీని గెలుచుకోవచ్చని ముంబయి ఇండియన్స్, టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.